నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 30.9°
కనిష్ఠం 15.0°

మహబూబ్‌నగర్

సోమవారం 1, జనవరి 2018 | ntnews.com | ntmbnr.com | పేజీలు : 20

తెలంగాణ ప్రభుత్వంలో రైతే రాజవుతున్నాడు. ముఖ్యమంత్రి కేసీఆర్ సర్కారు ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. రైతుల కోసం మరో చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని మహాద్భుతాన్ని ఆవిష్కరించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత కనీసం బుగ్గ కూడా వెలిగేందుకు కరెంట్ ఉండదంటూ ఎగతాళి చేసిన వాళ్ల నోటికి తాళం వేశారు. పొలాల్లోని విద్యుత్ మోటర్ల వద్ద రాత్రి, పగలు పడిగాపులు కాయాల్సిన అవసరం లేకుండా న్యూ ఇయర్ కానుకగా వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరాను ప్రారంభించారు. నిరంతర విద్యుత్ సరఫరాతో రోజుకు 17 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం కానున్నది. గతంతో పోల్చితే 5 మిలియన్ యూనిట్లు భారం సర్కారుపై పడనున్నది. జిల్లాలో 89 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉండగా.. 3,15,678 మంది రైతులు ఉన్నారు. 112 విద్యుత్ సబ్ స్టేషన్లు ఉండగా.. నిరంతర విద్యుత్ సరఫరా కోసం 69 సబ్ స్టేషన్ల పీటీఆర్ స్థాయిని పెంచారు. నిరంతర కరెంట్‌తో వ్యవసాయంపై మరింత భరోసా పెరగడంతో రైతన్న ఆనందం వ్యక్తం చేస్తున్నాడు.

- మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ ప్రతినిధి



నయా జోష్

కొత్త ఏడాదికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. జిల్లాలోని బేకరీలు.. హోటళ్లు.. రోడ్లు న్యూ ఇయర్ వేడుకలతో సందడిగా కనిపించాయి. మధ్యరాత్రి యువత కేకులు కట్ చేసి.. డ్యాన్స్‌లతో కేరింతలు కొడుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. హ్యాపీ న్యూయర్ అంటూ సందడి చేశారు.

- జిల్లాలో కొత్త ఏడాదికి ఘన స్వాగతం
- అర్ధరాత్రి అంబరాన్నంటిన వేడుకలు
- కేరింతల హోరెత్తించిన యువత
- మార్మోగిన న్యూఇయర్ నినాదాలు
- స్వీట్లు పంచుకొని శుభాకాంక్షలు

వివరాలు 11లో..





అద్భుతం.. ఆవిష్కృతం

సాగుకు నిరంతర విద్యుత్

- న్యూఇయర్ తొలి సెకన్ నుంచి సాగుకు 24 గంటల విద్యుత్
- కొత్త ఏడాదితో మొదలైన సరఫరా..
- ఇప్పటికే ట్రయల్ రన్ విజయవంతం
- జిల్లాలో 3,15,678 మంది రైతులు
- 89 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు
- రోజుకు 17 మిలియన్ యూనిట్లు
- 5 మిలియన్ యూనిట్ల అదనపు భారం
- భారం భరించేందుకు సర్కారు సిద్ధం
- తెలంగాణ ప్రభుత్వంలో రైతే రాజు
- హేళన చేసిన ప్రతిపక్షాల నోళ్లకు మూత
- మాట నిలబెట్టుకున్న సీఎం కేసీఆర్
- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతన్నలు

10



ఖిల్లా కట్టడాలు అద్భుతం

- చారిత్రాత్మక కట్టడాలను కాపాడుకోవాలి
- పర్యాటకంగా అభివృద్ధి చేయాలి..
- ఖిల్లాను సందర్శించిన ట్రెక్కింగ్ క్లబ్ సభ్యులు

20

సాగుకు నిరంతర విద్యుత్

చారిత్రాత్మక ఘట్టం

ఇంటర్వ్యూ



- కొత్త ఏడాదిలో మరింత అభివృద్ధి
- మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లా నీరు
- పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాం
- కర్వెన, ఉదండాపూర్ రిజర్వాయర్లు నిర్మిస్తాం
- అర్హులైన వారందరికీ డబుల్ బెడ్రూం ఇస్తాం..
- రైతులకు ఇబ్బందులు రానీయం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి

వివరాలు 08లో..

ఉపాధిలో అవినీతిపై.. ఆగ్రహం

- తనిఖీలో బయటపడ్డ ఉపాధిలో అవకతవకలు
- కొటకదిరెలోనే అధికంగా అవినీతి
- సిబ్బందిపై వేటుకు రంగం సిద్ధం
- రికవరీతో పాటు చర్యలు తీసుకుంటామన్న అధికారులు


సమావేశంలో మాట్లాడుతున్న ఉపాధి అధికారులు

మహబూబ్‌నగర్ రూరల్ : మండల పరిధిలోని 17గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులలో జరిగిన అక్రమాలపై డీఆర్‌డీఏ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. కొటకదిర గ్రామంలో అన్ని గ్రామాలలో కంటే ఎక్కువగా అవినీతి జరగడంపై అధికారులు దృష్టి సారించారు. ఆ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్‌తో పాటు ఏపీవోను మార్చాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది. ఏపీవో విజయమోహన్ రెడ్డి అవగాహన రాహిత్యం వల్లే కింది స్థాయి సిబ్బంది అక్రమాలకు పాల్పడ్డట్లు


హాజరైన సిబ్బంది

తెలుస్తోంది. టీఏ విధులు నిర్వహిస్తున్న ఇతనికి అప్పటి ఏపీవో సెలవులపై వెళ్లడంతో ఇన్‌చార్జి ఏపీవోగా బాధ్యతలు అప్పగించారు. దీంతో తన పరిధిలో పర్యవేక్షించాల్సిన గ్రామాలతో పాటు పీవోగా అదనపు బాధ్యతలు నిర్వహించాల్సి ఉండడం వల్ల కూడా పనులపై పర్యవేక్షణ కరువైందన్న ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వం గతంలో మాదిరిగా ఉపాధి బిల్లులు మ్యాన్యూవల్‌లో చెల్లింపులు చేయడం నిలిపివేసింది. నేరుగా కూలీల ఖాతాలో జమ చేస్తుంది. అందరి కూలీల అకౌంట్లు ఆన్‌లైన్ చేయడం జరిగింది. అయినప్పటికీ కూలీల డబ్బులు దుర్వినియోగం చేయడం ఉన్నతాధికారులను విస్మయానికి గురి చేస్తోంది. గతంలో ఉపాధిలో జరిగిన చిన్న అవకతవకలను కలెక్టర్ సీరియస్‌గా తీసుకున్నారు. సంబంధిత సిబ్బందిని సస్పెండ్ చేశారు. వీసీకి ఆలస్యంగా వచ్చిన సిబ్బందిపై కూడా చర్యలు తీసుకున్న సంఘటనలు ఉన్నాయి. నాలుగు గ్రామాలలో ఒక్కరూపాయ కూడా తేడా రాలేదు. మిగతా కొన్ని గ్రామాలలో రికార్డులు సరిగా రాయలేక పోయారు. దాంతో వారికి ఫెనాల్టీ విధించారు. ప్రస్తుతం జరిగిన సంఘటనపై కలెక్టర్ ఎటువంటి చర్యలు తీసుకుంటారనేది సర్వత్రా ఉత్కంఠ రేపుతున్నది.

- రికవరీ చేస్తాం

ఉపాధిహామీ పథకంలో జరిగిన అక్రమాలపై పూర్తి స్థాయిలో రికవరీ చేస్తాం. తప్పు జరిగింది పరిగణనలోకి తీసుకుంటాం. అదే స్థాయిలో చర్యలకు సిఫార్సు చేస్తాం. పూర్తి స్థాయిలో విచారణ చేసి తప్పు చేసిన వారిపై చర్యలు తప్పకుండా తీసుకుంటాం.

-ఆనంద్ కుమార్,డీఆర్‌డీవో పీడీ

పీయూలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం


ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరిస్తున్న విద్యార్థి నాయకులు

పాలమూరు యూనివర్సిటీ: పాలమూరు విశ్వ విద్యాలయంలో భారతీయ విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) 48వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పీయూ అధ్యక్షుడు ఆంజనేయులు మాట్లాడుతూ భారతదేశంలో విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తున్న ఎస్ఎఫ్ఐ అందరికీ ఆదర్శంగా ఉండాలని, చదువుకున్న ప్రతి ఒక్క విద్యార్థికి ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపాలని పేర్కొన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ గెలుస్తుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, హరీష్, శ్రీశైలం, గణేష్, రమేష్, రవిప్రకాష్, ఆనంద్, శ్రీను, రఘు, బాబు పాల్గొన్నారు.

కేంద్రం మంత్రి అనంత్‌కుమార్ హెగ్డేపై అనర్హత వేటు వేయాలి

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : అధికారం ఉంది కాదా..తాము ఏమి మాట్లాడినా చెల్లుతుందని కేంద్ర మంత్రిగా బాధ్యత నిర్వహిస్తున్న అనంత్‌కుమార్ హెగ్డే అనుకుంటున్నారని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంత్రి నర్సింహయ్య పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రోడ్ల భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర మంత్రి అనంత్‌కుమార్ హెగ్డే తాము రాజ్యాంగాన్ని మార్చేందుకు వచ్చామని, రాజ్యాంగాన్ని కించపరుస్తూ మాట్లాడడం జరిగిందని పేర్కొన్నారు. వెంటనే ఆయన చేసిన వ్యాఖ్యాలను పరిగణనలోకి తీసుకుని మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు మిట్టమిది బాలరాజు, ఉపాధ్యక్షులు నరేందర్‌రాజ్, గుంత లక్ష్మయ్య, బాలకిష్టయ్య, యాదయ్య, అశోక్‌కుమార్, మునిస్వామి, విజయ్‌భాస్కర్ ఉన్నారు.

ప్రొఫెసర్ సుజాతపై అశ్లీల వ్యాఖ్యలను ఖండిద్దాం


తెలంగాణ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న దృశ్యం

మహబూబ్‌నగర్ తెలంగాణ చౌరస్తా: శాతవాహన యూనివర్సిటీలో విద్యార్థులపై ఈ నెల 25న కర్రలతో, రాళ్లతో దాడిచేసి ప్రొఫెసర్ సుజాతను అసభ్య పదజాలలతో దూషించడాన్ని చైతన్య మహిళా సంఘం ఖండిస్తుందని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీదేవి ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ చౌరస్తాలో నిరసన తెలియజేశారు. మనుధర్మ శాస్త్రాన్ని తగులబెట్టడాన్ని సహించలేమని. బీజేపీ, ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ నాయకులు, కార్యకర్తలు విద్యార్థులపై దాడిచేయడం దారుణమని అన్నారు. శాతవాహన యూనివర్సిటీలో పనిచేస్తున్న సుజాతపై కూడా దాడికి ప్రయత్నించారని, వారిని శిక్షించాలని ఆమె కోరారు. భారతమాత చిత్రపటాన్ని తగులబెట్టడాన్ని తప్పుడు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య మహళా సంఘం జిల్లా అధ్యక్షురాలు విజయ, శ్రీదేవి, కవిత, మంగమ్మ, తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా కన్వీనర్ మన్యంకొండ, బుచ్చారెడ్డి పాల్గొన్నారు.

నేడు నరసింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

మహబూబ్‌నగర్ సాంస్కృతిక విభాగం: ధనుర్మాస వ్రత మహోత్సవాలలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని లక్ష్మీ నర్సింహస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నట్లు ఆ ఆలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

బోయపల్లిలో గ్యార్మీ వేడుకలు

స్టేషన్ మహబూబ్‌నగర్: పట్టణ పరిధిలోని బోయపల్లిలో శనివారం రాత్రి గ్యార్మీ వేడుకలు నిర్వహించారు. ఆదివారం ఉదయం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు ప్రత్యేక ఫాతేహాలు నిర్వహించారు. లోక కళ్యాణం కోసం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శరత్‌చంద్ర, టీఆర్ఎస్ నేత మక్సూద్‌హుస్సేన్, నాగరాజు గౌడ్, అబ్దుల్ హక్, వెంకట్రాములు, రహీం, జావిద్‌బేగ్, సర్దార్, ఫైజాన్, తదితరులు పాల్గొన్నారు.


వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు

జేఐహెచ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ


మెట్టుగడ్డలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

స్టేషన్ మహబూబ్‌నగర్: జమాతే ఇస్లామీ హింద్ మహబూబ్‌నగర్ శాఖ ఆధ్వర్యంలో శనివారం అర్ధరాత్రి పట్టణ కేంద్రంలోని ఫుట్‌పాత్, బస్టాండ్, రైల్వే స్టేషన్ తదితర ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలకు 130 దుప్పట్లు పంపిణీ చేసినట్లు పట్టణ అధ్యక్షుడు సుజాత్‌అలీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరాశ్రయులకు, నిస్సహాయులకు, నిరుపేదలకు స హయం చేయడంలోనే సంతృప్తి ఉంటుందని తెలిపారు. జేఐహెచ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిరంతరం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాజీద్‌అలీ, ఆజం, నిసార్, అబిద్, ముక్తర్ పాల్గొన్నారు.

విజయవంతంగా బీఈసీ సమావేశం

మహబూబ్‌నగర్ క్లాక్‌టవర్: ఆలిండియా రైల్వే ఎస్సీ, ఎస్టీ, ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న వారి కార్యాలయంలో బీఈసీ సమావేశం బ్రాంచి కార్యదర్శి డి.రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి అధ్యక్షుడు అడివయ్య, కోశాధికారి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం పోరాడాలి

మహబూబ్‌నగర్ క్లాక్‌టవర్: రాష్ట్రంలో, జిల్లాలో వీరశైవ లింగాయత్, లింగాయత్, లింగాయత్ బలిజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అందరూ సంఘటితం కావాలని జిల్లా అధ్యక్షుడు ఏదుల చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం ఉదయం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో బలిజ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యల కోసం పోరాడటానికి తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొండ వీరన్న, బలిజ రవీందర్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌కు సంఘం తరపున వినతిపత్రం ఇచ్చి ఘనంగా సన్మానించారు. అలాగే కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.10 లక్షలు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు.

ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఉత్సాహంగా జరిగింది. ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల సమన్వయకర్త కె.మంజుల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థినులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ పూర్వ విద్యార్థినులు సమావేశం కావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థినులు ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని వారి వారి హోదాలు, తదితర అంశాలను గురించి చర్చించారు. కళాశాల అభివృద్ధికి తోడ్పాడతామన్నారు. ఈ కార్యక్రమంలో టి.రాజేశ్వరి, ఉర్మిళ, పుష్పలత, వాసంతి, అంజమ్మ, విజయ, నర్మద, వాణి, నూరయ జబిన్, ప్రశాంతి, స్రవంతి, శ్రీలత, శ్రీలక్ష్మీ, చైతన్య, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన పూర్వ విద్యార్థినులు

జిల్లా ప్రజలకు 2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు

కొనసాగుతున్న కోయిల్‌సాగర్ నీటి విడుదల

దేవరకద్ర, నమస్తే తెలంగాణ: మండలంలోని కోయిల్‌సాగర్ ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల నుంచి నీటి విడుదల కొనసాగుతుంది. కుడి, ఎడమ కాలువల నుంచి మండలంలోని గోపన్‌పల్లి, డోకూర్, కౌకుంట్ల తదితర గ్రామాల్లోని చెరువులను నింపేందుకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో ఆదివారం నాటికి 27 అడుగుల మేర నీరు నిల్వ ఉంది. కుడి, ఎడమ కాలువల ద్వారా 270 క్యూసెకుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో ఆయకట్టు రైతులు, గ్రామస్తులు తాగు, సాగు నీటి కొరత ఉండదని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అన్ని కులాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

■ గాండ్ల కులస్తుల సమావేశంలో ఎమ్మెల్యేలు ఆల, శ్రీనివాస్‌గౌడ్

భూత్పూర్: రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాల అభివృద్ధే ధ్యేయంగా సంక్షేమ పథకాలను అమలుచేస్తుందని ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అమిస్తాపూర్ గ్రామ శివారులో గాండ్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు భూషణ్‌కుమార్ అధ్యక్షతన క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు ఆలవెంకటేశ్వర్‌రెడ్డి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌లు పాల్గొని ప్రారంభించారు. అనంతరం గాండ్ల సంఘం నూతన సంవత్సర 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి అన్ని కులాల ఆర్థిక పరిస్థితి తెలుసు కాబట్టే కుల వృత్తులకు ప్రాధాన్యతను ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. గాండ్ల సంఘం కమ్యూనిటీ భవనం నిర్మాణం కోసం రూ.5లక్షలు మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఈ సంఘం కోసం రోడ్డు మరమ్మతులకు రూ.5లక్షలను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. తర్వాత ఇద్దరు ఎమ్మెల్యేలు మరో రూ.5లక్షల చొప్పున రూ.10లక్షలను మంజూరు చేయనున్నట్లు వారు తెలిపారు. కమ్యూనిటీ భవనాల నిర్మాణం కోసం రూ.150కోట్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రాచూరి చంద్రమౌళి, మున్సిపల్ చైర్మన్ రాధ, కౌన్సిలర్ ఎన్‌పీ వెంకటేష్, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సత్తూర్‌బస్వరాజ్ గౌడ్, రైతు సమన్వయ కమిటీ మండల కో ఆర్డీనేటర్ నర్సింహగౌడ్, మండల నాయకులు సత్తూర్‌నారాయణగౌడ్, సాయిలు, చెన్నమ్మ, తిరుపతయ్య, జాకీర్, శ్రీనివాస్‌రెడ్డి, గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు రవికుమార్, రాములు, నాగరాజు, గిరిధర్, నిర్మల, జయశ్రీ, మంజుల, అశ్విని పాల్గొన్నారు.



ప్రొసిడింగ్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యేలు ఆల, శ్రీనివాస్‌గౌడ్

ఎన్‌సీసీ నేషనల్ క్యాంపునకు బాదేపల్లి విద్యార్థి



అశోక్

జడ్చర్ల రూరల్ : బాదేపల్లి బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అశోక్ అనే విద్యార్థి ఎన్‌సీసీలో నేషనల్ ట్రాకింగ్ క్యాంపునకు ఎన్నికైనట్లు అధికారి రఘు ఆదివారం తెలిపారు. సోమవారం నుంచి 13వ తేదీ వరకు అస్సాం రాష్ట్రంలోని దీప్‌నగర్ గ్రామంలోని అడవులలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. జాతీయ స్థాయి శిక్షణ కోసం వెళ్తున్న ఎన్‌సీసీ విద్యార్థిని అశోక్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజులాదేవి, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

మక్తల్

ntnews.com ntmbnr.com

రేపు గ్రామసభ

మక్తల్, నమస్తే తెలంగాణ : మక్తల్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం గ్రామసభను నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ భాగ్య చంద్రకాంత్ గౌడ్, ఈవో శంకర్ నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రజలు గ్రామసభకు హాజరై గ్రామ సమస్యలపై చర్చించనున్నట్లు వివరించారు.

దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఊట్కూర్ : మద్దూరు మండలం వత్తుగుండ్ల గ్రామం దగ్గర పొలం పనుల్లో ఉన్న రైతు రఘువీరారెడ్డిపై కలెక్టర్,గన్‌మెన్‌లు దాడికి పాల్పడటం విచారకరమని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకట్రామారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్టాలు, హక్కులను అమలు పరచాల్సిన అధికారులే రైతు పట్ల అమానుషంగా ప్రవర్తించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రైతుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకుని రైతుకు న్యాయం చేయాలని కోరారు.

బోరు డ్రిల్లింగ్



బోరు డ్రిల్లింగ్ పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

మక్తల్ టౌన్ : మక్తల్ పట్టణంలోని 9వ వార్డు రజకవాడలోని దేసిబావి సమీపంలో రజియా బస్రి చారిటబుల్ ట్రస్ట్ ఇండియా శాఖ ఆధ్వర్యంలో బోరు డ్రిల్లింగ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ చాకలి వెంకటమ్మ మాట్లాడుతూ పట్టణంలోని పలు వార్డుల్లో ట్రస్ట్ ఆధ్వర్యంలో బోరు డ్రిల్లింగ్ చేపట్టి, తాగునీటి సమస్య తీర్చారన్నారు. 9వ వార్డులో చేపట్టిన బోరులో నీరు పుష్కలంగా రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సంస్థ నిర్వాహకులు ఇస్మాయిల్, అబ్దుల్ కవిలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, కావలి తాయప్ప, రాజు, డిష్ వెంకటేశ్, శివరాములు, రమేశ్, శ్రీకాంత్, వాకిటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విధిగా టీకాలు వేయించండి

నర్వ : మండలంలోని పాతర్‌చేడ్, ఉందెకోడ్ గ్రామాల పశుపోషకులు, రైతులు తమతమ పశువులకు విధిగా గాలికుంటు వ్యాధి టీకాలను వేయించాలని పశువైద్యాధికారి అశోక్ సూచించారు. సోమవారం మండలంలోని ఉందెకోడ్, పాతర్‌చేడ్ గ్రామాల్లో పశువులకు నర్వ పశువైద్యా శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నిర్మూలనకు టీకా వేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు, పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం

ఊట్కూర్: మండలంలోని మొగ్దుంపూర్ గ్రామంలో సర్పంచ్ కొనింటి పద్మమ్మ ఆదివారం డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ప్రోత్సాహక నిధులను మంజూరీ చేసిందన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన తమ గ్రామానికి రూ. 9 లక్షలు ప్రోత్సాహక నిధులు మంజూరీ కా గా రూ. 3 లక్షలతో ప్రభుత్వ పాఠశాల నుంచి ఎల్లప్ప దు కాణం వరకు మురుగు కాల్వ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. మిగితా రూ. 3 లక్షల నిధులతో స్థానిక నీలమ్మ ఇంటి నుంచి శివాలయం వరకు సీసీరోడ్డు పనులు చేపట్టనున్నట్లు వివరించారు. గ్రామాల అభివృద్ధికి టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందన్నారు. కార్యక్రమంలో పీఆర్‌ఏఈ జగత్‌చంద్ర,వెంకట్రాములు, వెంకటేష్ సాయిబన్నగౌడ్‌లు పాల్గొన్నారు.



మొగ్దుంపూర్‌లో కొనసాగుతున్న డ్రైనేజీ పనులు

కోటి ఆశలతో..

కొత్త ఏడాదిలోకి..



కేకుల కోసం దుకాణం వద్ద సందడి

మక్తల్‌టౌన్ : కోటి ఆశలతో ప్రజలు కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. మక్తల్ పట్టణంలో ఆదివారం అర్ధరాత్రి నుంచి న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించా. ఎన్నో అనుభూతులు మిగిల్చిన 2017 సంవత్సరానికి బైబై చెప్పేసి...కొత్త సంవత్సరం 2018కి స్వాగతం పలికారు. న్యూ ఇయర్ వేడుకల కోసం ప్రజలు సన్నద్ధమై కేకుల కోసం బేకరీ షాపుల వద్ద ప్రజలు పడిగాపులు కాశారు. దీంతో ఏకంగా 3-4 గంటలు వేచి ఉండి మరీ కేక్‌లను కొనుగోలు చేశారు. సరిగ్గా అర్ధరాత్రి 12 గంటలకు కేక్‌లు కట్ చేసి, హ్యాప్పీ న్యూ ఇయర్ అంటూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు చ ర్యలు చేపట్టారు. పట్టణంలో ఆరుచోట్ల డ్రంక్ అండ్ డ్రైవ్ పా యింట్లు ఏ ర్పాటు చేశారు. ర్యాలీలు, డీజేలపై నిషేధం విధించారు. రెండ్రోజుల ముందునుంచే ప్రజలకు అవగాహన కల్పించడంతో, వేడుకలు ప్రశాంతంగా జరుపుకున్నా రు.

ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

ఊట్కూర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి చెట్టు పన్నును రద్దు పరచడంతో పాటు టీఎఫ్‌టీలను సొసైటీలుగా మారుస్తూ జీవోను జారీ చేయడం హర్షనీయమని టీఆర్‌ఎస్ మాజీ మండల అధ్యక్షుడు బిజ్వారం నాగేష్‌గౌడ్, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా సమన్వయకర్త మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక గీతా కార్మిక సంఘం నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్రంలో 2.18 లక్షల మంది గీత కార్మికులకు పన్ను భారం తగ్గి కార్మికులు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఏర్పడిందన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన జీవోతో 1362 సొసైటీలు, 3688 టీఎఫ్‌టీల్లోని 2 లక్షల 16 వేల 785 మంది గీత కార్మికులకు లబ్ధిచేకూరుతోందన్నారు. చెట్టు పన్నురద్దు, సొసైటీల ఏర్పాటు చేసేందుకు సహకరించిన సీఎం కేసీఆర్‌కు, మంత్రులు హరీష్‌రావు, పద్మారావు గౌడ్‌లకు యావత్ గీతా కార్మికులు రుణపడి ఉంటామని తెలిపారు. సమావేశంలో గీతా కార్మిక సంఘం నాయకులు మహేందర్‌గౌడ్, నాగార్జున్‌గౌడ్, బాలకిషన్‌గౌడ్, నర్సింహులుగౌడ్, అశోక్‌గౌడ్, రాజుగౌడ్, రామలింగంగౌడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గీత కార్మిక సంఘం నాయకులు

మహాత్మాగాంధీ విగ్రహావిష్కరణ



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

మక్తల్ టౌన్ : మక్తల్ పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని డిస్ట్రిక్ట్ గవర్నర్ జూలూరి రమేశ్ బాబు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణంతోపాటు మండలవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేపడ్తున్నట్లు తెలిపారు. స్థానికుల దాహార్తి తీర్చేందుకు వాటర్ ట్యా ంకుల నిర్మాణం, పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, ఫీజు చెల్లింపుతో పాటు ఉచిత వైద్య శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో వాసవీక్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను మరింతగా విస్తరిస్తామన్నారు. కార్యక్రమంలో కేబినెట్ ట్రెజరరీ రమేశ్, డిప్యూటీ గవర్నర్ దొంత నరహరి, నాగరాజు, శ్రీనివా స్‌గుప్తా, మనసాని వెంకటేశ్, కట్టా సురేష్, విజయ్ కుమార్, అగ్గర్ రేఖ, జేడీ శంకర్, హరికృష్ణ పాల్గొన్నారు.

మహాపడిపూజ ఆహ్వానం పలికిన అయ్యప్పస్వాములు



ఎమ్మెల్యే చిట్టెంకు ఆహ్వాన పత్రికను అందిస్తున్న స్వాములు

మక్తల్, నమస్తే తెలంగాణ : జనవరి 5న హరిహర సుతుడు అయ్యప్ప స్వామి 35వ మహాపడిపూజకు హాజరుకావాలని అయ్యప్ప స్వాములు ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డికి ఆదివారం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెం మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహాపడిపూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని స్వాములకు హామీ ఇచ్చారు. పట్టణంలోని అయ్యప్ప దేవాలయ ప్రాంగణంలో జరిగిన మహాపడిపూజ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమంలో గురుస్వాములు, అనీల్ గురుస్వామి, శ్రీధర్‌గౌడ్, శివరాం, రాము, రవికుమార్, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

టీఆర్టీలో అవకాశం కల్పించాలి

మక్తల్ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన టీఆర్టీ నోటిఫికేషన్ 2017లో హిందీ పండిట్ శిక్షణ పూర్తిచేసుకుని టెట్ అర్హత సాధించిన వారికి అవకాశం కల్పించాలని కోరుతూ మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డికి అభ్యర్థులు ఆదివారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందీ విద్వాన్ ద్వారా హెచ్‌పీటీ పూర్తి చేసుకున్నామని, తమకు టెట్‌లో అవకాశం కల్పించారని, గతంలో నిర్వహించిన గురుకుల నోటిఫికేషన్‌లోనూ పరీక్ష రాసేందుకు అనుమతించారని, తాజాగా విడుదల చేసిన టీఆర్టీ నోటిఫికేషన్‌లో తమకు అనుమతి నిరాకరించారని, తమకు అవకాశం కల్పించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి అవకాశం కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో హిందీ పండిట్ అభ్యర్థులు నర్సిములు, నర్సిములు, మహేశ్, తిమ్మన్న, బాలకృష్ణ, సత్యనారాయణ, ఆనంద్‌లు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

మక్తల్ టౌన్ : పట్టణంలోని వట్టం రవికుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించినట్లు నిర్వహకులు వట్టం రతన్ కుమార్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వట్టం రవికుమార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలవ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. పేదలకు దుప్పట్లు, దుస్తుల పంపిణీ, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, ఉచిత వైద్యశిబిరాల ఏర్పాటు వంటివి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ ఏడాదిలో పంటలు సమృద్ధిగా పండి, రైతులకు మేలు జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మల్లేశ్, ఆనంద్, వెంకట్రాములు, అనీల్, భాస్కర్‌లు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

ఊట్కూర్ : ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్‌ఐ నర్సయ్య సూచించారు. ఆదివారం స్థానిక చెక్‌పోస్టు దగ్గర పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. అతి వేగం ప్రమాదకరమని, వాహన చోదకులు లైసెన్స్ పొంది ఉండాలని, కార్లు, ద్విచక్రవాహనాలు నడిపే సమయంలో విధిగా హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని ఆదేశించారు. రోడ్డు భద్రతపై యువకులకు అవగాహన కల్పించారు. కానిస్టేబుళ్లు, శ్రీనివాస్, మహేష్ పాల్గొన్నారు.



సూచనలిస్తున్న ఎస్‌ఐ నర్సయ్య

అంతర్ జిల్లా పోటీలలో విద్యార్థుల ప్రతిభ

జడ్చర్ల, నమస్తేతెలంగాణ: జిల్లా కేంద్రంలో జరిగిన నాల్గవ అంతర్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో బాదేపల్లికి చెందిన ఉదయ్ మెమోరియల్ పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఆదివారం ఉదయం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కారుకొండ పాఠశాలకు చెందిన క్రీడాకారులతో పాటు నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ పాఠశాలకు చెందిన క్రికెట్ క్రీడాకారులు తలపడగా, బాదేపల్లి ఉదయ్ మెమోరియల్ పాఠశాలకు చెందిన క్రీడాకారులు విజేతలుగా నిలిచారని తెలిపారు. ఈ మేరకు పాఠశాల అధ్యాపక బృందంతో పాటు కరస్పాండెంట్ వీణాశివకుమార్ క్రీడాకారులను అభినందించారు.



అంతర్‌జిల్లా పోటీలలో గెలుపొందిన క్రికెట్ క్రీడాకారులు

యువకుల శ్రమదానం

జడ్చర్ల రూరల్ : మండలంలోని మాచారం గ్రామంలో ఆదివారం ఊరు వాడ ప్రజలు, యువకులు అందరూ కలిసి శ్రమదానం నిర్వహించారు. ఇటీవల గ్రామంలో నిర్వహించిన మహిళ సాధికారత శిక్షణ ముగింపు కార్యక్రమం సందర్భంగ జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ చెప్పిన మాటలకు గ్రామ ప్రజలు శ్రమదానం చేపట్టారు. ఇదే తరుణంలో గ్రామానికి వోడీఎఫ్ గ్రామంగా తీసుకున్న జిల్లా కలెక్టర్ గ్రామంలో 100శాతం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి విజయవంతమ య్యారు. త్వరలోనే నెదర్లాండ్ నుంచి జిల్లాకు ఒక బృందం రానున్నందని అప్పటి వరకు గ్రామాన్ని స్వచ్ఛత గ్రామాన్ని తీర్చుదిద్దుతామని వారు అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అనురాధతో పాటు గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



శ్రమదానం చేస్తున్న గ్రామ ప్రజలు

క్యాలెండర్ ఆవిష్కరణ

నవాబ్‌పేట: మండల కేంద్రంలోని సూర్యతేజ పాఠశాల 2018 సంవత్సరంక్యాలెండర్‌ను గ్రామ సర్పంచ్ వీరప్ప, మాజీ ఎంపీపీ మాడెమోని నర్సింహులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు సామాజిక సేవా ధృక్పథంతో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ మెండె అంజయ్య, పాఠశాల కరస్పాండెంట్ జుర్కి జనార్ధన్, నాయకులు శాంతయ్య, కూచూరి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు నిరంజన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ బూత్ కమిటీ ఎన్నిక



నియమక పత్రం అందిస్తున్న దృశ్యం

రాజాపూర్: మండలంలోని చెన్నవెల్లి గ్రామంలో బహుజన సమాజ్ పార్టీ బూత్ కమిటీని నియోజక వర్గ ఇన్‌చార్జి కొంగళి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా శేఖర్, జనరల్ సెక్రెటరీలుగా నాగరాజు, శ్రీను, కార్యవర్గ సభ్యులుగా వెంకటేశ్, రమేష్, సురేష్, కృష్ణ, ప్రకాష్, లక్ష్మయ్య లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ బహుజన రాజ్యాం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఏకం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రవి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

'నయా' జోష్‌కు రెడీ



నవాబ్‌పేట: కేకులు కొంటున్న ప్రజలు

- విషెస్ చెప్పుకోవడంలో యువత బిజీబిజీ
- స్మార్ట్‌ఫోన్లతో సరి'కొత్త'గా సంక్షిప్త సందేశాలు
- కేక్ ఆర్డర్లతో బేకరీలకు పెరిగిన గిరాకీ
- రంగవళ్లులు తీర్చిదిద్దేందుకు మగువల ఆసక్తి

జడ్చర్ల రూరల్: నూతన సంవత్సర వేడుకలను వైభవంగా జరుపుకునేందుకు పట్టణ వాసులు సిద్ధమయ్యారు. సంబరాలు జరుపుకొనే తీరులోనూ ప్రతి సంవత్సరం పంథా మారుతోంది. ఐదారు సంవత్సరాల క్రితం వరకు నూతన సంవత్సర విషెస్ చెప్పడంలో ప్రధాన భూమిక పోషించిన గ్రీటింగ్ కార్డులు తెరమరుగవుతున్నాయి. వాటి స్థానంలో మొబైల్ ఎస్‌ఎంఎస్‌లు వచ్చాయి. ప్రస్తుతం స్మార్ట్ ఫోన్ల ప్రభంజనం ముందు ఎస్‌ఎంఎస్‌లు సైతం నిలవలేకపోతున్నాయి. స్మార్ట్‌ఫోన్ల రాకతో వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్లలో మెసేజ్‌లు వాటిని వెనక్కి నెట్టాయి. డైరీలకు ప్రాధాన్యం తగ్గింది. కేక్‌లు, రకరకాల రంగులకు గిరాకీ పెరిగింది. తమ వాకిళ్లకు నూతన శోభనిచ్చేందుకు రకరకాల రంగులను యువతులు, మహిళలు ఇప్పటి నుంచే కొనుగోలు చేస్తున్నారు. యువత , విద్యార్థులంతా నూతన సంవత్సర ఏర్పాట్లలో మునిగి పోయారు.

గ్రీటింగ్స్‌కు తిరోగమనం..

నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలపడంలో ప్రధాన భూమిక పోషించిన గ్రీటింగ్స్ తిరోగమనంలో పడిపోయాయి. ఇప్పటికీ గ్రీటింగ్స్ పల్లె ప్రాంతాల్లో అక్కడక్కడా కొనుగోలు చేస్తున్నప్పటికీ పంపడం పోస్టుద్వారా కాకుండా



ముగ్గులు వేసేందుకు రంగులు కొంటున్న మహిళలు

బొకే తర హాలో నేరుగా ఇచ్చేందుకు ప్రాధాన్యమిస్తున్నారు. ఫేస్‌బుక్, ట్విట్టర్, మెయిల్స్, వాట్సాప్ తదితర సామాజిక మాధ్యమాల్లో గ్రీటింగ్స్ చెప్పేందుకు వేదికగా మలుచుకుంటున్నారు.

కేక్‌లకు పెరిగిన ధర

నూతన సంవత్సరం కావడంతో కేక్‌కు భలే ధర పెరిగింది. బేకరీలలో రకరకాల కేక్‌లు తయారు చేయడంతో కేక్‌ల ధరలు ఎక్కువగా ఉన్నాయని పట్టణ ప్రజలు అంటున్నారు. కాగా గతంలో కేక్‌లలో గుడ్డు కలుపుతుండడంతో చాలా వరకు వైశ్యులు, బ్రహ్మణులు ఆసక్తి కనబరిచేవారు కాదు. కాని నేడు ఎగ్‌లెస్ కేక్ తయారు చేయడంతో అందరు కేకులు కొని కొత్త సంవత్సర ఉత్సవాలను చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు.

కేక్‌కటింగ్స్‌లో పాల్గొన్న యువత

జడ్చర్ల రూరల్ : పాత సంవత్సరం డిసెంబర్ 31వ తేది చివరి రోజు కావడంతో ప్రజలు, యువత ఆదివారం ఉత్సహంగా జరుపుకున్నారు. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ పాత సంవత్సరానికి వీడ్కోలు చేప్పేందుకు ఎవరికి వారు కొత్త పద్ధతుల్లో వేడుకలను నిర్వహించుకున్నారు. ఉదయం నుంచి పట్టణంలో యువతీ, యువకులు, చిన్నారులు కోలాహలంగా షాపింగ్‌లు చేసుకున్నారు. 31 డిసెంబర్ ఆదివారం కలిసి రావడంతో ముఖ్యంగా మటన్ మార్కెట్, చికెన్ దుకాణాలు ప్రజలతో కిక్కిరిసిపోయాయి. పట్టణంలోని పలు బేకరీలు నూతన సంవత్సర ఆహ్వానం పలికే కేకులను సిద్ధం చేసి అమ్మడానికి ఉంచగా పలువురు వ్యాపారులు సైతం కేకులను కేంద్రాలను ఏర్పాటు చేసుకుని అమ్ముకున్నారు. రాత్రి సమయంలో కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ చాల కాలనీలలో ప్రజలు డీజేలు, సౌండ్ సిస్టంలు ఏర్పాటు చేసుకుని కేక్ కట్ చేసుకుని సంతోషాలను పంచుకున్నారు.

సకల దేవతాలయంలో చీరల పంపిణీ

2017 సంవత్సరం ముగింపు 2018వ సంవత్సరం ఆహ్వానం సందర్భంగ పట్టణంలోని సాయినగర్ కాలనీలో వెలసిన సకల దేవతాలయంలో పేద మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పాలాది లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ కొత్త సంవత్సరం అంటే విందులు కాదని పేదవారికి కొంతైన సహాయం చేయడమే నని అన్నారు. కొత్త సంత్సరానికి స్వాగతం పలుకుతూ ఇలా చీరులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



జడ్చర్ల రూరల్ : కేక్‌కట్‌చేస్తున్న అధ్యాపకులు

నవాబ్‌పేట: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ప్రజలు, యువకులు 2018 నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రోజే న్యూయర్ వేడుకలు కావడంతో నవాబ్‌పేట మండల కేంద్రం రద్దీగా మారింది. ఓ పక్క సంత, మరో దిక్కు కొత్త ఏడాది వేడుకలు రావడంతో కిటకిటలాడింది. మండల కేంద్రంలోని బేకరీలు, కిరాణ షాపులతో పాటు మద్యం దుకాణాల వద్ద ప్రజలు, ముఖ్యంగా యువకులు మరీ పోటీ పడి అవసరమైన వస్తువులను కొనుగోలు చేశారు. గ్రామాల్లో యువకులు రాత్రి 12గంటలకు న్యూఇయర్ వేడుకలు జరుపుకునేందుకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేసుకున్నారు. పెద్ద పెద్ద సౌండ్ బాక్సులు, కేక్‌లు ఏర్పాటు చేసి సంబరాల్లో మునిగిపోయారు.

జడ్చర్ల రూరల్‌లో..

పట్టణంలోని స్థానిక డాక్టర్ బీఆర్‌ఆర్ ఓపెన్ యూనివర్సిటి సిటీ కళశాలలో కొత్త సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. డిసెంబర్ 31ఆదివారం కావడంతో దూరవిద్య తరుగతుల నిర్వహణ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులు కేక్‌కట్ చేసి సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ కొత్త సంవత్సరం ఆహ్వానిస్తూ అందరు సంతోషంగా గడుపుకోవాలని అన్నారు. విద్యార్థులు కొత్త సంవత్సరంలో బాగా చదువు కోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో అధ్యాపకులు కిష్టారెడ్డి, యాదగిరి, కృష్ణయ్య, మైబన్న, వెంకటయ్య, నర్సింహులు, వెంకట్‌రాములు పాల్గొన్నారు.

తంగేళ్లపల్లిలో జెండావిష్కరణ

జడ్చర్ల రూరల్ : మండలంలోని తంగెళ్లపల్లి గ్రామంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ జెండాఆవిష్కరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో కరాటే శ్రీను, గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో అయ్యప్ప ఇరుముడులు

జడ్చర్ల రూరల్ : అయ్యప్ప స్వామి మాలాధరణ చేసి మండల కాలం పాటు నియమనిష్టలతో పూజలు చేసిన అయ్యప్ప స్వాములు ఆదివారం ఇరుముడులు కట్టుకుని శబరిమల బయలుదేరారు. స్థానిక టీఆర్‌ఎస్ నాయకులు పర్వత్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో బాదేపల్లి రంజిత్‌బాబు, పెట్రోల్‌పంపు సత్యనారాయణ తదితరులు స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో నరేంద్ర శర్మ గురుస్వామి సమక్షంలో ఇరుముడులు కట్టుకున్నారు. అయ్యప్పస్వాముల ఇరుముడుల సందర్భంగ స్వామివారి ఆలయంలో తెల్లవారు జాము నుంచే ప్రత్యేక పూజలు చేశారు.

హామీలను అమలు చేయాలి

నవాబ్‌పేట: ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే మల్లురవి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బంగ్లారవి, పీఏసీఎస్ అధ్యక్షుడు రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీచెన్న కేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మిడ్జిల్: మండల పరిధిలోని వెలుగొమ్ముల గ్రామంలో ఆదివారం లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలకు అంగరంగా వైభవంగా ప్రారంభించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ నాగేశ్వర్‌గౌడ్ తెలిపారు. ఆలయంలో పల్లకీ సేవ, ధ్వజారోహణము, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో మండల ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు చేశారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని కృపకు పాత్రులు కావాలని తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌక్యరాలను ఏర్పాటు చేసినట్లు, ఎలాం టి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నంట్లు కమిటి సభ్యులు తెలిపారు.

కోటి ఆశలతో కొత్త ఏడాదికి..

స్వాగతం



దేవరకద్ర: బేకరిలో కేక్‌లను కొనుగోలు చేస్తున్న దృశ్యం



దేవరకద్ర, నమస్తే తెలంగాణ: కోటి ఆశలతో కొత్త సంవత్సరానికి నియోజ కవర్గ ప్రజలు ఆదివారం అర్ధరాత్రి ఘనంగా స్వాగతం పలికారు. గత ఏడాది జరిగిందంతా మన మంచికే అని. ఇక నుంచి నూతన సంవత్సరంలో ప్రతి ఒక్క రికి అంతా మంచే జరగాలని కోరుకుంటు ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తీపి, చేదు జ్ఞాప కాలను మిగిల్చిన 2017 సంవత్సరానికి ఆనందోత్సవాల మధ్య వీడ్కోలు పలికారు. 12 నెలలు, 52 వారాలు, 365 రోజులు, 8,784 గంటలు, 5,27,040 నిమిషాలు 3,16,22,400 సెకండ్ల పాటు ప్రజలంద రికీ శుభాలే జరగాలని కోరుకుంటున్నారు.

కిక్కిరిసిన మద్యం, బేకరి షాపులు

ప్రతి సంవత్సరం ఆరంభాన్ని పురస్కరించుకుని డిశంబర్ 31 వ తేది అర్ధ రాత్రి కేక్ కట్ చేసి సంబురాలను నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో యువకులు ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా యువత పెద్ద ఎత్తున పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. మండల కేంద్రంలోని వివిధ కూడళ్లలో ప్రత్యేక టెంట్‌లను ఏర్పాటు చేసి కేక్‌లను విక్రయించారు. కేక్‌లను కొనుగోలు చేసేందుకు మండలంలోని వివిధ గ్రామాల యువత పెద్ద ఎత్తున తరలి వచ్చి కొనుగోలు చేశారు. అనంతరం యువకులు పాత సంవత్సరానికి వీ డ్కోలు పలుకుతూ నూతన సంవత్స రంలోకి అడుగుపెడుతున్న సందర్భ ంగా కుటుంబసభ్యులు, స్నేహితు లతో కలిసి ఆదివారం రాత్రి 12 గంటలకు కేక్ కట్ చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మూసాపేటలో..

పాత సంవత్సరానికి స్వస్తి పలుకుతూ 201 8 నూతన సంవత్సరానికి స్వాగతం పలికేం దుకు ఆదివారం మండలంలో కేకుల విక్ర యాలు జోరుగా సాగాయి. కొత్త సంవత్సర ం ప్రారంభం కాగానే కేక్ కట్‌చేసి నూతన సంవత్సరానికి ఆహ్వానించడం ప్రజలకు ఆనవాయితీగా మారింది. అందుకోసం మండల కేంద్రంలో ప్రత్యేకించి కేక్ విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మండల కేంద్రంతో పాటు, వేముల, నందిపేట, దాసరి పల్లి, కొమ్మిరెడ్డిపల్లి, తుంకినిపూర్, జానం పేట, చక్రాపూర్ తదితర గ్రామాలకు చెం దిన ప్రజలు పెద్ద సంఖ్యలో కేక్‌లను కొను గోలు చేశారు. మండల ప్రజలు మధ్యా హ్నం నుంచే పాత సంవత్సరానికి స్వస్తి పలి కేందుకు విందులు చేసుకున్నారు. అదేవి ధంగా చిందులు వేస్తూ వే డుకను నిర్వహిం చుకున్నారు. మధ్య రాత్రి 12 గంటలు కాగానే కేక్ కట్ చేసి నూతన సంవత్సరానికి ఆహ్వానించి సంతోషంగా గడిపారు.

ప్రశాంతంగా గడపాలి



నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా గడపాలి. ఎటువంటి కల్మశాలు లేకుండా ప్రేమ, ఆప్యాయతలతో సంతోషంగా ఉండాలని ఆశిద్దాం. ఈ ఏడాది మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు ఇంకుడు గుంతలు, మరు గుదోడ్లు ఏర్పాటు చేసుకొని సంపూర్ణ పారిశుద్ధ్యం సాధించేందుకు కృషి చేద్దాం. జిల్లాలోని స్వచ్ఛ మండలంగా తయారు చేసేందుకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సహకరించాలి.

-ఈవీ గోపాల్, ఎంపీపీ, దేవరకద్ర

ప్రతి ఒక్కరికీ శుభాలే జరగాలి



నూతన సంవత్సరంలో నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికి అన్ని రకాల శుభాలు జరగాలి. నిరంతరం ప్రజలందరూ కలిసిమెలసి ఎటువంటి కీడు జరగకుండా సంవత్సరం పాటు సుఖంగా, సంతోషంగా ఉండాలి. ఈ ఏడాది నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల్లో మరింత ఉత్సా హంగా పాలుపంచుంటూ, బంగారు తెలంగాణకు బాటలు వేద్దాం. ముఖ్యంగా యువత ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకొని ముందుకు సాగాలి.

-ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే

టీకాల పంపిణీ

అడ్డాకుల: మండల పరిధిలోని తిమ్మాయిపల్లి తండాలో ఆదివారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేసినట్లు వెట ర్నరీ డాక్టర్ రాజేశ్ ఖన్నా తెలిపారు. 24మంది రైతులకు చెందిన 151 ఆవులు, ఎద్దులు, 34 గేదె లకు వ్యాక్సిన్‌లను వేయటం జరిగిందని ఆయన పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది రాజు, జంగయ్య, మల్లయ్య, నర్సింహులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీల చించివేతపై కేసు నమోదు

భూత్పూర్: మండల కేంద్రంలో నూతన సంవ త్సరాన్ని పురస్కరించుకుని దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను శనివారం రాత్రి చించి నట్లు దేవరకద్ర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్, జడ్పీటీసీ లక్ష్మీకాంత్‌రెడ్డి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ చర్యకు పాల్పడిన వ్యక్తులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు సంబందించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

అన్నదానం

భూత్పూర్: మండల కేంద్రంలో ఆదివారం గ్యార్మీ పర్వదినాన్ని పురష్కరించుకుని మైనార్టీ కమిటీ హాల్‌లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. గ్యార్మీని పురష్కరించుకొని శనివారం రాత్రి జెండాను ఊరేగింపుగా తీశారు. ఆదివారం ఉదయం 10గంటలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జామా మ సీద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఇబ్రహీం, సాధి ఖ్‌లతో పాటు యాసీన్, ఖదీర్, అబ్బుబాకర్, షర్ఫుద్దీన్, అసద్, అప్సర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలి



పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్:పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం 2018 సంవత్సరం క్యాలెండ ర్‌ను ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా ఆదివారం అమిస్తాపూర్ గ్రామ శివారులో ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యా యులు సమయపాలన పాటిస్తూ విధు లను నిర్వహించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు బుచ్చా రెడ్డి, యాదయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నర్సింహులు, నాయకులు కృష్ణయ్య, వైపీ రావు, సీసీ కుంట మండల అధ్యక్ష కార్య దర్శులు సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

మండలంలోని అన్నాసాగర్ గ్రామంలో ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి ఇంట్లో తెల ంగాణ టీచర్స్ యూనియన్ ఉపాధ్యాయ సంఘం 2018 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జ డ్పీటీసీ రాచూరిచంద్రమౌళి, టీటీయూ జి ల్లా అధ్యక్షుడు జగ్గునారాయణ, ప్రధాన కార్యదర్శి రవీందర్, కోశాధికారి విజయ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

యువకుల్లో చైతన్యం రావాలి: ఎమ్మెల్యే ఆల

మూసాపేట: గ్రామస్థాయిలో ఉండే యువ కుల్లో చైతన్యం రావాలని, చదువుకున్న చాలా మంది ఉంటారు. స్వార్థం పక్కన పెట్టి మంచి ఏది, చెడు ఏదనే విషయాలపై ప్రజలకు తెలి యజేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంక టేశ్వర్‌రెడ్డి సూచించారు. మండలంలోని నిజా లాపూర్ గ్రామ యువకులకు ఆదివారం దేవర కద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి క్రికెట్ కిట్టును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇంద్రయ్యసాగర్‌తో పాటు, యువకులు పాల్గొన్నారు.



యువకులకు క్రికెట్ కిట్టును అందజేస్తున్న ఎమ్మెల్యే

కళాజాత ప్రదర్శన

అడ్డాకుల: మండల కేంద్రంలో ఆదివారం జనరల్ విజన్ కల్చ రల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బహిరంగ మలమూత్ర విస ర్జనపై కళాజాత ప్రదర్శన నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పిం చారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు కళాజాత బృందం సభ్యులు తెలిపారు. బహిరంగ మల మూత్ర విసర్జన ద్వారా దోమలు, ఈగల ద్వారా రోగాలు వ్యాపించటమే కాకుండా వాయు కాలుష్యం పెరుగుతుం దని వారు వివరించారు. ప్రభుత్వం రూ.12500 మరుగుదొడ్ల నిర్మించుకొనుటకు ఇస్తుందని వారు తెలిపారు. అందరం ఆరో గ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను నిర్మించుకోవా లని వారు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల సర్పంచ్ రఘు, ఉప సర్పంచ్ భీమన్న యాదవ్, నాయకులు ఎరు కలి సాయన్న, ఎరుకలి శ్రీనివాసులు, రమేష్, హరిజన్ రాములు, హరిజన్ కర్రెన్న, కళాజాత బృందం సభ్యులు రవిచందర్, సౌభాగ్య, స్వర్ణలత, శివ, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.



కళాజాత ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

ఫ్లెక్సీలను తొలగించడం సరైంది కాదు

దేవరకద్ర, నమస్తేతెలంగాణ: నియోజకవర్గంలోని కొత్తకోట, భూత్పూర్, మూసాపేట, అడ్డాకుల మండల కేంద్రాలలో నూతన సంవత్సర వేడుకలు తెలియజేస్తూ పెట్టిన ఫ్లెక్సీలను తొలగించడం మంచి పద్ధతి కాదని దేవరకద్ర జడ్పీటీసీ లక్ష్మీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుర్వ రాందాస్ అన్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర పీసీసీ సంయుక్త కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమా ర్‌గౌడ్ నియోజకవర్గ ప్రజలకు నూతనసంవత్సరం, సంక్రాంతి శుభా కాంక్షలు తెలియచేస్తూ ఫ్లెక్సీలు పెడితే నియోజకవర్గ ఇన్‌చార్జి డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి తన వర్గీయులతో తొలగించడం సిగ్గుచేటన్నారు. ప్రదీప్‌కూమార్ 24 ఏళ్ల పాటు ఉండి పార్టీలో ఎన్నో పదవులతో పాటు గ్రామ సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, జడ్పీటీసీగా అనేక చేసిన అనుభవం ఉందన్నారు. పవన్‌కుమార్ తన సొంత గ్రామంలో కనీసం వార్డు సభ్యుడిగా కూడా గెలవలేదన్నారు. ప్రజల మధ్య ఉండకుండా ప్రజల సమస్యలు పరిష్కరించలేని నాయకుడు ఎమ్మెల్యే పదవికి అర్హత ఏమాత్రం లేదన్నారు. అదేవిధంగా ఫ్లెక్సీలు తొలగించడంపై మండల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీలు వెంకట్రాములు, భగ వంతుగౌడ్, నాయకులు రాజమూరి శ్రీనివాసులు, వెంకటేష్, సయ్యద్ అంజాద్‌అలీ, రంజిత్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, బుచ్చన్న, క్రాంతి, సయ్యద్‌వాహిద్‌అలీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

ప్రతి ఒక్కరికీ జాలి గుణం కలిగుండాలి

చిన్నచింతకుంట: దేశభక్తి దాన ధర్మాలలో ఆచరిస్తే సోదరభావం ఏర్పాడుతుందని అహ్మదీయ సంఘం ఐదవ ఖాలీఫా హజరత్ మి ర్జా మసూర్ అహ్మద్ ఖాధీయన అహ్మదీయ ముస్లీం సంస్థ 123వ వార్షికసభ ముగింపు సందర్భంగా అన్నారు. ఆర్థిక త్యాగాలు ఇస్లాం మత విశిష్ఠతను దైవమార్గంలో ధనత్యాగం చేశారని షాబాబ్ అహ్మా ద్ అన్నారు. దేవున్ని ఆరాధించేవ్యక్తి మానవులను ద్వేషించలేడని రఫీక్ అహ్మద్‌బేగం అన్నారు. ఈ సందర్భంగా మహ్మద్ ఇనామ్ ఘో రి సభలకు సహకారించినవారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో మహబూబ్‌నగర్ అహ్మదీయ జిల్లా అధ్యక్షుడు మహ్మద్, అహ్మద్, బాబు (వజీర్‌బాబు), అన్వర్ అహ్మద్, మహమూద్ అహ్మా ద్ రఫీ, సర్ఫ్రారాజ్, హుసెన్, రసూల్, షాఫిబ్ అహ్మద్, మన్సూర్ అహ్మద్, బషీర్, వహీద్, అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట

పేటలో డ్రంక్ అండ్ డ్రైవ్

నారాయణపేట, నమస్తేతెలంగాణ : న్యూయర్ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు పోలీసులు పేట డివిజన్ కేంద్రంలో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రధాన కూడళ్లలో ఆదివారం రాత్రినుంచే డ్రంక్ అండ్‌డ్రైవ్ తనిఖీలు చేశారు. స్పెషల్‌పార్టీ బలగాలు ఆయా ప్రార్థ నామందిరాలు,చౌరస్తాల వద్ద మోహరించారు. సీఐ ఎర్రంశెట్టి రామకృష్ణ, ఎస్‌ఐ నాగపురి మధుసూదన్‌గౌడ్‌లు బందోబస్తును పర్యవేక్షిస్తూ సిబ్బందికి సూచించారు.

ఎస్‌ఎల్‌డీసీ ప్రిన్సిపాల్‌గా సత్యభాస్కర్‌రెడ్డి



బాధ్యతలు తీసుకుంటున్న డా.కె సత్యభాస్కర్‌రెడ్డి

నారాయణపేట టౌన్ : సూర్యలక్ష్మీ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా ఆదివారం కె సత్యభాస్కర్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించిన డా.రజితసింహారెడ్డి 2016 జూన్1వ తేదీ నుంచి 2017 డిసెంబర్ 31వ తేదీ వరకు కళాశాల ప్రిన్సిపాల్‌గా కొనసాగి పదవీకాలం ముగిసింది. దీంతో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న కె. సత్యభాస్కర్‌రెడ్డిని కళాశాల ప్రిన్సిపాల్ బాధ్యతలను అప్పగిస్తూ కళాశాల యాజమాన్య కమిటీ నియామకపత్రాన్ని అందించారు. ఎస్‌ఎల్‌డీసీలోనే చదువుకొని ప్రస్తుతం ఇదే కళాశాల ప్రిన్సిపల్‌గా బాధ్యతలు తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని నూతనంగా బాధ్యతలు తీసుకున్న ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం ఎస్. జైపాల్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, హీర్యానాయక్, కె. శ్రీనివాసులు, నాగేశ్వర్‌రెడ్డి, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



మైనార్టీ నాయకులతో టీఆర్‌ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి

నారాయణపేట టౌన్ : పట్టణంలోని బువ్వమ్మదర్గా జాతర ఉత్సవాల్లో భాగంగా టీఆర్‌ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంభం శివకుమార్‌రెడ్డి దర్గాలో ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జాతర ఉత్సవాలను పరిశీలించి మైనార్టీ నాయకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు కుంభం శివకుమార్‌రెడ్డికి ఆశీర్వచనాలు అందించారు. మక్కా యాత్రకు వెళ్తున్న టీఆర్‌ఎస్ నాయకులు మైనోద్దీన్‌ను టీఆర్‌ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూలమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సదాశివారెడ్డి, బాపన్‌పల్లి సర్పంచ్ గవినోళ్ల శ్రీను, కౌన్సిలర్ అమిరుద్దీన్‌లతో పాటు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

విజ్ఞాన విహారయాత్రలో విద్యార్థులు



చార్మినార్ వద్ద కంసాన్‌పల్లి విద్యార్థులు

ధన్వాడ : మండలంలోని కంసాన్‌పల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఆదివారం విజ్ఞాన విహారయాత్రకు బయలుదేరారు. హైదారబాద్‌లోని పలు ప్రదేశాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు చూయించారు. గోల్కొండ, చార్మినార్‌తో పాటుగా పలు విజ్ఞాన ప్రదేశాలను చూయించారు. విహారయాత్రకు తరలివెళ్లిన వారిలో ప్రధానోపాధ్యాయులు కిష్టయ్య, ఉపాధ్యాయులు ప్రసాద్, శ్రావణి, విద్యార్థులు ఉన్నారు.

గాంధీజీ కలలను ..

సాకారం చేద్దాం



ధన్వాడలో గాంధీ విగ్రహావిష్కరణలో నాయకులు

ధన్వాడ : మహాత్మగాంధీ కన్న కలలను సాకారం చేద్దామని వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జూలూరి రమేష్‌బాబు అన్నారు. ఆదివారం ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో మహాత్మ గాంధీ విగ్రహ విష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏ ర్పాటు చేసిన సమావేశంలో ఆ యన మాట్లాడుతూ వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో చాల చోట్ల గాంధీ విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ధ న్వాడ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రముఖులను శా లువా, పూ లమాలలతో ఘనంగా స న్మానించారు.కార్యక్రమంలో డి ప్యూ టీగవర్నర్ నరహరీ, సర్పంచ్ ఇందిరా, ఎంపీటీసీ మల్లయ్య,రాజేశ్వ రీ, సుంకు ఉమేష్‌కుమార్ గుప్తా, వి ద్యా కమిటీ చైర్మన్ రాణి, కట్టా సుధాకర్, కో -ఆప్షన్ సభ్యులు రహిమాన్‌ఖాన్, అబ్దుల్ రహిమాన్, సుంకు నర్సిము లు, నరహరీ, టీ ఆర్‌ఎస్‌నాయకులు చంద్రయ్య, మ త్స్య కార్మిక సంఘం అ ధ్యక్షుడు నీ రటి రాంచంద్రయ్యము దిరాజ్ , శ్రీదర్ పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ అమోఘం

- ఎంఈవో అంజలి దేవి, ఎస్‌ఐ కృష్ణ

కోస్గి : పట్టణంలోని బ్రిలియంట్ పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు చక్కటి నమూనాలను తయారు చేసి ఔరా అనిపించారు. గత రెండు రోజులుగా నిర్వహించిన ఈ ప్రదర్శనలు ఆదివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా ఎంఈఓ అంజలిదేవి, ఎస్‌ఐ కృష్ణాలు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి వాటి ప్రాముఖ్యతను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి ప్రాజెక్టు నమూనాలను తయారు చేసి శాస్త్ర సాంకేతికతతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ సాగుకు దోహదపడే సేంద్రియ వ్యవసాయ ఎరువుల వినియోగం, ప్రాముఖ్యత, రైతులకు దోహదపడే అంశాలను, పాత పద్ధతుల ద్వారా చేసే వ్యవసాయ విధానాలు, వానపాముల ఎరువుతో చేసే సాగుతో వచ్చే దిగుబడులు, ప్రాజెక్టుల నమూనాలను వివరించారు. ఈ ప్రదర్శనలలో అత్యంత ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నర్సింహ్మరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



వివరాలను అడిగి తెలుసుకుంటున్న ఎస్‌ఐ

సంస్కృతిని కాపాడుదాం

ధన్వాడ : భారతీయ సంస్కృతిని కాపాడల్సిన అవసరం ఎంతైన ఉందని ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా సేవా ప్రముఖ్ వెంకటేష్ అన్నారు. ఆదివారం ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఆర్‌ఎస్‌ఎస్ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విదేశీ సంస్కృతికి అలవాటు పడి మనం ఏమిటో తెలియని పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్వయం సేవకులు పలు ప్రదర్శనలు ఇచ్చారు. ఈ సమావేశంలో నీరటి నారాయణ, శ్రీదర్, రవి, అనీల్, నరసింహ్మలు పాల్గొన్నారు.



సూర్యనమస్కారాలు చేస్తున్న స్వయం సేవకులు

పేటలో రాస్తారోకో

నారాయణపేట, నమస్తే తెలంగాణ : దామరగిద్ద మండలం ఒత్తుగుండ్లలో శనివారం రైతుపై కలెక్టర్ గన్‌మెన్లు దాడి చేయడాన్ని నిరసిస్తూ బలరామ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నారాయణపేట పట్టణంలోని సత్యనారాయణ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. రాస్తారోకోకు వివిధ పార్టీల నాయకులు మద్దతు ప్రకటించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని రాస్తారోకోను విరమింపజేశారు. కార్యక్రమంలో నాయకులు ఓంప్రకాష్, వినయ్‌మిత్ర, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

సిలిండర్ల పంపిణీ

కోస్గి : తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేసిన గ్యాస్ సిలిండర్లను మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఎంపీటీసీ శంకరయ్య, టీఆర్‌ఎస్ గ్రామకమిటీ అధ్యక్షుడు నర్సింహ్మరెడ్డిలు గ్రామంలో 25మంది లబ్ధిదారులకు ఆదివారం పంపిణీ చేశారు.ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా జరుపుకోవాలి

కోస్గి /ధన్వాడ : నూతన సంవత్సర సంబురాలను శాంతియుతంగా జరుపుకోవాలనిల కోస్గి ,ధన్వాడ ఎస్‌ఐలు కృష్ణా , జానకిరాంరెడిలు సూచించారు. ఆదివారం వారు మాట్లాడుతూ 2017 ఏడాది చివరి రోజు అర్ధరాత్రి నుంచి జనవరి 1,2018 అర్ధరాత్రి వరకు న్యూ ఇయర్ వేడుకలను జరుపుకుంటున్నట్లు తెలిపారు. చిన్నా పెద్దా తేడా లేకుండా మద్యాన్ని సేవిస్తూ విచ్చలవిడిగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.పట్టణంలో ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం రాత్రి వరకు డ్రంక్ అండ్ డ్రైవ్‌ను చేపడ్తున్నట్లు వివరించారు. ఇప్పటికే గ్రామాల్లో గ్రామపంచాయతీలలో ప్రత్యేక డప్పు చాటింపు వేయించినట్లు పేర్కొన్నారు. పై విషయాలను యువత, మందు బాబులు, తల్లిదండ్రులు గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.

కొత్త ఏడాదికి స్వాగతం

కోస్గి : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం నుంచి యువత, చిన్నా పెద్ద తేడా లేకుండా నూతన సంవత్సర వేడుకలకు ఘన స్వాగతం పలికారు. 2017లో తమ జ్ఞాపకాలు, లాభాలు, నష్టాలను బేరీజు వేసుకుంటూ 2018 సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు. ఈ ఏడాదిలో అంతా మంచే జరగాలని ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. బేకరీలలో ప్రత్యేక కేక్‌లను తయారు చేయించి కట్ చేశారు.

భూ సమస్యల పరిష్కారానికి రికార్డుల ప్రక్షాళన

కోయిలకొండ : గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసమే భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సువర్ణరాజు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని రెండో దశ భూ రికార్డుల ప్రక్షాళన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో గుర్తించిన భూ వివరాలను పరిష్కరించి వాటిని గ్రామసభలలో పెట్టడం జరుగుతుందన్నారు. కొత్తాబాద్‌లో నిర్వహించిన గ్రామసభలో ఏఆర్‌ఐ కర్నయ్య భూ వివరాలను చదివి వినిపించారు. సమావేశంలో సర్పంచ్ నాగ్యానాయక్ నా యకులు భూపాల్‌రెడ్డి, మాదవులు, పెంటయ్య, భాస్కర్ పాల్గొన్నారు.

3న మహాపూజ

నారాయణపేట టౌన్ : పట్టణంలోని సరాఫ్ బజార్ బసవేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో ఈ నెల 3న అయ్యప్పస్వామి 26వ మహాపూజ నిర్వహిస్తున్నట్లు గురుస్వాములు పేర్కొన్నారు. ఆదివారం ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఉదయం 8 గంటలకు బారంబావి శివాలయం నుంచి పురవీధుల గుండా కలశ ఊరేగింపు ,అనంతరం బసవేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో పూజా కార్యక్రమం, అన్నదానం ఉంటుందని పేర్కొన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని స్వా ములు కోరారు.

పదవీ విరమణ ఉద్యోగానికే..

- ఎమ్మెల్యే , టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : ప్రజలను సురక్షితంగా చేర్చే రథసారథులను పటిష్టంగా ఉండేందుకు గాను మెకానికల్ సిబ్బంది అలుపెరగని పోరాటం రాత్రిపగలు చేయడం జరుగుతుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పాలమూరు ఆర్టీసీ డిపోలో మెకానికల్ సూపర్‌వైజర్ మల్లయ్య పదవివిరమణ మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడారు. పదవీ విరమణ కేవలం ఉద్యోగానికి మాత్రమే అని... ప్రజా సేవలో నిమగ్నమయ్యేందుకు నిరంతరం కృషి చేయాలని చెప్పారు. మంచి పేస్కేల్ ఆర్టీసీ కార్మికులకు దరిచేర్చేందుకుగాను శాయశక్తులుగా కృషి చేస్తామన్నారు. టీఎంయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వత్థామరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీకి మల్లయ్య ఎంతో సేవ చేశారన్నారు. ఆర్టీసీ కార్మికులు పదవీ విరమణపొందిన అనంతరం కనీసం రూ. 10వేలు పింఛన్ అందేలా కృషి చేస్తామని చెప్పారు. అనంతరం పదవి విరమణ పొందిన మల్లయ్య సరోజ దంపతులను పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాధాఅమర్, వైస్ చైర్మన్ రాములు, టీఎంయూ రాష్ట్ర ముఖ్య ఉపాధ్యక్షుడు జీవై. రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జీఎల్. గౌడ్, రాష్ట్ర కార్యదర్శి, రీజియన్ అధ్యక్ష, కార్యదర్శులు కేఆర్.రెడ్డి, డీఎస్ చారి, డివిజినల్ కార్యదర్శి కుర్మయ్య, జిల్లా నాయకులు బస్వప్ప, టీఎస్‌ఎస్ రెడ్డి, విజయ్‌బాబు, శ్రీనివాసులు, డీపో అధ్యక్ష, కార్యదర్శులు భానుప్రకాశ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, బి. శ్రీనివాసులు, గ్యారేజ్ సెక్రటరీ వెంకటయ్యయాదవ్, కేవీ.రెడ్డి, అరవింద్‌కుమార్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

నిరంతర విద్యుత్ ..

చారిత్రాత్మక ఘట్టం



మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ ప్రతినిధి : '' సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం మిషన్ భగీరథ ద్వారా ప్రతీ ఇంటికీ నల్లా నీరు అందిస్తాం. ఇప్పటికే పనులు దాదాపుగా పూర్తయ్యాయి. కొన్నిచోట్ల నెమ్మదిగా సాగుతున్నా అక్కడి సమస్యలు అధిగమించి పనులు చేస్తున్నాం. ఈ ఏడాదిలో ప్రతి ఇంటికీ నల్లాలు బిగించి మంచినీరు అందిస్తాం..'' అని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి చెప్పారు. కొత్త ఏడాదిలో జిల్లాలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన 'నమస్తే తెలంగాణ' ఇంటర్వ్యూలో ఈ ఏడాదిలో చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

తాగునీరివ్వడమే లక్ష్యం

మిషన్ భగీరథతో జిల్లా తాగునీటి కరువు తీరిపోతోంది. చాలా మేరకు పనులు పూర్తవుతున్నాయి. నిధుల ఇబ్బందులు లేవు. ఇంట్రా విలేజ్ పనులు కొంత ఆలస్యమయ్యాయి. స్థానిక సమస్యలను గుర్తించి వాటిని అధిగమించాం. ఇప్పటికే ఈ కరువు జిల్లాలో తాగునీటి సరఫరా మెరుగుపడింది. ప్రస్తుతం రోజు విడిచి రోజు నల్లానీరు ఇస్తున్నాం. వచ్చే ఎండాకాలం వరకు ప్రతి రోజూ నల్లాలతో నీరిస్తాం. దీనికి పూర్తి ప్రణాళిక రూపొందించాం. అదే విధంగా సాగునీటి ఇబ్బందులు లేకుండా ఇప్పటికే చాలా ఏర్పాట్లు చేశాం. రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్నంత మేరకు పంటలకు నీటి విడుదల చేస్తున్నాం. ఆయకట్టుకు ఎలాంటి ఢోకా రానీయం. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు, రిజర్వాయర్లను ఈ ఏడాది పూర్తి చేయాలని సంకల్పంతో ఉన్నాం. దాని కోసం సీఎం కేసీఆర్‌కు వివరించాం. కర్వెనతో సగం జిల్లా పచ్చబడుతది. కురుమూర్తిరాయ కర్వెన రిజర్వాయర్ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్మాణానికి భూ సేకరణ చేస్తున్నాం. 1500 ఎకరాలు సేకరించాం. మిగిలిన భూమికి కూడా ఆమోదం లభిస్తున్నది. రైతులు పూర్తిగా సహకరిస్తున్నారు. కర్వెన పూర్తి చేసి, ఉదండాపూర్ రిజర్వాయర్ పనులు ప్రారంభం చేస్తాం. అదే విధంగా పెండింగ్ ప్రాజెక్టులైన కల్వకుర్తి, నెట్టెంపాడు పనులు ఈ ఏడాది కచ్చితంగా పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నాం.

సాగుకు సాయంగా ఉన్నాం..

కరువు జిల్లా.. వలసల జిల్లాగా పేరొందిన పాలమూరు జిల్లాలో ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. వలసలు వెళ్లిన వారంతా తిరిగి వస్తున్నారు. వ్యవసాయం పెరిగింది. సాగుకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నది. రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. పెట్టుబడి రాయితీ కూడా ఈ ఏడాదిలో రైతులకు ఇవ్వనున్నాం. పెట్టుబడి రాయితీ అనేది సీఎం కేసీఆర్ తీసుకున్న అతిపెద్ద సాహసోపేత నిర్ణయం. వ్యవసాయంపై ఆధారపడిన రైతులకు ఇది ఎంతగానో అవసరం. రైతులకు ఎరువులు, విత్తనాల కొరత లేకుండా చేయడంలో ప్రభుత్వం సక్సెస్ అయింది. రాయితీ విత్తనాలు నేరుగా రైతులకు అందుతున్నాయి. ఎరువుల పంపిణీలో సంస్కరణలు తీసుకువచ్చాం. రైతులకు ఎరువులు, విత్తనాలు అందడం లేదనే విషయం ఎక్కడాలేదు. ఇకముందు కూడా రాదు.

అర్హులందరికీ డబుల్ బెడ్రూం

జిల్లాలో 9 వేల డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు అయ్యాయి. 3 వేల ఇండ్ల నిర్మాణాలు మొదలుపెట్టాం. మహబూబ్‌నగర్, దేవరకద్ర నియోజకవర్గాల్లో లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించి సామూహికంగా గృహప్రవేశాలు చేయించాం. ఇంకా మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర, నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాల్లో ఇండ్ల నిర్మాణాలు మొదలుపెట్టాం. సీఎం కేసీఆర్ ఆశయాలకనుగుణంగా పని చేస్తున్నాం. ఈ ఇండ్లను ఈ ఏడాది పూర్తి చేస్తాం.

నిరంతర విద్యుత్ చారిత్రాత్మక నిర్ణయం

దేశ చరిత్రలో ఇదో చారిత్రాత్మక నిర్ణయం. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందించడంలో మనమే ఫస్ట్. నేటి నుంచి అధికారికంగా ప్రారంభం చేశాం. ప్రస్తుతం గృహావసరాలు, పరిశ్రమలు, ఇతర రంగాలకు నిరంతర విద్యుత్తు ఇస్తున్నాం. వ్యవసాయానికి 9 గంటలు సరఫరా చేశాం. కానీ ఈ ఏడాది తొలి రోజున నిరంతర విద్యుత్ సరఫరా మొదలుపెట్టాం. రైతుల నుంచి కరెంట్ రావడం లేదనే ఫిర్యాదులు ఇక నుంచి ఉండవు. ప్రతి గ్రామానికి రోడ్డు వేయించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే. గతంలో కనీసం ఎడ్లబండ్లు వెళ్లలేని రోడ్లు ఉన్న గ్రామాలు కూడా ఉండేవి. కానీ ఇప్పుడు మండల కేంద్రాలకు డబుల్ రోడ్లు వేశాం. ప్రతి గ్రామానికి తారు రోడ్డు నిర్మాణం చేశాం. ఉపాధి హామీలో రూ.100 కోట్లతో కేవలం రోడ్ల మరమ్మత్ చేశాం. వేల కోట్ల అభివృద్ధి పనులు ఈ మూడేళ్లలో జరిగాయి. ఇక రాష్ట్రంలోనే తొలి మెడికల్ కళాశాల నిర్మాణం వేగంగా సాగుతున్నది. ఎంసీఐ అనుమతి తప్పకుండా వస్తుంది. వైద్య రంగంలో వినూత్న మార్పులతో పేద వర్గాలకు సర్కారు వైద్యాన్ని దగ్గర చేశాం. కొత్త ఏడాదిలో జిల్లా అభివృద్ధికి ప్రజాప్రతినిధులంతా కలిసి పని చేస్తాం.

రూ.17.86 కోట్లు మంజూరు

- ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు



పాలమూరు : మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గంలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.17.86 కోట్లను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల తన పార్లమెంటు పరిధిలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల అభివృద్ధి కోసం నిధులను కేటాయించాలని కోరుతూ ఎంపీ జితేందర్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాశారు. ఈ మేరకు స్పందించిన ముఖ్యమంత్రి కేసీఆర్ మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని మహబూబ్‌నగర్,నారాయణపేట, మక్తల్, కొడంగల్ నియోజకవర్గాలలో చేపట్టాల్సిన అభివృద్ధి కోసం ఈ నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులతో ఆయా నియోజకవర్గాలలో మల్టీపర్పస్ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణాలు, స్మశాన వాటికలకు ప్రహరీగోడల నిర్మాణాలకు ఈ నిధులను కేటాయించడం జరిగిందని ఎంపీ పేర్కొన్నారు. తన విజ్ఞప్తి మేరకు నిధులను మంజూరు చేయడం పట్ల ఎంపీ జితేందర్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పకడ్బందీగా ప్రణాళికలు

- ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మూసాపేట : తెలంగాణలో రైతులు బాగుండాలనే సంకల్పంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ పకడ్బందీగా ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చెప్పారు. ఆదివారం మండలం కేంద్రంలోని టీఆర్‌ఎస్ కార్యాలయంలో స్థానిక నాయకులతో పాటు కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఆల మాట్లాడారు. భారత దేశంలోనే ఏ రాష్ట్రంలో కూడా లేనివిధంగా రైతులను ఆదుకునేందుకు అర్ధరాత్రి నుంచే వ్యవసాయానికి 24 గంటల పాటు ఉచిత కరెంటు సరఫరాను టీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. వ్యవసాయానికే కాకుండా గృహ అవసరాలకు, పరిశ్రమలకు కూడా 24 గంటల కరెంటును సరఫరా చేస్తున్నట్లు గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ నాయకులు ప్రతి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ప్రజలను మభ్య పెట్టేందుకు చూస్తున్నారన్నారు. అడుగడుగును తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని, కాంగ్రెస్ నాయకుల్లో ఇంకా మార్పు రాకుంటే ప్రజలే తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. 29వ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం 3 సంవత్సరాల కాలంలోనే దేశంలోనే నంబర్ 1 స్థానంలో నిలిపిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అన్ని రంగాల్లో ప్రభుత్వం వ్యవసాయ రంగానికే పెద్ద పీట వేసిందని, అందులో భాగంగానే సాగునీరు అందించేందుకు ప్రాజెక్టుల ఏర్పాటు, ఎత్తి పోతల ద్వారా చెరువులను నింపడం, విత్తనాలను, ఎరువులను అందుబాటులో ఉంచడంతో పాటు, వచ్చే యేడాది నుంచి ప్రతి ఎకరాకు రైతులకు పెట్టుబడి కింద ప్రభుత్వం ముందస్తుగా రూ.8 వేల రూపాయలను అందజేస్తున్నట్లు తెలిపారు. కొత్త ఏడాదిలో ముఖ్యమంత్రి ఆశీర్వాదంతో నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం రెట్టింపు శ్రమపడతానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు ఇంద్రయ్యసాగర్, మాజీ ఎంపీపీ బగ్గి కృష్ణయ్య, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు శివరాములు, స్థానిక పార్టీ అధ్యక్షుడు గడ్డం మహేందర్, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు కలీం, నాయకులు చంద్రయ్యగౌడ్, సుధాకర్, సంజీవ, నరహరి, మాధవులు, రాము, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

సీడీపీవో గ్రాండ్ మోడల్ పేపర్

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

మెయిన్ నిపుణ తరువాయి

101. స్వధార్ గృహాల్లో వృద్ధ మహిళలు గరిష్ఠంగా ఎన్నేండ్ల వరకు ఉండొచ్చు?
1) ఐదేండ్లు 2) నాలుగేండ్లు
3) మూడేండ్లు 4) రెండేండ్లు

102. ఉజ్వల పథకం అమలు కోసం రాష్ర్టాలు ఎంత శాతం నిధులు భరించాల్సి ఉంటుంది?
1) 10 శాతం 2) 30 శాతం
3) 50 శాతం 4) 25 శాతం

103. POCSO చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2012, నవంబర్ 14 2) 2012, అక్టోబర్ 14
3) 2012, నవంబర్ 24 4) 2012, అక్టోబర్ 24

104. పూర్ణశక్తి కేంద్రాలను ఏ పథకం కింద ఏర్పాటు చేశారు?
1) సబల 2) ఉజ్వల
3) NMEW 4) POCSO ACT

105. NRHM ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2005, ఏప్రిల్ 12 2) 2005, ఏప్రిల్ 21
3) 2005, ఏప్రిల్ 24 4) 2005, ఏప్రిల్ 26

106. మొబైల్ వ్యాక్సిన్ సేవలు ప్రారంభించిన తొలి రాష్ట్రం?
1) తెలంగాణ 2) గోవా
3) హర్యానా 4) కర్ణాటక

107. కింది వాటిలో దేన్ని 'ఇంటర్నేషనల్ బిల్ ఆఫ్ రైట్స్ ఫర్ ఉమెన్'గా పిలుస్తారు?
1) CRC 2) CEDAW
3) UNDHR 4) RGSEAB

108. బాలబంధు పథకాన్ని ఎవరు అమలు చేస్తున్నారు?
1) మానవవనరుల అభివృద్ధి శాఖ
2) కుటుంబ, శిశు సంక్షేమ శాఖ
3) NCPCR 4) NCW

109. 'తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ప్రొటెక్షన్ అండ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్' అనే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2014, నవంబర్ 24 2) 2015, నవంబర్ 24
3) 2014, నవంబర్ 25 4) 2015, నవంబర్ 25

110. SJGSY పథకంలో ఎన్ని గ్రామీణాభివృద్ధి పథకాలను విలీనం చేశారు?
1) 5 2) 4 3) 6 4) 7

111. ఏ కమిటీ సూచనల మేరకు NRLM ను రూపొందించారు?
1) హషీమ్ కమిటీ 2) రామ్‌ధన్ కమిటీ
3) రాధాకృష్ణ కమిటీ 4) రంగరాజన్ కమిటీ

112. 'ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన' పథకం కింద శాశ్వత వైకల్యం కలిగినప్పుడు ఎంత మొత్తం చెల్లిస్తారు?
1) లక్ష 2) లక్షా యాభై వేలు
3) మూడు లక్షలు 4) 2 లక్షలు

113. కింది వాటిని సరిగా జతపర్చండి.
ఎ. గ్రామజ్యోతి 1. గంగదేవిపల్లి
బి. హరితహారం 2. చిలుకూరు
సి. మిషన్ కాకతీయ 3. సదాశివపేట
డి. పల్లె ప్రగతి 4. కొడిపల్లి
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-4, సి-1, డి-2
4) ఎ-2, బి-1, సి-4, డి-3

114. కింది వాటిలో దేన్ని స్టెప్ మైగ్రేషన్ అంటారు?
1) తాత్కాలిక వలసలు 2) సుదీర్ఘ వలసలు
3) గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు
4) పట్టణాల నుంచి గ్రామాలకు వలసలు

115. అంతర్జాతీయ వలస విషయంలో ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్న దేశం?
1) చైనా 2) ఇండియా
3) ఆస్ట్రేలియా 4) బ్రెజిల్

116. దేశంలో అత్యధికంగా కనిపించే వలస రూపం ఏది?
1) రూరల్ టు అర్బన్ మైగ్రేషన్
2) అర్బన్ టు రూరల్ మైగ్రేషన్
3) ఇంటర్నేషనల్ మైగ్రేషన్
4) ఇంట్రా నేషనల్ మైగ్రేషన్

117. ఆల్కహాలిజం అనే పదాన్ని మొదటిసారి ఉపయోగించినది ఎవరు?
1) మాగ్నస్ హస్ 2) అబ్రహం మాస్లో
3) స్పెన్సర్ 4) కొలిన్స్

118. మద్యపానం సేవించేవారిని 5 రకాలుగా వర్గీకరించినది ఎవరు?
1) మాగ్నస్ హస్ 2) డాన్ కాహలన్
3) మార్షల్ 4) క్లీఫర్డ్ బీర్స్

119. కింది వాటిలో తీవ్రమైన ఆల్కహాల్ సేవనాన్ని గుర్తించండి?
1) α ఆల్కహాలిజం 2) β ఆల్కహాలిజం
3) ε ఆల్కహాలిజం 4) γ ఆల్కహాలిజం

120. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సారా వ్యతిరేక ఉద్యమం ఏ గ్రామంలో ప్రారంభమైంది?
1) కొడిపల్లి 2) గంగదేవిపల్లి
3) దూబగుంట 4) చౌటుప్పల్

121. స్కిల్ ఇండియా పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
1) 2015, నవంబర్ 2) 2014, నవంబర్
3) 2015, అక్టోబర్ 4) 2014, అక్టోబర్

122. 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన' నినాదం?
1) బెట్టర్ ఇండియా, బ్రైట్ ఇండియా
2) లెట్ అజ్ మేక్ ఇండియా, ద స్కిల్ క్యాపిటల్ ఆఫ్ ద వరల్డ్
3) యువ భారత్, నైపుణ్య భారత్
4) యువశక్తి, భారత శక్తి

123. అరిస్టాటిల్ మోడల్ ఆఫ్ కమ్యూనికేషన్‌లో లేని అంశం ఏది?
1) స్పీకర్ 2) స్పీచ్ 3) ఆడియన్స్ 4) సిగ్నల్

124. గ్రేప్‌వైన్ కమ్యూనికేషన్ అంటే ఏమిటి?
1) ఫార్మల్ కమ్యూనికేషన్
2) ఇన్‌ఫార్మల్ కమ్యూనికేషన్
3) వెర్బల్ కమ్యూనికేషన్
4) నాన్‌వెర్బల్ కమ్యూనికేషన్

125. కింది వాటిలో 3D ఉపకరణాన్ని గుర్తించండి?
1) ఏనుగు బొమ్మ 2) ఏనుగు పటం
3) ఏనుగు వీడియో 4) 1, 3

126. కింది వాటిని సరిగా జతపర్చండి.
ఎ. ఆత్మహత్య ఆలోచనలు 1. Social Group work
బి. మంచినీటి సమస్య 2. Social Action
సి. భూ నిర్వాసితులు 3. Community Organisation
డి. సూక్ష్మ పరపతి 4. Social Case Work
1) ఎ-1, బి-2, సి-3, డి-4
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-3, బి-1, సి-4, డి-1
4) ఎ-2, బి-4, సి-1, డి-3

127. కింది వాటిలో వ్యక్తి సేవాపద్ధతి సూత్రం కానిది ఏది?
1) Rapport 2) Venalation
3) Communication 4) Acceptance

128. సంఘ సంక్షేమ కృషి లేదా శాస్త్రం అనేది?
1) ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం
2) సమస్యలకు పరిష్కారం చూపడం
3) సమస్యలకు శాస్త్రీయ పరిష్కారం చూపడం
4) పైవన్నీ

129. వ్యక్తిసేవా పద్ధతికి సంబంధించి 4 'P'లను తెలిపినది ఎవరు?
1) పెర్ల్‌మన్ 2) మేరీ రిచ్‌మండ్
3) హామిల్టన్ 4) ఫ్రెడ్‌లాండర్

130. సోషల్ డయాగ్నసిస్ అనే పదాన్ని మొదటిసారి ఉపయోగించినది ఎవరు?
1) పెర్ల్‌మన్ 2) మేరీ రిచ్‌మండ్
3) హామిల్టన్ 4) ఫ్రెడ్‌లాండర్

131. కింది వాటిలో సోషల్ కేస్‌వర్క్ జోక్యాన్ని గుర్తించండి?
ఎ. రెఫరల్ సేవలు బి. మంత్రణం సేవలు
సి. ప్రదర్శనలు డి. సమూహ చర్చలు
1) ఎ, బి 2) బి, సి 3) సి, డి 4) ఎ, డి

132. సంఘ సంక్షేమశాస్త్రం ఎందుకు వృత్తిగా పరిగణించబడుతున్నది?
ఎ. కోడ్ ఆఫ్ ఎథిక్స్ ఉంది కాబట్టి
బి. శాస్త్రీయ పరిజ్ఞానంపై ఆధారపడి ఉంది కాబట్టి
సి. సమాజంలో దీని సేవలు అవసరం కాబట్టి
డి. వృత్తిపరమైన విలువలు పాటిస్తుంది కాబట్టి
1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
3) బి, సి 4) ఎ, సి, డి

133. సోషల్ కేస్‌వర్క్ ప్రాసెస్‌ను గుర్తించండి?
1) ఇన్‌టేక్ - డయాగ్నసిస్ - స్టడీ - ఎవాల్యేయేషన్ - ఇంటర్వెన్షన్
2) ఇన్‌టేక్ - ఇంటర్వెన్షన్ - స్టడీ - డయాగ్నసిస్ - ఎవాల్యుయేషన్
3) ఇన్‌టేక్ - స్టడీ - డయాగ్నసిస్ - ఇంటర్వెన్షన్ - ఎవాల్యుయేషన్
4) స్టడీ - ఇన్‌టేక్ - డయాగ్నసిస్ - ఇంటర్వెన్షన్ - ఎవాల్యుయేషన్

134. క్లైంట్ అంటే?
1) సమస్యల్లో ఉన్నవాడు
2) సమస్యల్లో ఉండి సోషల్‌వర్కర్‌ను సహాయం కోరినవాడు
3) వినియోగదారుడు 4) పైవన్నీ

135. సమూహ సేవ ప్రధాన తత్వాన్ని గుర్తించండి?
1) సమూహ అనుభవాల ద్వారా సమస్యలు తీర్చడం
2) చర్చల ద్వారా సమస్య పరిష్కారం
3) పోలికల ద్వారా సమస్య పరిష్కారం
4) పైవన్నీ

136. ఇన్‌వాలెంటరీ గ్రూప్, వాలెంటరీ గ్రూప్ అనే భావనను తెలిపినది ఎవరు?
1) ఫెర్డినాండ్ లోనిస్ 2) సోర్కిన్
3) సాండర్సన్ 4) కూలే

137. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ వర్క్ అనేది ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1944 2) 1936 3) 1924 4) 1928

138. క్షేత్ర సిద్ధాంతాన్ని తెలిపినది ఎవరు?
1) హామిల్టన్ 2) జేమ్స్
3) కర్ట్‌లెవిన్ 4) మెకైవర్

139. కింది వాటిలో కమ్యూనిటీ ఆర్గనైజేషన్ ఎలిమెంట్ కానిది?
1) కమ్యూనిటీ ఆర్గనైజర్ 2) ఏజెన్సీ
3) క్లైంట్ 4) ఇండివిజువల్స్ ఇన్ గ్రూప్

140. 'వర్కింగ్ విత్ కమ్యూనిటీస్' అనే గ్రంథాన్ని రాసినది ఎవరు?
1) రాస్ 2) గాంగ్రేడ్
3) సురేష్ 4) సిద్ధిఖీ

141. అల్మా-అటా డిక్లరేషన్ దేనికి సంబంధించినది?
1) ప్రాథమిక ఆంగ్లం 2) ప్రాథమిక సంరక్షణ
3) టీకాలు 4) పైవన్నీ

142. నల్లగొండ టెక్నిక్ దేనికి సంబంధించినది?
1) నీటిశుద్ధి పద్ధతి 2) కంపోస్ట్ తయారీ పద్ధతి
3) ఘన పదార్థాల నిర్వహణ పద్ధతి
4) ఇమ్యునైజేషన్ పద్ధతి

143. WHO ప్రకారం ఆరోగ్యం అనే నిర్వచనంలో భాగం కాని అంశం ఏది?
1) ఉద్వేగపరమైన అంశం
2) మానసికపరమైన అంశం
3) శారీరకపరమైన అంశం
4) సాంఘికపరమైన అంశం

144. పోలియో మెల్లిటస్‌కు కారణమయ్యే వైరస్ ఏది?
1) అర్బో వైరస్ 2) ఎంటిరో వైరస్
3) లెంటి వైరస్ 4) కరోనా వైరస్

145. 'ఇంటెన్సిఫైడ్ మిషన్ ఇంద్రధనుష్'ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 2017 2) 2016 3) 2015 4) 2014

146. 'యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్'ను ఎప్పుడు ప్రారంభించారు?
1) 1995 2) 1985 3) 2001 4) 2013

147. పెంటావాలెంట్ టీకాలో ఎన్ని సంక్రమణ వ్యాధులకు సంబంధించిన టీకాలు ఉంటాయి?
1) ఆరు 2) నాలుగు 3) మూడు 4) ఐదు

148. కిందివాటిలో విటమిన్ C దేనిలో అధికంగా లభిస్తుంది?
1) ఉసిరి 2) నిమ్మ 3) చింతపండు 4) బత్తాయి

149. ప్రైమరీ హెల్త్ సెంటర్ ఎంతమంది జనాభాకు ఆరోగ్య సేవలు అందిస్తుంది?
1) 20,000-30,000 2) 10,000-20,000
3) 5,000-10,000 4) 15,000-25,000

150. USHA అనే క్యాడర్ ఏ పథకంలో భాగంగా ఉన్నది?
1) NRHM 2) NUHM
3) IGNUY 4) NHM

సమాధానాలు

101-1	102-2	103-1	104-3	105-1	106-1
107-2	108-3	109-1	110-3	111-3	112-4
113-1	114-4	115-2	116-1	117-1	118-2
119-3	120-3	121-2	122-2	123-4	124-2
125-1	126-2	127-2	128-3	129-1	130-2
131-1	132-1	133-3	134-2	135-1	136-3
137-2	138-3	139-3	140-4	141-1	142-1
143-1	144-2	145-1	146-2	147-4	148-1
149-1	150-2.				

---

1. చంద్రయాన్-1 ప్రయోగాన్ని ఎప్పుడు నిర్వహించారు?
1) 2007 2) 2008 3) 2009 4) 2010

2. 4500- 5000 కిలోల బరువు ఉన్న ఉపగ్రహాలను సైతం ప్రయోగించగలిగే భారత అంతరిక్ష నౌక?
1) పీఎస్‌ఎల్వీ-XL 2) జీఎస్‌ఎల్వీ- మార్క్ I
3) జీఎస్‌ఎల్వీ- మార్క్ II 4) జీఎస్‌ఎల్వీ- మార్క్ III

3. సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రంలో పూర్తిస్థాయిలో ఎన్ని రాకెట్ లాంచింగ్ పాడ్‌లు ఉన్నాయి?
1) 1 2) 2 3) 3 4) 4

4. ఇప్పటి వరకు ఎన్ని జీఎస్‌ఎల్వీ ప్రయోగాలు నిర్వహించారు?
1) 7 2) 8 3) 9 4) 10

5. చుట్టూ స్ట్రాప్ -ఆన్ మోటార్లు లేని పీఎస్‌ఎల్వీ కోర్ అలోన్ రూపం లిఫ్ట్ - ఆఫ్ సమయంలో బరువు ఎంత?
1) 294 టన్నులు 2) 320 టన్నులు
3) 230 టన్నులు 4) 630 టన్నులు

6. ఇస్రో ప్రయోగించిన జపాన్ ఉపగ్రహం?
1) టెక్సర్ 2) అజైల్
3) యూనిబ్రైట్ 4) ప్రొయిటరస్

7. కింది వాటిలో ఇస్రో ఇప్పటి వరకు ఏ దేశ ఉపగ్రహాలను ప్రయోగించలేదు?
1) అల్జీరియా 2) లక్సెంబర్గ్
3) అర్జెంటీనా 4) నైజీరియా

8. ఇస్రో ఇనర్షియల్ సిస్టం యూనిట్ ఎక్కడ ఉన్నది?
1) బెంగళూరు 2) అహ్మదాబాద్
3) తిరువనంతపురం 4) ముంబై

9. అంగారక కక్ష్యలోకి విజయవంతంగా మంగళ్‌యాన్ చేరినట్లు మొదట గుర్తించినది?
1) ఇండియన్ డీప్ నెట్‌వర్క్
2) కాన్‌బెర్రా డీప్ స్పేస్ నెట్‌వర్క్
3) నాసా డీప్ స్పేస్ నెట్‌వర్క్
4) యురోపియన్ డీప్ స్పేస్ నెట్‌వర్క్

10. అంగారకుడిపై ప్రధానంగా ఏ వాయువును గుర్తిస్తే జీవ సంకేతాలకు సమాచారం లభించే అవకాశం ఉంటుంది?
1) అమ్మోనియా 2) మిథేన్
3) హైడ్రోజన్ 4) ఆక్సిజన్

11. చంద్రయాన్-1లో భాగంగా ఏ దేశానికి చెందిన పరికరం చంద్రుడిపై నీటి జాడలను గుర్తించింది?
1) భారత్ 2) అమెరికా
3) బెల్జియం 4) జర్మనీ

12. జీఎస్‌ఎల్వీ- మార్క్3 నౌక బరువు?
1) 294 టన్నులు 2) 409 టన్నులు
3) 630 టన్నులు 4) 750 టన్నులు

13. ఈశాన్య రాష్ర్టాల్లో అంతరిక్ష సేవలను విస్తరించే లక్ష్యంతో ఏర్పాటైన నార్త్ ఈస్టర్న్ స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ ఎక్కడ ఉన్నది?
1) యుమియం, మేఘాలయ 2) పాకియాంగ్, సిక్కిం
3) దిస్‌పూర్, అసోం 4) అగర్తల, త్రిపుర

14. క్రయోజనిక్ ఇంజిన్‌లో వినియోగించే ప్రొపెల్లెంట్?
1) ద్రవ ఆక్సిజన్ 2) డైమిథైల్ హైడ్రోజన్
3) ద్రవ హైడ్రోజన్ 4) పాలిబ్యూటాడైఈన్

జవాబులు: 1-2, 2-1, 3-4, 4-2, 5-3, 6-3, 7-4, 8-3, 9-3, 10-2, 11-2, 12-2, 13-3, 14-1


నిరంతర విద్యుత్‌తో సంతోషం..



రైతులకు ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ అందించడం చాలా సంతోషంగా ఉంది. గతంలో కరెంట్ కోసం బోరు బావుల దగ్గర రాత్రింబవళ్లు ఉండే వాళ్లం. ప్రభుత్వ నిర్ణయంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. నిరంతర విద్యుత్‌లో రైతులకు కష్టాలు ఉండావు.

- రామస్వామి, రైతు

ప్రభుత్వానికి రుణపడి ఉంటాం



ప్రభుత్వం రైతుల కష్టలను తెలుసుకోని వ్యవసాయనికి 24 గంటల విద్యుత్ అందిస్తుండటంలో రైతులు ప్రభుత్వనికి రుణపడి ఉంటారు. నిరంతర విద్యుత్‌లో రైతులకు కష్టలు ఉండావు. గతంలో కరెంట్ కొసం బోరు బావుల దగ్గర రాత్రింబవలు ఉండె వారం ప్రస్తుతం ప్రభుత్వర నిర్ణయంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. గతంలో రాత్రిపూట కరెంటు కోసం నానకష్టలు పడాం.

- కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, రైతు


24 గంటలు సరఫరా బాగుంది..



వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా బాగుంది. గతంలో రోజుకు నాలుగు, ఆరు గంటలు కూడా రాకపోయెది. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చాక విద్యుత్ సరఫరా మేరుగుపడింది. స్వరాష్ట్రం ఏర్పడ్డాక సౌరశక్తితో పాటు ప్రాజెక్టుల నుంచి విద్యుత్ ఉత్పత్తి పెరిగింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ సరఫరా సాధ్యపడుతుంది. రైతులు సైతం ఆటో స్టాటర్లు తొలగించుకుని ప్రభుత్వానికి సహకరించాలి.

- ఆంజనేయులు, వల్లభురావుపల్లి, మిడ్జిల్

కరంట్ చార్జీలు పెంచొద్దు..



ప్రభుత్వం ప్రకటించిన దానికంటే ఒక్కరోజు ముందుగానే వ్యవసాయానికి 24 గంటలు త్రీఫేస్ కరంట్ సరఫరా చేయడం అభినందనీయం.గతంలో ఎన్నడూ లేనంతగా నిరంతరం విద్యుత్ అడుగక ముందే ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వ పని తీరుకు నిదర్శనం. కరంట్ ఉత్పత్తి పెంచిన ప్రభుత్వం రైతులపై కరంట్ చార్జీలు పెంచకుండా చూడాలి. సీఎం కేసీఆర్ ఉన్నతాధికారులతో పాటు వ్యవసాయ పండితులు, మేధావులతోను చర్చించాలి. అప్పుడే సత్ఫలితాలు వస్తాయి.

- బీరయ్య, రైతు, వాడ్యాల, మిడ్జిల్

నిరంతర విద్యుత్ రైతులకు వరం..



పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రైతాంగ అభివృద్ధి కోసం టీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. రైతులకు రుణమాఫీ, పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తున్నది. ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసేందుకు కేంద్రాలను ఏర్పాటు చేయడం హర్షనీయం. 2018 నూతన సంవత్సరం నుంచి రైతాంగానికి 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందించడం వల్ల యాసంగిలో రైతాంగం పంట సాగుకోసం మొగ్గ చూపుతున్నారు. కరెంట్‌కు రైతులు పడిగాపులు పడాల్సిన అవసరం లేకుండా చర్యలు చేపట్టడం సంతోషకరం.

- వెంకటేష్ , రైతు, గుడెబల్లూర్

రాత్రి వేళ లో పడిగాపులు ఉండవు..



వ్యవసాయాన్ని నమ్ముకోని జీవనం కొనసాగిస్తున్న రైతుల పట్ల టీఆర్ఎస్ ప్ర భుత్వం పెద్దపీట వేస్తూ రైతాంగానికి 24 గంటల పాటు ఉచిత విద్యుత్‌ను అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి జనవరి 1వ తేదీ నుంచి ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయడం హర్షణీయం. రైతులు రాత్రి వేళలో కరెంట్ కోసం పడిగాపులు ఉండాల్సిన పనిలేదు. దర్జాగా రైతు వ్యవసాయాన్ని సాగు చేసుకునేందుకు అవకాశం ఏర్పడింది. సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు.

- శ్రీనివాస్‌రెడ్డి, రైతు, జౌళాపురం

24 గంటల విద్యుత్ ఇస్తున్నాం..



ఉమ్మడి జిల్లాలో వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా మొదలుపెట్టాం. గత నెల 29 నుంచి 30 వరకు ట్రయల్ రన్ నిర్వహించాం. సక్సెస్‌గా ఇచ్చాం. న్యూ ఇయర్ ప్రారంభం నుంచి (డిసెంబర్ 31 అర్ధ రాత్రి.. జనవరి 1వ తేదీ ప్రారంభం) వ్యవసాయానికి నిరంతర విద్యుత్ మొదలుపెట్టాం. ఇప్పటికే ప్రభుత్వం దానికోసం నిధులు ఇచ్చి, ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశాం. ఆదేశాల ప్రకారం రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేశాం. ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా కొత్త లైన్లు, కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశాం..

- రాముడు, ఎస్ఈ, మహబూబ్‌నగర్

అద్భుతం ఆవిష్కృతం..



- ప్రారంభమైన సాగుకు నిరంతర విద్యుత్
- తెలంగాణ ప్రభుత్వంలో రైతే రాజు
- న్యూఇయర్ తొలి సెకన్ నుంచి సాగుకు నిరంతర విద్యుత్
- కొత్త ఏడాదితో మొదలైన సరఫరా..
- ఇప్పటికే ట్రయల్ రన్ విజయవంతం
- జిల్లాలో 3,15,678 మంది రైతులు
- 89 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు
- రోజుకు 17 మిలియన్ యూనిట్ల వినియోగం
- 5 మిలియన్ యూనిట్ల అదనపు భారం
- భారం భరించేందుకు సర్కారు సిద్ధం
- హేళన చేసిన ప్రతిపక్షాల నోళ్లకు మూత
- మాట నిలబెట్టుకున్న సీఎం కేసీఆర్
- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతన్నలు

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ ప్రతినిధి : పాత ఏడాది అర్ధరాత్రి.. కొత్త ఏడాది తొలి క్షణం.. అద్భుత కార్యం ఆవిష్కృతమైంది. రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా మొదలైంది. సమయం.. తారీఖు.. నెల.. ఏడాది మారిన (00:00) సమయాన సాగుకు పరిధి లేకుండా విద్యుత్ సరఫరా ఆరంభమైంది. ఇప్పటికే గత నెలలో పలుమార్లు ట్రయల్ రన్ నిర్వహించిన విద్యుత్ అధికారులు.. ప్రభుత్వ ఆదేశాలతో కొత్త ఏడాది ప్రారంభం నుంచి 24 గంటల విద్యుత్ సాగుకు స్విచ్చాన్ చేశారు. దీనికి అవసరమయ్యే పనులను కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసి నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నారు. పాలమూరు జిల్లాలోని 89 వేల వ్యవసాయ విద్యుత్ పంపు సెట్లకు ఇక నుంచి రోజులో 24 గంటలపాటూ విద్యుత్ సరఫరా కానున్నది. ఇప్పటికే గృహావసరాలు, ఇతర విభాగాలకు కోతల్లేకుండా కరెంట్ ఇస్తున్నారు. నిన్నటి వరకు వ్యవసాయానికి 9 గంటల కరెంట్ సరఫరా చేయగా.. నేటి నుంచి నిరంతర విద్యుత్ సరఫరా మొదలైంది.

వెక్కిరించిన నోళ్లకు మూత

'' ఏముంది తెలంగాణ ప్రాంతంలో.. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే కనీసం కరెంట్ కూడా సక్రమంగా ఉండదు. కోతలతో అల్లాడుతారు..'' అంటూ ఆంధ్రా నేతలతో పాటు మన దగ్గరి ప్రతిపక్ష నేతలు హేళన చేశారు. విద్యుత్ కోతల్లేకుండా సరఫరా చేస్తే.. ఏదో త్యాగాలు చేస్తామంటూ ప్రస్తుత ప్రతిపక్ష నేతలు సవాల్ విసిరారు. హేళన చేస్తూ.. వెక్కిరించిన నోళ్లన్నీ ఇప్పుడు మూతబడ్డాయి. సీఎం కేసీఆర్ విద్యుత్ సరఫరాలో తీసుకుంటున్న నిర్ణయాలు విద్యుత్ సరఫరాలో ముందంజలో నిలిచేలా చేస్తున్నాయి. సీఎం కేసీఆర్ పాలనలో రైతులు రాజులవుతున్నారు. కేసీఆర్ సర్కారు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నది. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ఆచరణకెక్కింది. తెలంగాణ ఏర్పాటు తర్వాత కనీసం బుగ్గ కూడా వెలిగేందుకు కరెంట్ ఉండదంటూ ఎగతాళి చేసిన వారందరికీ చెంపదెబ్బ తగిలింది. ఇప్పటికే వ్యవసాయానికి 9 గంటలు, గృహోప అవసరాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్న ప్రభుత్వం.. రైతుల కోసం మరో చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది. గడువుకు ముందుగా ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించిన అధికారులు.. న్యూ ఇయర్ తొలి సెకన్ నుంచి సాగుకు నిరంతర సరఫరా ప్రారంభించారు.

కరెంట్ కష్టాలకు చెక్

2014కు ముందు.. కరెంట్ కష్టాలు అన్నీ.. ఇన్ని కావు. ప్రతి రైతు కరెంట్ కోసం రాత్రింబవళ్లు వ్యవసాయ బావుల వద్దే పడిగాపులు కాసేవాళ్లు.. వచ్చీపోయే కరెంట్ కోసం ఎదురుచూసి విద్యుత్ ప్రమాదాలు, మనస్థాపంతో తనువులు చాలించిన సంఘటనలు అనేకం. అంతేకాకుండా హెచ్చు తగ్గులతో వచ్చే కరెంట్‌తో మోటర్లు కాలిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోవడం సాధారణంగా జరిగాయి. ఈ కరెంట్ కష్టాలపై రైతులు ప్రతిసారి ఆందోళన బాట పట్టినా.. రైతులను పట్టించుకున్న ప్రభుత్వాలు లేవు. విడతల వారీగా.. ఫేజ్‌ల వారీగా విద్యుత్ సరఫరా చేసే రోజుల్లో ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని కరెంట్‌తో కర్షకులు అష్టకష్టాలు పడ్డారు. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. రైతులకు ముందుగా కరెంట్ కష్టాలు తీరాయి. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ సరఫరా మొదలైంది. ఉదయం మొత్తం కొంతకాలం 9 గంటలు నిరంతరాయంగా ఇచ్చినా.. ఆ తర్వాత రైతుల డిమాండ్ మేరకు ఉదయం నుంచి సాయంత్రం వరకు 6 గంటలు, రాత్రిపూట 3 గంటలు సరఫరా చేస్తున్నారు. వ్యవసాయ విద్యుత్‌తో పాటు గృహోపవసరాల విద్యుత్ సరఫరా మెరుగుపడింది. కనీసం ఐదు నిమిషాలు కూడా కోతల్లేకుండా సరఫరా అవుతున్నది.

ఇప్పుడు నిరంతర విద్యుత్..

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్టుగా.. 2018 జనవరి ఒకటో తారీఖు నుంచి వ్యవసాయానికి కూడా నిరంతర సరఫరా మొదలైంది. అర్ధరాత్రి దాటిన తర్వాత నిరంతర విద్యుత్‌ను ప్రారంభించారు. ఇక నుంచి రైతులే మోటర్లను బంద్ చేయాలే తప్పా.. విద్యుత్ లేక ఆగిపోవడం అనేది ఉండదు. దీంతో సీఎం కేసీఆర్ మరోసారి రైతు బాంధవుడిగా నిలిచారు.

భారం 17 మిలియన్ యూనిట్లు

జిల్లాలో మొత్తం అధికారిక లెక్కల ప్రకారం 3,15,678 మంది రైతులు ఉన్నారు. విద్యుత్ శాఖ అధికారుల లెక్కల ప్రకారం 89 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2.65 లక్షలు ఉన్నాయి. జిల్లాలోని పంపుసెట్లకు 9 గంటల చొప్పున ప్రతిరోజూ 13 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను వ్యవసాయానికి వినియోగిస్తున్నారు. నిరంతర విద్యుత్ సరఫరాతో రోజుకు 17 మిలియన్ యూనిట్లు వినియెగించాల్సి వస్తుంది. దీని ప్రకారం సాగుకు నిరంతర విద్యుత్ కోసం జిల్లాలో 5 మిలియన్ యూనిట్ల విద్యుత్ అదనపు భారం పడనున్నది. గతంలో నిర్వహించిన ట్రయల్ రన్‌లో ఈ విషయం తేలింది. ఆఖరుగా గతేడాది.. గత నెల 29 నుంచి 30 వరకు ట్రయల్ రన్ నిర్వహించారు. 24 గంటల విద్యుత్ సరఫరాకు అంతా ఒకే చెప్పారు.

సరఫరాకు కోట్లు ఖర్చు

వ్యవసాయానికి నిరంతర విద్యుత్ కోసం విద్యుత్ శాఖ ఏర్పాట్లు కూడా చేసింది. నిరంతరంగా అందించేందుకు కోట్లతో పనులు చేశారు. రూ.3.70 కోట్లతో 2 కొత్త 33/11కేవీ కొత్త సబ్‌స్టేషన్లను నిర్మించారు. అంతేకాకుండా రూ.31.97 కోట్లతో చేపట్టిన మరో 21 సబ్‌స్టేషన్ల పనులు పూర్తి కావడమే కాకుండా.. చార్జ్ చేస్తున్నారు. లైన్ల మరమ్మతులకు రూ.9.81 కోట్లను ఖర్చు చేశారు. 6 సబ్‌స్టేషన్లలో పీ.టీ.ఆర్ స్థాయి పెంచేందుకు రూ.3.74 కోట్లు, 21 ప్రాంతాల్లో రూ.15.42 కోట్లు వెచ్చించి 37 కేవీ లైన్లను సరి చేశారు. 9 పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని 5.0 మెగా వోల్ట్స్ యాంప్స్ (ఎంవీఏ) నుంచి 8.0 ఎంవీఏ స్థాయికి పెంచారు. దీనికి రూ.7 కోట్లు వెచ్చించారు. అదే విధంగా 3.15 ఎంవీఏ నుంచి 5.0 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను రూ.1 కోటితో ఏర్పాటు చేశారు. దీనికి అదనంగా పూర్తిస్థాయిలో వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా కోసం రూ.3.70 కోట్లతో రెండు చోట్ల 33/11 కేవీ సబ్‌స్టేషన్లు, రూ.90 లక్షలతో జిల్లాలోని మూడు ప్రాంతాలను కలుపుతూ 33 కేవీ లైన్లను వేశారు.

ఎరువులకూ.. ఆధార్



దుకాణంలో విక్రయానికి సిద్ధంగా ఉన్న ఎరువులు

- అక్రమాలకు చెక్..
- జనవరి 1 నుంచి పకడ్బందీగా..
- రైతులకు ఎరువులు అందితేనే రాయితీ..
- డీలర్ల ఇష్టారాజ్యానికి కళ్లెం..
- జిల్లాలో 166 దుకాణాలకు ఈ-పాస్ మిషన్లు..
- యాజమాన్యాలకు ప్రత్యేక శిక్షణ..
- రైతులకు అవగాహన

నర్వ : ఎరువుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు తెలంగాణ సర్కారు ఆధార్‌ను లింక్ చేస్తున్నది. ఈ నెల 25 నుంచి ఆన్‌లైన్ విక్రయ విధానాన్ని ప్రవేశపెట్టింది. రైతులు విచ్చలవిడిగా ఫర్టిలైజర్స్ వాడుతుండటంతో పర్యావరణానికి హాని కలుగుతున్నది. దీంతో పాటు డీలర్లు అధిక ధరలతో పాటు ఎరువులను ఇతర రంగాలకు మళ్లిస్తుండటంతో సబ్సిడీ సొమ్ము పక్కదారి పడుతోంది. దీన్ని ఆరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా 14 జిల్లాల్లో ఆన్‌లైన్ విధానం ప్రారంభించింది. తెలంగాణలో రంగారెడ్డి జిల్లాలో విజయవంతంగా అమలవుతుంది. మన జిల్లాలో జనవరి 1నుంచి రైతులు ఎరువులు కొనాలంటే తప్పనిసరిగా ఆధార్‌కార్డు నెంబర్‌ను వెంట తీసుకువేళ్లాల్సి ఉంటుంది. జిల్లాలో మొత్తం 166 ఎరువుల విక్రయ దుకాణాలు ఉండగా, వాటికి వ్యవసాయ శాఖ ఈ-పాస్ మిషన్లను ఇప్పటికే అందజేసింది. ఈ మిషన్లను వాడే విషయంలో డీలర్లకు ప్రత్యేక శిక్షణను ఇచ్చింది. ఆన్‌లైన్ విధానంపై వ్యవసాయ శాఖ అన్ని మండలాల వారీగా రైతులకు సదస్సులు ఏర్పాటు చేసి వారి సందేహాలను నివృత్తి చేస్తోంది. దీని వల్ల ఏ రైతు ఏ మేరకు ఎరువులు వినియోగిస్తున్నాడనేది సైతం స్పష్టంగా తెలుసుకోవడానికి వీలవుతుంది. అన్నదాతలు భూసార పరీక్షలు చేయించుకుని అవసరం మేరకే ఎరువులు వినియోగిస్తారనే ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

వ్యవసాయ శాఖలో అతిపెద్ద విప్లవం రానున్నది. ఇప్పటికే యాంత్రీకరణ సేద్యంలో పెనూ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. పంట పండించేందుకు రైతులు విచ్చల విడిగా రసాయనిక ఎరువులను వాడుతూ పర్యావరణానికి పెనుముప్పు తెస్తున్నది. ఎరువుల తయారీకి ప్రభుత్వం ఏటా వందల కోట్ల రూపాయలను సబ్సిడీ రూపంలో ఆయా కంపెనీలకు చెల్లిస్తున్నది. దీని ద్వారా కోట్లాది రూపాయల ప్రజాధనం దళారులపాలవుతున్నది. ఈ అడ్డగోలు వ్యవస్థను అరికట్టేందుకు ప్రభుత్వం నడుంబిగించింది. దేశంలో ప్రధాన వనరులైన వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రభుత్వం సరాఫరా చేసే ఎరువులను అటు రిటేల్, హోల్‌సేల్ డీలర్లు పక్కదారి పాట్టిస్తూ డిమాండ్ ఉన్నచోట ఎక్కువ ధరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. డీలర్లు మాత్రం రైతులకు కాకుండా వందలాది లారీల ఎరువులను ఇతర రంగాలకు మళ్లీస్తూ కోట్లది రూపాయలు గడిస్తున్నారు. ఈ అక్రమ దందాకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం పకడ్బందీ వ్యూహంతో ముందుకు సాగుతోంది. డిసెంబర్ 25 నుంచి ఎరువుల విక్రయ విధానాన్ని సమూలంగా మార్చింది. ఇప్పటికే దేశంలో 14 జిల్లాలో ప్రారంభించిన ఈ ఆన్‌లైన్ విధానం నేటి నుంచి నిరాటకంగా కొనసాగనున్నది. మన రాష్ట్రంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో విజయవంతంగా అమలవుతున్నది.

రైతులకు మేలు జరుగుతుంది



డీబీటీ విధానంతో ఎరువులు కొనుగోలు చేస్తే రైతులకు లాభం జరుగుతుంది. అన్ని ఎరువుల దుకాణాలకు పీవోఎస్ మిషన్లను సరాఫరా చేశాం. అన్ని మిషన్లలో సిగ్నల్ సమస్యలేని సిమ్ కార్డులను గాని, బ్రాడ్ బ్యాండ్ ఇంటర్‌నెట్‌ను వాడాలి.

- సుచరిత, జేడీఏ, మహబూబ్‌నగర్

న్యూ ఇయర్.. జోష్..

- జిల్లా అంతటా ఉప్పొంగిన కొత్త సంబురం
- శుభాకాంక్షలు, నినాదాలతో హోరెత్తిన వీధులు
- జిల్లా ప్రజలకు ప్రముఖుల శుభాకాంక్షలు
- మద్యపానంపై పోలీసుల నియంత్రణ



న్యూ ఇయర్ కేక్‌ల కొనుగోలు

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ ప్రతినిధి : కాలగమనంలో మరో ఏడాది గడిచింది. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత సరిగ్గా 00:00 సమయానికి జేజేలు పలుకుతూ కొత్త ఏడాదిని ఆహ్వానించారు. కొత్త సంవత్సరానికి అంకురార్పణ జరిగింది. కొత్త ఆశలు.. కొత్త కొత్త నిర్ణయాలతో నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టాం. ఇక జిల్లాలో కొత్త సం వత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. సంబురాలు అంబరాన్నంటాయి. నయా జోష్‌తో చిన్నా, పెద్దా తేడా లేకుండా కొత్త ఏడాదికి ఆహ్వానం పలికారు. జిల్లాలో ప్రతి ఊరిలో హ్యాపీ న్యూయర్ అంటూ వేడుకలు చేసుకున్నారు. వీధివీధిలో కేక్ కటింగ్, పటాకులు పేల్చి సంబురాలు చేసుకున్నారు. కనిపించిన ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు చెప్పారు. చిన్న చిన్న సంఘటనలు మినహా... ఈసారి న్యూ ఇయర్ వేడుకలు అంబరాన్నంటాయి. మద్యం తాగి వాహనాలు నడపకుండా పోలీసులు చేపట్టిన చర్యలు సత్ఫలితాలిచ్చాయి. మద్యం తాగి వాహనాల నడపడం నియంత్రించారు. దీంతో కొత్త సంవత్సరానికి ఘనంగా ఆహ్వానం పలికారు.

4 వేల ఏండ్ల చరిత్ర

కొత్త సంవత్సరానికి 4వేల ఏండ్ల చరిత్ర ఉంది. బాబిలోనియన్ల కాలం నుంచి కొత్త ఏడాది వేడుకలు జరుగుతున్నాయి. జనవరి 1ని కొత్త సంవత్సరానికి ప్రారంభంగా భావించడం జూ లియస్ సీజర్ కాలం నుంచి మొదలైందని చ రిత్ర చెబుతోంది. క్రీ.శ. 46వ సంవత్సరంలోనే సీజర్ లిఖితపూర్వకంగా క్యాలెండర్ తయారు చేయించినట్లు చరిత్రలో ఉంది. పూర్వం నుంచి రెండు క్యాలెండర్లు ప్రాచుర్యంలో ఉండేవి. ఒకటి సూర్యమాన... అంటే సోలార్ అని అర్థం. రెండోది చంద్ర మాన క్యాలెండర్. దీని ని లూనార్‌పేరుతో పిలుస్తారు. జూలియస్ సీజర్ తయారు చేయించిన మొదటి కాలమాన క్యాలెండర్ సోలార్. దీని ప్రకారమే జనవరి 1ని ఏడాది ప్రారంభం రోజుగా ఇప్పటికీ ఉత్సవాలు జరుగుతున్నాయి. తరువాత క్యాలెండర్ చరిత్రను పోప్-13వ గ్రెగరీ అనే మతబోధకుడు తిరగరాయించారు. గ్రెగరీ ఆదేశాల మేర కు అలోసియాస్ లిలియస్ అనే మేధావి అందరికీ ఆమోదయోగ్యంగా కొత్త క్యాలెండర్‌ను తయారు చేశారు. సీజర్ క్యాలెండర్‌కు సవరణలు చేసి 365 రోజులు, 12 నెలలు, 52 వా రాలుగా చేసి అదనంగా ఒక లీప్ ఇయర్‌గా రూపొందించిన క్యాలెండర్‌ను తయారు చేశా రు. గ్రెగరీ గౌరవార్థం ఈ క్యాలెండర్‌ను గ్రెగోరియన్ క్యాలెండర్‌గా నామకరణం చేశారు. దీని ప్రకారమే యావత్తు ప్రపంచం జనవరి 1న కొత్త ఏడాది ఉత్సవాలను జరుపుకుంటుంది.

పలు భాషల్లో ఇలా..

పలు భాషల్లో కొత్త సంవత్సర శుభాకాంక్షలను చెబుకుంటారు. తెలుగులో నూతన సం వత్సర శుభాకాంక్షలు, ఇంగ్లిష్‌లో హ్యాపీ న్యూ ఇయర్, ఎస్ నో విమ్ గోదోమ్, జర్మన్‌లో ప్రాసెట్ న్యూజార్, ఫ్రెంచ్‌లో బొన్నె అన్నె, డచ్‌లో గుల్లుక్కింగ్ న్యూజార్, చైనీస్‌లో యూషెన్ టాన్, హిందీలో నయాసాల్ ముబారక్, అరబ్బీలో కులామ ఉ.. అంటుమ్ సాలిమౌన్.... అంటూ కొత్త ఏడాది శుభాకాంక్షలు చెప్పుకుంటారు.

జిల్లాలో ఉప్పొంగిన సంబురం

జిల్లా కేంద్రంతో పాటు జిల్లా అంతటా కొత్త ఏడాది వేడుకలు జరిగాయి. పలు దేవాల యాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్ధరాత్రి నుంచి దేవాలయాల్లో పూజలు జరిగాయి. కొన్ని సందర్భాల్లో ఈ వేడుకలకు దూరంగా ఉండాలని పలువురు సూచించినా... యువతీ, యువకులు కొత్త ఏడాదికి హుషారుగా స్వాగతం పలికారు. ప్రధాన వీధుల్లో పటాకుల మోతలు మోగాయి. జిల్లాలోని కొ న్నిచోట్ల దుకాణాలు, ఇండ్లను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకారం చేశారు.

కొత్త సంవ్సరానికి ఆహ్వానం పలుకుతూ కేక్‌లను కట్ చేశారు. అర్ధరాత్రి వరకు బేకరీలు, కేక్ దుకాణాలు కిక్కిరిశాయి. అర్ధరాత్రి నుంచే ఇండ్ల ముందు రంగు రంగుల ముగ్గులను వేశారు. జిల్లా వ్యాప్తంగా కొత్త ఏడాది వేడుకలు ఘనంగా సాగాయి. కొన్నిచోట్ల గ్రూపులుగా... కుటుంబాలుగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మ్యూజిక్ షోలు నిర్వహించారు. ఆట పాటలతో హుషారెత్తించారు.

మద్యం ప్రియులకు పోలీసుల బ్రేక్

ఏది ఏమైనప్పటికీ... తెలంగాణ పోలీసులు ఈసారి కొత్త ఏడాది వేడుకలపై గట్టి నిఘా పెట్టారు. కొత్త ఏడాదిలో ఎలాంటి ఇ బ్బందులు, ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకున్నారు. మద్యం తాగి వాహ నాలు నడిపేవారిపై కొరఢా ఝులిపించారు. నగరంతో పాటు మండలాల్లో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. అర్ధరాత్రి వరకు మద్యం దుకాణాలు, బార్లు తెరిచినా.. అక్కడకు వెళ్లేందుకు కూడా ఇబ్బందులు పడ్డారు. దీంతో కొత్త ఏడాది వేడుకలు సాఫీగా సాగాయి.

ప్రముఖుల శుభాకాంక్షలు

జిల్లా ప్రజలకు ప్రముఖులు శుభాకాంక్షలు చెప్పారు. ఈ ఏడాది అన్ని రంగాల వారికి అ న్ని విధాలుగా అభివృద్ధిలో ఉండాలని, జిల్లా అభివృద్ధి చెందాలంటూ ఆకాంక్షించారు. మంత్రి లక్ష్మారెడ్డి, ఎంపీ జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌గౌడ్, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, రాంమోహన్‌రెడ్డి, రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రోనాల్డ్ రోస్, ఎస్పీ అనురాధా, జేసీ శివకుమార్ నాయుడు, డీఆర్వో వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో కొమురయ్య, ఆర్డీవో లక్ష్మీనారాయణ, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు శివ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఇంతియాజ్ ఇసాక్, మున్సిపల్ చైర్‌పర్సన్ రాధా అమర్, నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ అనసూయతో పాటు నేతలు, జిల్లా అధికారులు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



న్యూఇయర్ కేక్‌ల కోసం..



బొకేలు సిద్ధం చేసిన దృశ్యం

కలం-గళం

కొత్త సంవత్సరానికి స్వాగతం..

వచ్చిందోయ్ వచ్చింది.. నూతన సంవత్సరం
అదే దేదీప్య మానమైన కాంతివత్సరం
కొత్త పెళ్లికూతురిలా..
ముస్తాబై రాజహంసలా..
ఎగురుతూ మున ముంగిట వాలింది
గతాన్ని మరపింపచేస్తూ..
కొంగొత్త ఆశలను చిగురంపచేయడానికి
మన కలలను పండించడానికి
విచ్చేసిన నూతన సంవత్సరానికి
స్వాగతం అఖండ స్వాగతం
కాలానికి గమ్యం లేదు..
గమ్యమైనది కాలం కాదు
వెర్రి వేషాలతో.. వెకిలి చేష్టలతో,
విందులతో పొందులతో
వికృతపు నాట్యాలతో చిందులేయడం
కాదోయ్ నూతన సంవత్సరమంటే..!
షాంపైన్ స్నానాలతో, మద్యం మత్తులో చిత్తై
కట్టుబాట్లని, కాలాన్ని కాలదన్నడం కాదోయ్
నూతన సంవత్సరమంటే !
వినయంతో విద్యను సాధించినప్పుడు
సుగుణంతో రూపాన్ని ధరించినప్పుడు
ఆర్జించిన ధనం సద్వినియోగం అయినపుడు
శౌర్యమనే ఆయుధంతో
అవినీతిని తుడిచినపుడు
ఆకలిని తీర్చే సమాజం అవతరించినపుడు
పరోపకారంతో జీవితాలను నిలబెట్టాలనే
లక్ష్యాలను సాధించి చూపించనపుడు
పొందే ఆనంద సమయమేనోయ్
నూతన సంవత్సరమంటే
మంచి పనులకు శ్రీకారం,
సత్ఫలితాలకు సాకారం
విశాల దృక్పథంతో సామాజిక సేవలతో
మన జీవితాలను సార్థకం చేసుకొని
భవిష్య వేదికనే ఈ నూతన సంవత్సరం
ఈ కొత్త సంవత్సరం, జగమంతా సంబరం,
కలిసి ఉందాం, మనమందరం
అదే 2018 సంవత్సరపు ప్రపంచపు పండుగ
మనం వెలగాలి నూరేళ్లు నిండుగ



- వీణా రవికుమార్, తెలుగు ఉపన్యాసకులు, సాన్వి జూనియర్ కళాశాల, సెల్ : 9160354300


నిరంతర విద్యుత్‌తో సంతోషం..



రైతులకు ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ అందించడం చాలా సంతోషంగా ఉంది. గతంలో కరెంట్ కోసం బోరు బావుల దగ్గర రాత్రింబవళ్లు ఉండే వాళ్లం. ప్రభుత్వ నిర్ణయంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. నిరంతర విద్యుత్‌లో రైతులకు కష్టాలు ఉండావు.

- రామస్వామి, రైతు

ప్రభుత్వానికి రుణపడి ఉంటాం



ప్రభుత్వం రైతుల కష్టలను తెలుసుకోని వ్యవసాయనికి 24 గంటల విద్యుత్ అందిస్తుండటంలో రైతులు ప్రభుత్వనికి రుణపడి ఉంటారు. నిరంతర విద్యుత్‌లో రైతులకు కష్టలు ఉండావు. గతంలో కరెంట్ కొసం బోరు బావుల దగ్గర రాత్రింబవలు ఉండె వారం ప్రస్తుతం ప్రభుత్వర నిర్ణయంతో రైతులకు ఎంతో మేలు జరుగుతుంది. గతంలో రాత్రిపూట కరెంటు కోసం నానకష్టలు పడాం.

- కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, రైతు


24 గంటలు సరఫరా బాగుంది..



వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా బాగుంది. గతంలో రోజుకు నాలుగు, ఆరు గంటలు కూడా రాకపోయెది. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చాక విద్యుత్ సరఫరా మేరుగుపడింది. స్వరాష్ట్రం ఏర్పడ్డాక సౌరశక్తితో పాటు ప్రాజెక్టుల నుంచి విద్యుత్ ఉత్పత్తి పెరిగింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో వ్యవసాయానికి 24 గంటలు విద్యుత్ సరఫరా సాధ్యపడుతుంది. రైతులు సైతం ఆటో స్టాటర్లు తొలగించుకుని ప్రభుత్వానికి సహకరించాలి.

- ఆంజనేయులు, వల్లభురావుపల్లి, మిడ్జిల్

కరంట్ చార్జీలు పెంచొద్దు..



ప్రభుత్వం ప్రకటించిన దానికంటే ఒక్కరోజు ముందుగానే వ్యవసాయానికి 24 గంటలు త్రీఫేస్ కరంట్ సరఫరా చేయడం అభినందనీయం.గతంలో ఎన్నడూ లేనంతగా నిరంతరం విద్యుత్ అడుగక ముందే ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వ పని తీరుకు నిదర్శనం. కరంట్ ఉత్పత్తి పెంచిన ప్రభుత్వం రైతులపై కరంట్ చార్జీలు పెంచకుండా చూడాలి. సీఎం కేసీఆర్ ఉన్నతాధికారులతో పాటు వ్యవసాయ పండితులు, మేధావులతోను చర్చించాలి. అప్పుడే సత్ఫలితాలు వస్తాయి.

- బీరయ్య, రైతు, వాడ్యాల, మిడ్జిల్

నిరంతర విద్యుత్ రైతులకు వరం..



పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో రైతాంగ అభివృద్ధి కోసం టీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది. రైతులకు రుణమాఫి, పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తున్నది. ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసేందుకు కేంద్రాలను ఏర్పాటు చేయడం హర్షనీయం. 2018 నూతన సంవత్సరం నుంచి రైతాంగానికి 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందించడం వల్ల యాసంగిలో రైతాంగం పంట సాగుకోసం మొగ్గ చూపుతున్నారు. కరెంట్‌కు రైతులు పడిగాపులు పడాల్సిన అవసరం లేకుండా చర్యలు చేపట్టడం సంతోషకరం.

- వెంకటేష్ , రైతు, గుడెబల్లూర్

రాత్రి వేళ లో పడిగాపులు ఉండవు..



వ్యవసాయాన్ని నమ్ముకోని జీవనం కొనసాగిస్తున్న రైతుల పట్ల టీఆర్‌ఎస్ ప్ర భుత్వం పెద్దపీట వేస్తూ రైతాంగానికి 24 గంటల పాటు ఉచిత విద్యుత్‌ను అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసి జనవరి 1వ తేదీ నుంచి ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయడం హర్షణీయం. రైతులు రాత్రి వేళలో కరెంట్ కోసం పడిగాపులు ఉండాల్సిన పనిలేదు. దర్జాగా రైతు వ్యవసాయాన్ని సాగు చేసుకునేందుకు అవకాశం ఏర్పడింది. సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు.

- శ్రీనివాస్‌రెడ్డి, రైతు, జౌళాపురం

24 గంటల విద్యుత్ ఇస్తున్నాం..



ఉమ్మడి జిల్లాలో వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా మొదలుపెట్టాం. గత నెల 29 నుంచి 30 వరకు ట్రయల్ రన్ నిర్వహించాం. సక్సెస్‌గా ఇచ్చాం. న్యూ ఇయర్ ప్రారంభం నుంచి (డిసెంబర్ 31 అర్ధ రాత్రి.. జనవరి 1వ తేదీ ప్రారంభం) వ్యవసాయానికి నిరంతర విద్యుత్ మొదలుపెట్టాం. ఇప్పటికే ప్రభుత్వం దానికోసం నిధులు ఇచ్చి, ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశాం. ఆదేశాల ప్రకారం రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు ఏర్పాట్లు చేశాం. ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా కొత్త లైన్లు, కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశాం..

- రాముడు, ఎస్‌ఈ, మహబూబ్‌నగర్

అద్భుతం ఆవిష్కృతం..



- ప్రారంభమైన సాగుకు నిరంతర విద్యుత్
- తెలంగాణ ప్రభుత్వంలో రైతే రాజు
- న్యూఇయర్ తొలి సెకన్ నుంచి సాగుకు నిరంతర విద్యుత్
- కొత్త ఏడాదితో మొదలైన సరఫరా..
- ఇప్పటికే ట్రయల్ రన్ విజయవంతం
- జిల్లాలో 3,15,678 మంది రైతులు
- 89 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు
- రోజుకు 17 మిలియన్ యూనిట్ల వినియోగం
- 5 మిలియన్ యూనిట్ల అదనపు భారం
- భారం భరించేందుకు సర్కారు సిద్ధం
- హేళన చేసిన ప్రతిపక్షాల నోళ్లకు మూత
- మాట నిలబెట్టుకున్న సీఎం కేసీఆర్
- ఆనందం వ్యక్తం చేస్తున్న రైతన్నలు

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ ప్రతినిధి : పాత ఏడాది అర్ధరాత్రి.. కొత్త ఏడాది తొలి క్షణం.. అద్భుత కార్యం ఆవిష్కృతమైంది. రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా మొదలైంది. సమయం.. తారీఖు.. నెల.. ఏడాది మారిన (00:00) సమయాన సాగుకు పరిధి లేకుండా విద్యుత్ సరఫరా ఆరంభమైంది. ఇప్పటికే గత నెలలో పలుమార్లు ట్రయల్ రన్ నిర్వహించిన విద్యుత్ అధికారులు.. ప్రభుత్వ ఆదేశాలతో కొత్త ఏడాది ప్రారంభం నుంచి 24 గంటల విద్యుత్ సాగుకు స్విచ్చాన్ చేశారు. దీనికి అవసరమయ్యే పనులను కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసి నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నారు. పాలమూరు జిల్లాలోని 89 వేల వ్యవసాయ విద్యుత్ పంపు సెట్లకు ఇక నుంచి రోజులో 24 గంటలపాటూ విద్యుత్ సరఫరా కానున్నది. ఇప్పటికే గృహావసరాలు, ఇతర విభాగాలకు కోతల్లేకుండా కరెంట్ ఇస్తున్నారు. నిన్నటి వరకు వ్యవసాయానికి 9 గంటల కరెంట్ సరఫరా చేయగా.. నేటి నుంచి నిరంతర విద్యుత్ సరఫరా మొదలైంది.

వెక్కిరించిన నోళ్లకు మూత

'' ఏముంది తెలంగాణ ప్రాంతంలో.. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే కనీసం కరెంట్ కూడా సక్రమంగా ఉండదు. కోతలతో అల్లాడుతారు..'' అంటూ ఆంధ్రా నేతలతో పాటు మన దగ్గరి ప్రతిపక్ష నేతలు హేళన చేశారు. విద్యుత్ కోతల్లేకుండా సరఫరా చేస్తే.. ఏదో త్యాగాలు చేస్తామంటూ ప్రస్తుత ప్రతిపక్ష నేతలు సవాల్ విసిరారు. హేళన చేస్తూ.. వెక్కిరించిన నోళ్లన్నీ ఇప్పుడు మూతబడ్డాయి. సీఎం కేసీఆర్ విద్యుత్ సరఫరాలో తీసుకుంటున్న నిర్ణయాలు విద్యుత్ సరఫరాలో ముందంజలో నిలిచేలా చేస్తున్నాయి. సీఎం కేసీఆర్ పాలనలో రైతులు రాజులవుతున్నారు. కేసీఆర్ సర్కారు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నది. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ఆచరణకెక్కింది. తెలంగాణ ఏర్పాటు తర్వాత కనీసం బుగ్గ కూడా వెలిగేందుకు కరెంట్ ఉండదంటూ ఎగతాళి చేసిన వారందరికీ చెంపదెబ్బ తగిలింది. ఇప్పటికే వ్యవసాయానికి 9 గంటలు, గృహోప అవసరాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్న ప్రభుత్వం.. రైతుల కోసం మరో చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది. గడువుకు ముందుగా ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించిన అధికారులు.. న్యూ ఇయర్ తొలి సెకన్ నుంచి సాగుకు నిరంతర సరఫరా ప్రారంభించారు.

కరెంట్ కష్టాలకు చెక్

2014కు ముందు.. కరెంట్ కష్టాలు అన్నీ.. ఇన్ని కావు. ప్రతి రైతు కరెంట్ కోసం రాత్రింబవళ్లు వ్యవసాయ బావుల వద్దే పడిగాపులు కాసేవాళ్లు.. వచ్చిపోయే కరెంట్ కోసం ఎదురుచూసి విద్యుత్ ప్రమాదాలు, మనస్థాపంతో తనువులు చాలించిన సంఘటనలు అనేకం. అంతేకాకుండా హెచ్చు తగ్గులతో వచ్చే కరెంట్‌తో మోటర్లు కాలిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోవడం సాధారణంగా జరిగాయి. ఈ కరెంట్ కష్టాలపై రైతులు ప్రతిసారి ఆందోళన బాట పట్టినా.. రైతులను పట్టించుకున్న ప్రభుత్వాలు లేవు. విడతల వారీగా.. ఫేజ్‌ల వారీగా విద్యుత్ సరఫరా చేసే రోజుల్లో ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని కరెంట్‌తో కర్షకులు అష్టకష్టాలు పడ్డారు. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. రైతులకు ముందుగా కరెంట్ కష్టాలు తీరాయి. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ సరఫరా మొదలైంది. ఉదయం మొత్తం కొంతకాలం 9 గంటలు నిరంతరాయంగా ఇచ్చినా.. ఆ తర్వాత రైతుల డిమాండ్ మేరకు ఉదయం నుంచి సాయంత్రం వరకు 6 గంటలు, రాత్రిపూట 3 గంటలు సరఫరా చేస్తున్నారు. వ్యవసాయ విద్యుత్‌తో పాటు గృహోపవసరాల విద్యుత్ సరఫరా మెరుగుపడింది. కనీసం ఐదు నిమిషాలు కూడా కోతల్లేకుండా సరఫరా అవుతున్నది.

ఇప్పడు నిరంతర విద్యుత్..

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్టుగా.. 2018 జనవరి ఒకటో తారీఖు నుంచి వ్యవసాయానికి కూడా నిరంతర సరఫరా మొదలైంది. అర్ధరాత్రి దాటిన తర్వాత నిరంతర విద్యుత్‌ను ప్రారంభించారు. ఇక నుంచి రైతులే మోటర్లను బంద్ చేయాలే తప్పా.. విద్యుత్ లేక ఆగిపోవడం అనేది ఉండదు. దీంతో సీఎం కేసీఆర్ మరోసారి రైతు బాంధవుడిగా నిలిచారు.

భారం 17 మిలియన్ యూనిట్లు

జిల్లాలో మొత్తం అధికారిక లెక్కల ప్రకారం 3,15,678 మంది రైతులు ఉన్నారు. విద్యుత్ శాఖ అధికారుల లెక్కల ప్రకారం 89 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2.65 లక్షలు ఉన్నాయి. జిల్లాలోని పంపుసెట్లకు 9 గంటల చొప్పున ప్రతిరోజూ 13 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను వ్యవసాయానికి వినియోగిస్తున్నారు. నిరంతర విద్యుత్ సరఫరాతో రోజుకు 17 మిలియన్ యూనిట్లు వినియెగించాల్సి వస్తుంది. దీని ప్రకారం సాగుకు నిరంతర విద్యుత్ కోసం జిల్లాలో 5 మిలియన్ యూనిట్ల విద్యుత్ అదనపు భారం పడనున్నది. గతంలో నిర్వహించిన ట్రయల్ రన్‌లో ఈ విషయం తేలింది. ఆఖరుగా గతేడాది.. గత నెల 29 నుంచి 30 వరకు ట్రయల్ రన్ నిర్వహించారు. 24 గంటల విద్యుత్ సరఫరాకు అంతా ఒకే చెప్పారు.

సరఫరాకు కోట్లు ఖర్చు

వ్యవసాయానికి నిరంతర విద్యుత్ కోసం విద్యుత్ శాఖ ఏర్పాట్లు కూడా చేసింది. నిరంతరంగా అందించేందుకు కోట్లతో పనులు చేశారు. రూ.3.70 కోట్లతో 2 కొత్త 33/11కేవీ కొత్త సబ్‌స్టేషన్లను నిర్మించారు. అంతేకాకుండా రూ.31.97 కోట్లతో చేపట్టిన మరో 21 సబ్‌స్టేషన్ల పనులు పూర్తి కావడమే కాకుండా.. చార్జ్ చేస్తున్నారు. లైన్ల మరమ్మతులకు రూ.9.81 కోట్లను ఖర్చు చేశారు. 6 సబ్‌స్టేషన్లలో పీ.టీ.ఆర్ స్థాయి పెంచేందుకు రూ.3.74 కోట్లు, 21 ప్రాంతాల్లో రూ.15.42 కోట్లు వెచ్చించి 37 కేవీ లైన్లను సరి చేశారు. 9 పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని 5.0 మెగా వోల్ట్స్ యాంప్స్ (ఎంవీఏ) నుంచి 8.0 ఎంవీఏ స్థాయికి పెంచారు. దీనికి రూ.7 కోట్లు వెచ్చించారు. అదే విధంగా 3.15 ఎంవీఏ నుంచి 5.0 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్లను రూ.1 కోటితో ఏర్పాటు చేశారు. దీనికి అదనంగా పూర్తిస్థాయిలో వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా కోసం రూ.3.70 కోట్లతో రెండు చోట్ల 33/11 కేవీ సబ్‌స్టేషన్లు, రూ.90 లక్షలతో జిల్లాలోని మూడు ప్రాంతాలను కలుపుతూ 33 కేవీ లైన్లను వేశారు.

ఎరువులకూ.. ఆధార్



దుకాణంలో విక్రయానికి సిద్ధంగా ఉన్న ఎరువులు

- అక్రమాలకు చెక్..
- జనవరి 1 నుంచి పకడ్బందీగా..
- రైతులకు ఎరువులు అందితేనే రాయితీ..
- డీలర్ల ఇష్టారాజ్యానికి కళ్లెం..
- జిల్లాలో 166 దుకాణాలకు ఈ-పాస్ మిషన్లు..
- యాజమాన్యాలకు ప్రత్యేక శిక్షణ..
- రైతులకు అవగాహన

నర్వ : ఎరువుల పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు తెలంగాణ సర్కారు ఆధార్‌ను లింక్ చేస్తున్నది. ఈ నెల 25 నుంచి ఆన్‌లైన్ విక్రయ విధానాన్ని ప్రవేశపెట్టింది. రైతులు విచ్చలవిడిగా ఫర్టిలైజర్స్ వాడుతుండటంతో పర్యావరణానికి హాని కలుగుతున్నది. దీంతో పాటు డీలర్లు అధిక ధరలతో పాటు ఎరువులను ఇతర రంగాలకు మళ్లిస్తుండటంతో సబ్సిడీ సొమ్ము పక్కదారి పడుతోంది. దీన్ని అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా 14 జిల్లాల్లో ఆన్‌లైన్ విధానం ప్రారంభించింది. తెలంగాణలో రంగారెడ్డి జిల్లాలో విజయవంతంగా అమలవుతుంది. మన జిల్లాలో జనవరి 1నుంచి రైతులు ఎరువులు కొనాలంటే తప్పనిసరిగా ఆధార్‌కార్డు నెంబర్‌ను వెంట తీసుకువేళ్లాల్సి ఉంటుంది. జిల్లాలో మొత్తం 166 ఎరువుల విక్రయ దుకాణాలు ఉండగా, వాటికి వ్యవసాయ శాఖ ఈ-పాస్ మిషన్లను ఇప్పటికే అందజేసింది. ఈ మిషన్లను వాడే విషయంలో డీలర్లకు ప్రత్యేక శిక్షణను ఇచ్చింది. ఆన్‌లైన్ విధానంపై వ్యవసాయ శాఖ అన్ని మండలాల వారీగా రైతులకు సదస్సులు ఏర్పాటు చేసి వారి సందేహాలను నివృత్తి చేస్తోంది. దీని వల్ల ఏ రైతు ఏ మేరకు ఎరువులు వినియోగిస్తున్నాడనేది సైతం స్పష్టంగా తెలుసుకోవడానికి వీలవుతుంది. అన్నదాతలు భూసార పరీక్షలు చేయించుకుని అవసరం మేరకే ఎరువులు వినియోగిస్తారనే ఈ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

వ్యవసాయ శాఖలో అతిపెద్ద విప్లవం రానున్నది. ఇప్పటికే యాంత్రీకరణ సేద్యంలో పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయి. పంట పండించేందుకు రైతులు విచ్చల విడిగా రసాయనిక ఎరువులను వాడుతూ పర్యావరణానికి పెనుముప్పు తెస్తున్నది. ఎరువుల తయారీకి ప్రభుత్వం ఏటా వందల కోట్ల రూపాయలను సబ్సిడీ రూపంలో ఆయా కంపెనీలకు చెల్లిస్తున్నది. దీని ద్వారా కోట్లాది రూపాయల ప్రజాధనం దళారులపాలవుతున్నది. ఈ అడ్డగోలు వ్యవస్థను అరికట్టేందుకు ప్రభుత్వం నడుంబిగించింది. దేశంలో ప్రధాన వనరులైన వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రభుత్వం సరాఫరా చేసే ఎరువులను అటు రిటేల్, హోల్‌సేల్ డీలర్లు పక్కదారి పాట్టిస్తూ డిమాండ్ ఉన్నచోట ఎక్కువ ధరకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. డీలర్లు మాత్రం రైతులకు కాకుండా వందలాది లారీల ఎరువులను ఇతర రంగాలకు మళ్లీస్తూ కోట్లది రూపాయలు గడిస్తున్నారు. ఈ అక్రమ దందాకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం పకడ్బందీ వ్యూహంతో ముందుకు సాగుతోంది. డిసెంబర్ 25 నుంచి ఎరువుల విక్రయ విధానాన్ని సమూలంగా మార్చింది. ఇప్పటికే దేశంలో 14 జిల్లాలో ప్రారంభించిన ఈ ఆన్‌లైన్ విధానం నేటి నుంచి నిరాటకంగా కొనసాగనున్నది. మన రాష్ట్రంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో విజయవంతంగా అమలవుతున్నది.

రైతులకు మేలు జరుగుతుంది



డీబీటీ విధానంతో ఎరువులు కొనుగోలు చేస్తే రైతులకు లాభం జరుగుతుంది. అన్ని ఎరువుల దుకాణాలకు పీవోఎస్ మిషన్లను సరాఫరా చేశాం. అన్ని మిషన్లలో సిగ్నల్ సమస్యలేని సిమ్ కార్డులను గాని, బ్రాడ్ బ్యాండ్ ఇంటర్‌నెట్‌ను వాడాలి.

- సుచరిత, జేడీఏ, మహబూబ్‌నగర్

న్యూ ఇయర్.. జోష్..

- జిల్లా అంతటా ఉప్పొంగిన కొత్త సంబురం
- శుభాకాంక్షలు, నినాదాలతో హోరెత్తిన వీధులు
- జిల్లా ప్రజలకు ప్రముఖుల శుభాకాంక్షలు
- మద్యపానంపై పోలీసుల నియంత్రణ



న్యూ ఇయర్ కేక్‌ల కొనుగోలు

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ ప్రతినిధి : కాలగమనంలో మరో ఏడాది గడిచింది. ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత సరిగ్గా 00:00 సమయానికి జేజేలు పలుకుతూ కొత్త ఏడాదిని ఆహ్వానించారు. కొత్త సంవత్సరానికి అంకురార్పణ జరిగింది. కొత్త ఆశలు.. కొత్త కొత్త నిర్ణయాలతో నూతన సంవత్సరంలోకి అడుగు పెట్టాం. ఇక జిల్లాలో కొత్త సం వత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. సంబురాలు అంబరాన్నంటాయి. నయా జోష్‌తో చిన్నా, పెద్దా తేడా లేకుండా కొత్త ఏడాదికి ఆహ్వానం పలికారు. జిల్లాలో ప్రతి ఊరిలో హ్యాపీ న్యూయర్ అంటూ వేడుకలు చేసుకున్నారు. వీధివీధిలో కేక్ కటింగ్, పటాకులు పేల్చి సంబురాలు చేసుకున్నారు. కనిపించిన ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు చెప్పారు. చిన్న చిన్న సంఘటనలు మినహా... ఈసారి న్యూ ఇయర్ వేడుకలు అంబరాన్నంటాయి. మద్యం తాగి వాహనాలు నడపకుండా పోలీసులు చేపట్టిన చర్యలు సత్ఫలితాలిచ్చాయి. మద్యం తాగి వాహనాల నడపడం నియంత్రించారు. దీంతో కొత్త సంవత్సరానికి ఘనంగా ఆహ్వానం పలికారు.

4 వేల ఏండ్ల చరిత్ర

కొత్త సంవత్సరానికి 4వేల ఏండ్ల చరిత్ర ఉంది. బాబిలోనియన్ల కాలం నుంచి కొత్త ఏడాది వేడుకలు జరుగుతున్నాయి. జనవరి 1ని కొత్త సంవత్సరానికి ప్రారంభంగా భావించడం జూ లియస్ సీజర్ కాలం నుంచి మొదలైందని చ రిత్ర చెబుతోంది. క్రీ.శ. 46వ సంవత్సరంలోనే సీజర్ లిఖితపూర్వకంగా క్యాలెండర్ తయారు చేయించినట్లు చరిత్రలో ఉంది. పూర్వం నుంచి రెండు క్యాలెండర్లు ప్రాచుర్యంలో ఉండేవి. ఒకటి సూర్యమాన... అంటే సోలార్ అని అర్థం. రెండోది చంద్ర మాన క్యాలెండర్. దీని ని లూనార్‌పేరుతో పిలుస్తారు. జూలియస్ సీజర్ తయారు చేయించిన మొదటి కాలమాన క్యాలెండర్ సోలార్. దీని ప్రకారమే జనవరి 1ని ఏడాది ప్రారంభం రోజుగా ఇప్పటికీ ఉత్సవాలు జరుగుతున్నాయి. తరువాత క్యాలెండర్ చరిత్రను పోప్-13వ గ్రేగరీ అనే మతబోధకుడు తిరగరాయించారు. గ్రేగరీ ఆదేశాల మేర కు అలోసియాస్ లిలియస్ అనే మేధావి అందరికీ ఆమోదయోగ్యంగా కొత్త క్యాలెండర్‌ను తయారు చేశారు. సీజర్ క్యాలెండర్‌కు సవరణలు చేసి 365 రోజులు, 12 నెలలు, 52 వా రాలుగా చేసి అదనంగా ఒక లీప్ ఇయర్‌గా రూపొందించిన క్యాలెండర్‌ను తయారు చేశా రు. గ్రెగరీ గౌరవార్థం ఈ క్యాలెండర్‌ను గ్రెగోరియన్ క్యాలెండర్‌గా నామకరణం చేశారు. దీని ప్రకారమే యావత్తు ప్రపంచం జనవరి 1న కొత్త ఏడాది ఉత్సవాలను జరుపుకుంటుంది.

పలు భాషల్లో ఇలా..

పలు భాషల్లో కొత్త సంవత్సర శుభాకాంక్షలను చెబుకుంటారు. తెలుగులో నూతన సం వత్సర శుభాకాంక్షలు, ఇంగ్లిష్‌లో హ్యాపీ న్యూ ఇయర్, ఎస్ నో విమ్ గోదోమ్, జర్మన్‌లో ప్రొసెట్ న్యూజార్, ఫ్రెంచ్‌లో బొన్నే అన్నె, డచ్‌లో గుల్లుక్కింగ్ న్యూజార్, చైనీస్‌లో యూషెన్ టాన్, హిందీలో నయాసాల్ ముబారక్, అరబ్బీలో కులామ ఉ.. అంటుమ్ సాలిమాన్.... అంటూ కొత్త ఏడాది శుభాకాంక్షలు చెప్పుకుంటారు.

జిల్లాలో ఉప్పొంగిన సంబురం

జిల్లా కేంద్రంతో పాటు జిల్లా అంతటా కొత్త ఏడాది వేడుకలు జరిగాయి. పలు దేవాల యాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్ధరాత్రి నుంచి దేవాలయాల్లో పూజలు జరిగాయి. కొన్ని సందర్భాల్లో ఈ వేడుకలకు దూరంగా ఉండాలని పలువురు సూచించినా... యువతీ, యువకులు కొత్త ఏడాదికి హుషారుగా స్వాగతం పలికారు. ప్రధాన వీధుల్లో పటాకుల మోతలు మోగాయి. జిల్లాలోని కొ న్నిచోట్ల దుకాణాలు, ఇండ్లను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకారం చేశారు.

కొత్త సంవ్సరానికి ఆహ్వానం పలుకుతూ కేక్‌లను కట్ చేశారు. అర్ధరాత్రి వరకు బేకరీలు, కేక్ దుకాణాలు కిక్కిరిశాయి. అర్ధరాత్రి నుంచే ఇండ్ల ముందు రంగు రంగుల ముగ్గులను వేశారు. జిల్లా వ్యాప్తంగా కొత్త ఏడాది వేడుకలు ఘనంగా సాగాయి. కొన్నిచోట్ల గ్రూపులుగా... కుటుంబాలుగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మ్యూజిక్ షోలు నిర్వహించారు. ఆట పాటలతో హుషారెత్తించారు.

మద్యం ప్రియులకు పోలీసుల బ్రేక్

ఏది ఏమైనప్పటికీ... తెలంగాణ పోలీసులు ఈసారి కొత్త ఏడాది వేడుకలపై గట్టి నిఘా పెట్టారు. కొత్త ఏడాదిలో ఎలాంటి ఇ బ్బందులు, ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకున్నారు. మద్యం తాగి వాహ నాలు నడిపేవారిపై కొరఢా ఝులిపించారు. నగరంతో పాటు మండలాల్లో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. అర్ధరాత్రి వరకు మద్యం దుకాణాలు, బార్లు తెరిచినా.. అక్కడకు వెళ్లేందుకు కూడా ఇబ్బందులు పడ్డారు. దీంతో కొత్త ఏడాది వేడుకలు సాఫీగా సాగాయి.

ప్రముఖుల శుభాకాంక్షలు

జిల్లా ప్రజలకు ప్రముఖులు శుభాకాంక్షలు చెప్పారు. ఈ ఏడాది అన్ని రంగాల వారికి అ న్ని విధాలుగా అభివృద్ధిలో ఉండాలని, జిల్లా అభివృద్ధి చెందాలంటూ ఆకాంక్షించారు. మంత్రి లక్ష్మారెడ్డి, ఎంపీ జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌గౌడ్, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, రాంమోహన్‌రెడ్డి, రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రోనాల్డ్ రోస్, ఎస్పీ అనురాధా, జేసీ శివకుమార్ నాయుడు, డీఆర్వో వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈవో కొమురయ్య, ఆర్డీవో లక్ష్మీనారాయణ, టీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు శివ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఇంతియాజ్ ఇసాక్, మున్సిపల్ చైర్‌పర్సన్ రాధా అమర్, నారాయణపేట మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయతో పాటు నేతలు, జిల్లా అధికారులు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



న్యూఇయర్ కేక్‌ల కోసం..



బొకేలు సిద్ధం చేసిన దృశ్యం

కలం-గళం

కొత్త సంవత్సరానికి స్వాగతం..

వచ్చిందోయ్ వచ్చింది.. నూతన సంవత్సరం
అదే దేదీప్య మానమైన కాంతివత్సరం
కొత్త పెళ్లికూతురిలా..
ముస్తాబై రాజహంసలా..
ఎగురుతూ మన ముంగిట వాలింది
గతాన్ని మరపింపచేస్తూ..
కొంగొత్త ఆశలను చిగురంపచేయడానికి
మన కలలను పండించడానికి
విచ్చేసిన నూతన సంవత్సరానికి
స్వాగతం అఖండ స్వాగతం
కాలానికి గమ్యం లేదు..
గమ్యమైనది కాలం కాదు
వెర్రి వేషాలతో.. వెకిలి చేష్టలతో,
విందులతో పొందులతో
వికృతపు నాట్యాలతో చిందులేయడం
కాదోయ్ నూతన సంవత్సరమంటే..!
షాంపైన్ స్నానాలతో, మద్యం మత్తులో చిత్తై
కట్టుబాట్లని, కాలాన్ని కాలదన్నడం కాదోయ్
నూతన సంవత్సరమంటే !
వినయంతో విద్యను సాధించినప్పుడు
సుగుణంతో రూపాన్ని ధరించినప్పుడు
ఆర్జించిన ధనం సద్వినియోగం అయినపుడు
శౌర్యమనే ఆయుధంతో
అవినీతిని తుడిచినపుడు
ఆకలిని తీర్చే సమాజం అవతరించినపుడు
పరోపకారంతో జీవితాలను నిలబెట్టాలనే
లక్ష్యాలను సాధించి చూపించనపుడు
పొందే ఆనంద సమయమేనోయ్
నూతన సంవత్సరమంటే
మంచి పనులకు శ్రీకారం,
సత్ఫలితాలకు సాకారం
విశాల దృక్పథంతో సామాజిక సేవలతో
మన జీవితాలను సార్థకం చేసుకొని
భవిష్య వేదికనే ఈ నూతన సంవత్సరం
ఈ కొత్త సంవత్సరం, జగమంతా సంబరం,
కలిసి ఉందాం, మనమందరం
అదే 2018 సంవత్సరపు ప్రపంచపు పండుగ
మనం వెలగాలి నూరేళ్లు నిండుగ



**- వీణా రవికుమార్,
తెలుగు ఉపన్యాసకులు,
సాన్వి జూనియర్ కళాశాల,
సెల్ : 9160354300**

Hurrah! We won the match

For Feedback...
vijetha.nt@gmail.com



విజేత

JUNIOR INTER ENGLISH

GRAMMAR

SILENT CONSONANTS

1) Kneel	2) Sight	3) Saw
4) Walk	5) Calm	6) Alms
7) Fight	8) Malign	9) Eight
10) Neighbour	11) High	12) Knees
13) Show	14) Hour	15) Frown
16) Answer	17) Dawn	18) Eighty
19) Soften	20) Night	21) Balm
22) Often	23) Foreign	24) Arms
25) Neighbour	26) Tomb	27) Dawn
28) Knife	29) Hour	
30) Column		
31) Wrote	32) Match	33) Hour
34) Poignant	35) Reign	36) Tomb
37) Laughter	38) Morning	39) Eight
40) Grow	41) Morning	
42) Growth	43) Down	
44) Neighbour	45) Warm	46) Saw
47) Custard	48) High	49) Chalk
50) Ought	51) Surprise	
52) Overwhelm	53) Tomorrow	
54) Yesterday	55) Sown	

PARTS OF SPEECH

1. She is the second Indian to achieve such a ranking, after Prakash Padukone in 1980, and the first Indian woman to do so
2. Though a bright student, Saina was unable to complete Intermediate as the grueling schedule left her with little time to attend classes.
3. Ah! It is raining heavily
4. It did not occur to the dear old lady that it' liberty entitled the passenger to walk down the middle of the road, it also entitled cabdriver to drive on the pavement ....
5. I don't want emissions to stay in the air ....
6. The two simplest and commonest words in any language are "yes" and "no".
7. Liberty is not a personal affair only, but' a social contract,
8. Children are a source of joy to the parents
9. Music draws the attention of everyone.
10. What do you mean?
11. Oh, don't be a fool.
12. Now take a look at me
13. Two other people saw you and started to talk
14. I left home, fairly early in life, as I wanted to pursue my studies in a different, larger town.
15. Ah. What a kingly jest was it to open they palm to a beggar to beg!
16. If I were to speak to my wife at home as carefully as I am speaking to you, she should think that I was going mad.
17. The teacher wrote something slowly on the board today.
18. Many people prefer to be takers rather than givers because they are selfish and greedy.
19. A multi facetedpersonality, Tagore was a writer, musician, painter and educationist.
20. It sounds simple but conveys a valuable message.
21. A little girl of just 12 tells us about a little old man's little game?
22. Yesterday afternoon, my mother took me up to London to see the dentist.
23. 'You've never forgotten what? 'my mother asked sternly.
24. At the tender age of eight, when most children of her age were still fast asleep, a little girl in Hyderabad would get up at 4 am.
25. In 2015 Saina was ranked No.1 in the world by the world Badminton Federation after she clinched the India open BWF super series.
26. A Child prodigy, Sarojini Naidu started writing poetry, early.
27. Sarojini Naidu was the first woman president of the Indian National congress.
28. Many people think that they would be happy if they had a lot of wealth.
29. The story traces the downfall of a man who is overcome by greed.
30. People quite often fight for the rights
31. On the Rule of the Road
32. We must prevent nature from saying farewell.
33. Let's firstly take part in the global debate.
34. "The medal is a short story that fills the reader with a sense of fear and suspense.
35. Almost four years have passed since the incident took place.
36. The rain in Spain Stays mainly in the plain
37. Viraj and mahaima loved each other
38. Whose is this book?
39. It is a costly dress
40. Simla is a cool place
41. There are many shops in our area
42. Parimala walked very fast to the office today
43. Jayakrishna calmliy entered the room
44. Come here now
45. Both srihan and srihith are fond of playing golf
46. He drinks neither tea nor coffee
47. I hurt myself
48. This is not my mobile
49. She is sick but active
50. Hurrah! We won the match

G Vivekananda
Narayana Group of Educational Institutions
Hyderabad



Mention the number of syllables in any four of the following words

1. family	2. Reign
3. One	
4. Alas	5. Natural
6. Greeting	7. Clearly
8. Arrive	9. Knit
10. Snow	11. Sharp
12. Perpetrate	13. Avidly
14. Relentless	15. Important
16. Pleasure	17. Freeze
18. Mould	19. Disconcerted
20. tournament	21. Friend
22. Eighteen	23. Synonym
24. Absolute	25. Agitate
26. Quick	27. Insolently
28. Knight	29. Tiger
30. Fuming	31. Measly
32. Googly	33. Moral
34. Ridiculous	35. Delightfully
36. mother	37. Friendly
38. Dictation	
39. Corporation	
40. Together	41. Moral
42. Praying	43. Arrive
44. Prepare	45. Widow
46. Forgo	47. Scrutiny
48. Stumping	49. Eye ball
50. Spurious	51. Staunch
52. Liberty	53. Friendliest

key

Silent consonants

1. Knee- k	2. Sight- gh
3. Saw- w	4. Walk- l
5. Calm- l	6. Alms- l
7. Fight- gh	8. Malign- g
9. Eight- gh	10. Neighbor- gh, r
11. High- gh	12. Knees- k
13. Show- w	14. Hour- h
15. Frown- w	16. Answer- w
17. Dawn- w	18. Eighty- gh
19. Soften- t	20. Hight- gh
21. Balm- l	22. Often- t
23. Foreigh- g	24. Arms- r
25. Neighbor- gh, r	26. Tomb- b
27. Dawn- w	28. Knife- k
29. Hour- h	30. Column- n
31.Wrote- w, e	32. Match- t
33. Hour- h	34. Poignant- n
35. Reign- g	36. Tomb- b
37. Laughter- gh, r	38. Morning- r
40. Eight- gh	41. Grow- w
42. Growth- w	43. Down- w
44. Neighbour- gh, r	45. Warm- r
46. Saw- w	47. Custard- r
48. High- gh	49. Chalk- l
50. Ought- gh	51. Surpise- r, e
52. Overwhelm- h	53. Tomorrow- w
54. Yesterday- y, r	55. Sown- w

PARTS OF SPEECH

1. She-Pronoun, Second - Adjective, in-preposition, and-Conjuction
2. Though - conjuction, Saina-Noun, left-verb, little-Adjective
3. Ah-Interjection, heavily-Adverb
4. Occur-verb, liberty-noun, down-preposition, middle-Adjective, on-preposition
5. want-verb, in-preposition
6. commonest-Adjective, language-noun
7. Affair-noun, But-conjuction
8. Are-verb
9. Draws-verb, everyone-pronoun
10. You-pronoun
11. Fool-Adjective
12. Now-Adverb
13. Two-Adjective and-conjuction
14. Home-noun, in-preposition, wanted-verb, larger-Adjective
15. Ah-interjection, kingly.......-Adverb, was-verb
16. were-verb, at-preposition, as-conjuction, you-pronoun, mad-Adject
17. wrote-adjective, slowly-adverb, today-Adverb
18. Many-pronoun, prefer-verb, rather-Adverb, because-conjuction selfish-Adjective
19. Faceted-Adjective, personality-noun, musician-noun
20. Sounds-verb, Simple-Adjective, conveys-verb, valuable-Adjective
21. Just-Adjective, about-preposition, little-Adjective
22. yesterday-Adverb, my-adjective, See-verb
23. Never-adverb, what-pronoun, my-adjective, sternly-adverb
24. Tender-Adjective, most-adverb, still-adverb, asleep-adjective
25. Ranked-verb, world-noun, clinched-verb
26. prodigy-noun, poetry-noun, early-adverb
27. first-Adjective, woman-noun
28. many-adverb, think that-verb, if-conjuction, wealth-noun
29. downfall-noun, who-pronoun, overcome-verb
30. quite often-adverb, the-adjective
31. on-preposition, rule-noun
32. must-verb, nature-noun, farewell-noun
33. firstly take-adverb, global-noun
34. short-adjective, fills-verb, with-preposition, fear-verb
35. Almost-Adjective, passed-verb, incident-noun
36. rain-noun, spain stays mainly-adverb, plain-noun
37. Each other-adverb
38. whose-pronoun
39. costly-adverb
40. cool-adjective
41. many-adverb
42. very fast-adverb today-noun
43. calmiy-Adverb
44. here now - adverb
45. both-pronoun, and-conjuction
46. neither-conjuction, nor-conjuction
47. myself-pronoun
48. This-pronoun
49. but-conjuction
50. Hurrah!-Interjection

Syllables

1. family-3	2. reign-3
3. One-1	4. Alas-2
5. Natural-3	6. Greeting-2
7. Clearly-2	8. Arrive-2
9. Knit-1	10. Snow-1
11. Sharp-1	12. Perpetrate-4
13. Avidly-3	14. Relentless-3
15. Important-3	16. Pleasure-2
17. Freeze-1	18. Mould-1
19. Disconcerted-4	
20. tournament-3	
21. Friend-1	22. Eighteen-2
23. Synonym-3	24. Absolute-3
25. Agitate-3	26. Quick-1
27. Insolently-4	28. Knight-1
29. Tiger-2	30. Fuming-2
31. Measly-2	32. Googly-2
33. Moral	
34. Ridiculous-4	
35. Delightfully-4	36. mother-2
37. Friendly-2	38. Dictation-3
39. Corporation-4	40. Together-3
41. Moral-2	42. Praying-2
43. Arrive-2	44. Prepare-2
45. Widow-2	46. Forgo-2
47. Scrutiny-3	48. Stumping-2
49. Eye ball-2	50. Spurious-3
51. Staunch-1	52. Liberty-3
53. Friendliest-3	

మహబూబ్‌నగర్

ntnews.com ntmbnr.com

ప్రగతి దిశగా.. పాలమూరు

- రూ.2వేల200 కోట్ల అభివృద్ధి పనులు చేశాం
- భవిష్యత్‌లో పాలమూరుకు వలసలు
- నిరుద్యోగులకు ఉద్యోగ కొలువుగా ఐటీ కారిడార్
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : హైదరాబాద్‌కి పాలమూరు దగ్గరగా ఉండడం వల్ల అభివృద్ధి జరగడం లేదని చెప్పిన మాటలు శుద్ధ తప్పులని పాలమూరును ప్రగతి దిశగా తీసుకుపోతున్నామని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ స్పష్టంచేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో క్యాలెండర్‌ను అవిష్కరించిన అనంతరం ఎమ్మెల్యే నియోజకవర్గం అభివృద్ధి గురించి విలేకరులతో మాట్లాడారు. పాలమూరు అభివృద్ధి కోసం ఇప్పటి వరకు రూ.2వేల200 కోట్లు ఖర్చు చేశామన్నారు. నియోజకవర్గంలో మెడికల్ కళాశాల మంజూరు కాకముందే మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం స్థలం ఏర్పాటు చేసుకున్నామని, స్థలం ఏర్పాటు చేసుకోవడంతోనే మెడికల్ కళాశాల మన జిల్లాకు వచ్చిందన్నారు. మయూరీ పార్కును 250 ఎకరాల స్థలంలో అభివృద్ధి చేశామన్నారు. చిన్నదర్‌పల్లి, బోయపల్లి, అప్పన్నపల్లి మీదుగా రింగురోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. దివిటిపల్లి నుంచి మరో రింగురోడ్డును ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామనారు. 200 ఎకరాల స్థలంలో డబుల్‌బెడ్రూం ఇండ్లు నిర్మించుకోవడం జరుగుతుందని, 54 ఎకరాలను స్మశాన వాటికలకు ఇచ్చామని, 500 ఎకరాల స్థలంలో ఐటీ కారిడార్‌ను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని స్పష్టంచేశారు.

చేసి చూపిస్తాం..

పాలమూరును అభివృద్ధి దిశగా ముందుకు తీసుకుపోయేందుకు శాయశక్తులుగా కృషి చేస్తామని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ చెప్పారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని అభివృద్ధే ఏకైక లక్ష్యంగా సాగుతున్నామన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అధికారులను..ప్రజాప్రతినిధులను మరింత కృషి చేయాలని పదేపదే చెప్పడం జరిగిందన్నారు. త్వరలో అవిర్భవించబోతున్న ఐడీ కారిడార్‌తో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు దక్కుతాయని...ఎక్కడ ఎలాంటి సమస్యలు లేకుండా ప్రతి అడుగు అభివృద్ధి వైపు వేస్తున్నామని స్పష్టంచేశారు. హైద్రాబాద్‌లో పూర్తిస్థాయిలో స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్న వారు సైతం పాలమూరు అభివృద్ధి చూసి తిరిగి పాలమూరులో ఇంటి నిర్మాణం చేపట్టుకునేలా పాలమూరు అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. దివిటిపల్లి నుంచి విశాలమైన రోడ్డు మార్గాన్ని ఏర్పాటు చేస్తామని, ప్రస్తుతం నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు తోపాటు మరో బైపాస్ రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. రాత్రి, పగలు శ్రమించి మన సమస్యలను పరిష్కారించుకుంటూ ముందుకు సాగుతూ బంగారు తెలంగాణలో భాగంగా బంగారు పాలమూరును భవిష్యత్ తరాలకు అందిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిలా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాధ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్వర్, సింగిల్ విండో చైర్మన్ కొరమోని వెంకటయ్య, కౌన్సిలర్ కృష్ణమోహన్, అమర్ ఉన్నారు.

మనిషికి నైతిక విలువలు అవసరం



మాసపత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : మనిషి నైతిక విలువలకు చాలా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని టీఆర్‌ఎస్ నాయకులు బెక్కెం జనార్ధన్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో 'బుద్ధభూమి' అనే మాసపత్రిక కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. బుద్ధుడు మొట్ట మొదటి సోషలిస్టు అని పేర్కొన్నారు. సక్రమమైన మార్గంలో ముందుకు సాగినప్పుడు ఉన్నత స్థాయికి చేరుకునేందుకు అవకాశం ఉంటుందని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవి వల్లభపురం జనార్ధన్, అయ్యన్న, ఆదిలక్ష్మయ్య, వెంకటేష్, డాక్టర్ పరిమల్, బీరప్ప, మంత్రి నర్సింహయ్య, సమతా కల్చరల్ సొసైటీ అధ్యక్షుడు విజయ్‌కాంత్, కార్యదర్శి కాశిదాస్, కోశాధికారి పాషా, శ్రీకృష్ణ పాల్గొన్నారు.

మొక్కలను పెంచడం అందరి బాధ్యత



ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేస్తున్న ఐసీడీఎస్ పీడీ శంకరా చారి

మహబూబ్‌నగర్ వైద్యవిభాగం: పర్యావరణ సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని బాధ్యతగా కాపాడాలని జిల్లా ఐసీడీఎస్ పీడీ శంకరా చారి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బీఈడీ కళాశాలలోని మైదానంలో ఐసీడీఎస్ పీడీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. మార్నింగ్ వాక్ వచ్చిన ప్రజలతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత హరితహారం కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టారు. చెట్లను పెంచడం వల్ల మానవాళి మనుగడ, పర్యావరణ కాలుష్యాన్ని నివారించవచ్చున్నారు. గతంలో నాటిన మొక్కలకు ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పుట్టపాగ రఘుపతి, టైటాస్ పాల్, కోయిల కోండ టీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాసరెడ్డి, నరహరి, జర్నలిస్ట్ వెంకటేష్, హెల్త్ డిపార్టుమెంట్ లింగమయ్య, ప్రమోద్, బుచ్చన్న పాల్గొన్నారు.

7న రాష్ట్రస్థాయి పాటల పోటీలు

మహబూబ్‌నగర్ సాంస్కృతిక విభాగం: అమ్మ కళాక్షేత్రం 12వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఈ నెల 7న రాష్ట్ర స్థాయి పాటల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆ కళాక్షేత్రం జిల్లా అధ్యక్షుడు వేముల బాలచందర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని టౌన్‌హాలులో ఉదయం 10 గంటల నుంచి రాష్ట్రంలోని విద్యార్థులు, దివ్యాంగులకు ఈ పోటీలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను ప్రదానం చేస్తామని ఆయన పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 7337251306, 9948657990, 944164054 సంప్రదించాలని సూచించారు.

అనంతప్పపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: నవాబ్‌పేట ఎంఈవో అనంతప్పపై సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేయాలని బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు, జీహెచ్‌ఎం అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మురళీకృష్ణ, జగదీశ్వర్ వేర్వేరు ప్రకటనలో కోరారు. అనంతప్పపై అకారణంగా సస్పెన్షన్‌ను విధించారని, అధికారులు నిజానిజాలు గుర్తించకుండా చర్యలు తీసుకోవడం ఎంతమాత్రం సమజసం కాదని వారు అభిప్రాయ పడ్డారు. ఈ విషయంపై అధికారులు నిజానిజాలు తెలుసుకొని అనంతప్పపై సస్పెన్షన్ ఎత్తివేయాలని వారు కోరారు.

రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ క్లాక్‌టవర్: జాంగ్ర కులస్తులు అన్నివిధాలుగా వెనుకబడి ఉన్నారని, వారు రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పాలమూరు పట్టణంలో ఏనుగొండలో జాంగ్ర విద్యార్థుల కోసం ఒక ఎకరా భూమిని హాస్టల్ నిర్మాణం కోసం మంజూరు చేశానని, అలాగే కురిహిణి శెట్టి కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం రూ.10 లక్షలు మంజూరయ్యాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆదివారం ఉదయం కొత్త గంజ్‌లో ఉన్న దేవాలయంలో జాంగ్ర, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జాంగ్ర కులాలకు చెందిన విద్యార్థులు, కుల బాంధవుల కోసం తాను ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం పట్టణ, జిల్లా, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాధ, వైస్ చైర్మన్ రాములు, కౌన్సిలర్ కృష్ణమోహన్, జాంగ్ర సంఘం యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బొగిడి అనూప్ కుమార్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు చికినె మహేందర్, బందిగె గోపి, యువత అధ్యక్ష, కార్యదర్శులు సండె పవన్, మల్లప్ప, మహిళా విభాగం అధ్యక్షురాలు పద్మవేణి, జిల్లాలో ఉన్న జాంగ్ర కులస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌కు ఘన సన్మానం

పట్టణంలోని బోయపల్లిగేట్ వానగుట్ట సమీపంలో ఉన్న కమ్యూనిటీ హాల్‌కు జిల్లాలో ఉన్న వీరశైవ లింగాయత్, లింగాయత్, లింగాయత్ బలిజ సంఘం కమ్యూనిటీ హాల్ కోసం ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ తన నిధుల నుంచి రూ.10 లక్షలు మంజూరు చేయడం పట్ల ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏదుల చంద్రశేఖర్, రవీందర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌కు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడిగిన వెంటనే నిధులు కేటాయించినందుకు వారు ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అయుత ధర్మదీక్ష పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్, నమస్తే తెలంగాణ : జిల్లా కేంద్రంలోని రోడ్ల భవనాల శాఖ అతిథి గృహంలో ఆయుత ధర్మ దీక్ష పోస్టర్లను ఆదివారం ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాతపెన్షన్ విధానం అమలు చేసేందుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు లేకుండా అభివృద్ధి దిశగా మన తెలంగాణ ముందుకు సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు ఉద్యోగులు తీసుకోవాలని సూచించారు. టీఎస్‌సీపీఎస్ ఈయూ జిల్లా అధ్యక్షుడు సనాతన బాలస్వామి మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీన గజ్వేల్‌లో ఆయుతదీక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కామర్తి రాజశేఖర్, జ్ఞానేశ్వర్‌రెడ్డి, వెంకటయ్య, టీఎన్‌జీఓఎస్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారావు, దీలిప్‌కుమార్, వెంకట్‌రెడ్డి, నారాయణగౌడ్, దూకుడు శ్రీను, ఖదీర్, తదితరులు ఉన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



విజేత ఉదయ మెమోరియల్ జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న చైర్‌పర్సన్ రాధ

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్: క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాస్ఫూర్తిని చాటాలని మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్‌పర్సన్ రాధ అన్నారు. ఆదివారం బాలుర కళాశాల మైదానంలో జరుగుతున్న డేవిడ్‌రాజ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి రాధ, వార్డు కౌన్సిలర్ కృష్ణమెహన్ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధారుడ్యం పెంపొందుతుందన్నారు. ప్రతి ఏడాది టోర్నీ నిర్వహించడం పట్ల నిర్వహకులను ప్రత్యేకంగా అభినందించారు. టోర్నీలో 18 పరుగుల తేడాతో ఉదయ మెమోరియల్ జట్టు కారుకొండ జడ్పీహెచ్‌ఎస్‌పై గెలిచి విజేతగా నిలిచింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఉదయ మెమోరియల్ జట్టు 12 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 103 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన కారుకొండ జట్టు 12 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 85 పరుగులు చేసి ఓటమిపాలైంది. విజేతగా ఉదయమెమోరియల్, రన్నర్‌గా కారుకొండ జట్లు నిలిచాయి, ఈ కార్యక్రమంలో ప్రభాకర్, నిర్వహకులు క్రిష్టఫర్, మోజెస్, పాల్, అజయ్ పాల్గొన్నారు.



నర్వలో రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి

రైతులకు సౌకర్యాలను
సమకూర్చాలి

- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్‌రెడ్డి
- నర్వలో కంది కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

నర్వ : కష్టపడి పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు మార్కెట్‌కు తీసుకొచ్చే రైతులకు అన్ని సౌకర్యాలను సమకూర్చాలని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి సూచించారు. నర్వ మండల కేంద్రంలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో జరుగుతున్న క్రయ విక్రయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు కావాల్సిన అన్ని సదుపాయాలను సమకూర్చాలని సీఈవో ఉదయ్‌కి సూచించారు. ఇప్పటి వరకు విండో ద్వారా కొనుగోలు చేసిన కంది వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. దాదాపు 8 వేల క్వింటాళ్ల కందిని కొనుగోలు చేసినట్లు సీఈవో తెలిపాడు. ఇందులో 5 వేల క్వింటాళ్లను ఇక్కడి నుంచి తరలించినట్లు తెలిపారు. మరో 3 వేల క్వింటాళ్లు ఇక్కడే ఉన్నట్లు చెప్పాడు. రైతులకు నిర్ణీత గడువులోపు డబ్బులను వారి బ్యాంకు ఖాతాల్లో జామ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మక్తల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహులుగౌడ్, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శేఖర్ యాదవ్, నాయకులు లక్ష్మణ్‌గౌడ్, విండో సిబ్బంది, రైతులు ఉన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్

విమర్శలు..
చేయడం మానుకోండి

- ఏడాదిన్నరలో నారాయణపేట మున్సిపల్ పరిధిలో అభివృద్ధి చేసి చూపిస్తాం..
- మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్

నారాయణపేట, నమస్తే తెలంగాణ : అభివృద్ధి విషయంలో మాటకు కట్టుబడి ఉన్నామని వచ్చే ఏడాదిన్నరలో పేట మున్సిపల్ పరిధిలో అభివృద్ధి చేసి చూపిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ గందె అనసూయ చంద్రకాంత్ అన్నారు. ఆదివారం పట్టణంలోని చైర్‌పర్సన్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. బీజేపీ కౌన్సిలర్లు అధికార పార్టీపై విమర్శలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. సత్యసాయి పథకం పేరును మిషన్ భగీరథగా మార్చుతామని బీజేపీ నాయకులు ప్రచారం చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి కళ్లు తెరుచుకోవాలన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు కాకర్ల నారాయణమ్మ, అక్కమహాదేవి, తరున్నాబేగం, లక్ష్మి, అమీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి



మహబూబ్‌నగర్ విద్యావిభాగం : జీహెచ్‌ఎం అసోసియేషన్ ఉమ్మడి పాలమూరు జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను ఉప ముఖ్యమంత్రి మహమూద్‌అలీ ఆదివారం ఆవిష్కరించారు. హైదరాబాదులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జీహెచ్‌ఎం అసోసియేషన్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ ఆధ్వర్యంలో పలువురు ప్రధానోపాధ్యాయులు హైదరాబాద్‌కు చేరుకొని ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా జీహెచ్‌ఎం అసోసియేషన్ నేతలు మురళీకృష్ణ, జగదీశ్వర్, గిరిధర్, అనంతప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు.. సాగునీరు

ఖిల్లాఘణపురం: ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రథ మ లక్ష్యమని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నా రు. ఆదివారం మండలంలోని మామిడి మాడ గ్రామంలోని జరుగు తున్న ఘ ణపురం బ్రాంచ్ కెనాల్ కాలువ పనుల ను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన అక్కడి కాలువలను పరిశీలిస్తూ పనులు వేగవంతంగా చేయాలని అధికారులకు కాంట్రాక్టర్లకు సూచించా రు. అక్కడ జరుగుతు న్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకొ ని, మ్యాప్‌ను పరిశీలించారు. జీరో పా యింట్ దగ్గరకు వెళ్లి పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీమాంధ్ర పాలనలో కరువు ఒక వైపు కరాళనృత్యం చేస్తుండగా, మరోవైపు పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయకుండా గత పాలకవర్గం నిర్లక్ష్యం వహించదన్నారు. దీంతో పసిడి పంటలు పండే భూములు బీళ్లుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర పాలకుల బానిసత్వం నుంచి విముక్తి కోసం 14ఏళ్లపాటు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రిజర్వాయర్లు నిర్మించి బీళ్లుగా ఉన్న లక్షలాది ఎకరాలను సస్యశ్యామలంగా మార్చాలని భావించారన్నారు. ఆశించిన ఫలితం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడంతో, టీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి రావడంతో, ప్రాజెక్టుల నిర్మాణంకోసం భగీరథ ప్రయ త్నం చేశామన్నారు. 25వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూ.109 కోట్లను మంజూరు చేయించి, మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువ నుంచి 16కిలోమీటర్ల దూరంలో ఉన్న లట్టుపల్లి శివారు దగ్గర రెగ్యులేటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. అక్కడి నుంచి ఎంజీకేఎల్ఐ నీటిని ఖిల్లా ఘణపురం మండలంలోని మామిడిమాడ నేరెడు చెరువులను తరలించి వాటిని రిజర్వాయర్లుగా మార్చి, దీని ద్వారా 25వేల ఎకరాలకు సాగునీరందించేందుకు గణపురం బ్రాంచ్ కెనాల్ నుంచి ఖిల్లాఘణపురం, పెద్దమందడి, అడ్డాకుల, భూత్‌పూర్ మం డలాలకు ఎంజీకేఎల్ఐ నీటిని తరలించేలా పనులను చేపట్టమన్నారు. మరో కొద్ది రోజులలో గణపసముద్రం సాగునీరును విడుదలచేస్తామన్నారు.


అధికారులతో పనుల వివరాలను అడిగితెలుసుకుంటున్న నిరంజన్‌రెడ్డి


కాలువ పనులను పరిశీలిస్తున్న నిరంజన్‌రెడ్డి

రైతుకు బాసటగా..

గత సీమాంధ్రుల పాలనలో సాగునీటి వసతికి నోచుకొని రైతులకు ప్రస్తు త తెలంగాణ ప్రభుత్వం బాసటగా నిలుస్తూ ప్రతి ఎకరా సస్యశ్యామలమయ్యేలా పనులను చేపడుతోందన్నారు. కరవు, కాటకాలతో వలసలకు నిలయంగా మారిన ఖిల్లాఘణపురం మం డలానికి సాగునీటిని కళకళలాడుతుందన్నారు. మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువ నుంచి ఖిల్లాఘణపురం గణపసముద్రం చెరువుకు సాగునీటిని తరలించేందుకు రూ.109కోట్లతో నిర్మించతలపెట్టిన ప నులలో ఇప్పటికి 24కిలోమిటర్ల కాలువ పనులు వేగవంతం గా పూర్తి చేసి, ఇప్పటికి కాలువ పనులు చివరి దశలలో ఉన్నాయన్నారు. ఆయా గ్రామాలలో ఇప్పటికే కృష్ణా నీటి తో సాగునీరు అందిందని మిగిలిపోయిన గ్రా మాలకు కూడా సాగునీరు అందించేందుకు మూడు ఎత్తైన ప్రదేశాలను ఎంపిక చేసి సర్వే పనులు కొనసాగుతున్నాయని, సర్వే పనులు పూర్తయిన వెంటనే ప్రభు త్వం నుంచి అనుమతులు తీసుకుని అ క్కడ ప్రత్యేకంగా ఒక లిఫ్ట్ ఏర్పాటు చేసి సాగునీరు అందిస్తామన్నారు. సీఎం కేసీఆర్ రైతులకు పెట్టుబడి కోసం ప్రతి ఎకరాకు రూ.8వేలను వచ్చే ఏడాది నుంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు అధైర్యపడకుండా తమ గ్రామాలలో ఉండి పంటలు సాగుచేసు కోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి రైతు రాత్రిపూట వ్యవసాయ పా లాలకు వెళ్లకుండా పగటిపూటనే నాణ్యమైన విద్యుత్‌ను అందజేయడం జరుగుతుందని తెలిపారు. వలస వెళ్లినవా రు కూడా తమ గ్రామాలకు వచ్చి వ్యవసాయం చేసుకునే రోజులు దగ్గరలో ఉ న్నాయని ఇందుకు శాశ్వత పరిష్కారం కోసం సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెడుతున్నాడని గుర్తుచేశారు.

- మూడు అదనపు లిఫ్టల ద్వారా మిగిలిపోయిన గ్రామాలకు సాగునీరు
- వచ్చే వానాకాలం నాటికి 25వేల ఎకరాలకు సాగునీరు
- పెట్టుబడి కోసం ప్రతి ఎకరాకు రెండు పంటలకు కలిపి రూ.8వేలను రైతుల ఖాతాలో జమ
- వలస వెళ్లినవారు కూడా తిరిగి వచ్చి వ్యవసాయం చేసుకునే రోజులు దగ్గరలో ఉ న్నాయి.
- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి

ఖిల్లాలో 0.6టీఎంసీల నీటి నిల్వ రిజర్వాయర్

నేరేడు చెరువు రిజర్వాయర్‌తోపా టు మరో రిజర్వాయర్‌ను ఖిల్లాఘణపురం తండా ఎర్రగట్టు నుంచి షాపూర్ మధ్యలో 0.6టీఎంసీల సామర్థ్యంతో నిర్మించనున్నట్లు తెలిపారు. అధికారులు ఎర్రగట్టు సమీపంలో సర్వే పూర్తిచేశారని, ఇక్కడ రిజర్వాయర్ ఏర్పాటుచేస్తే మండలంలోని మిగిలిపోయిన అన్ని గ్రామాలలోని ఆయకట్టు భూ ము లు సాగులోకి వస్తాయన్నారు.



సందడే.. సందడి

భారీగా కేక్‌లను కొనుగోలు చేసిన యువత

వాడవాడలా.. న్యూ ఇయర్ వేడుకలు

యువత కేరింతలతో వేడకలకు జోష్

జిల్లా కేంద్రంలో న్యూ ఇయర్ వేడుకలు అంబరాన్నంటాయి. మధ్యరాత్రి 12 గంటలు కాగానే కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ కేక్‌లను కట్ చేసి యువత డ్యాన్స్‌లతో హోరెత్తించారు. అర్ధరాత్రి వరకు బేకరీలు, కేక్ దుకాణాలు కిక్కిరిశాయి. రాత్రి నుంచే ఇండ్ల ముందు రంగు రంగుల ముగ్గులను వేశారు. జిల్లా వ్యాప్తంగా కొత్త ఏడాది వేడుకలు ఘనంగా సాగాయి. కొన్నిచోట్ల గ్రూపులుగా... కుటుంబాలుగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. మ్యూజిక్ షోలు నిర్వహించారు. ఆటపాటలతో హుషారెత్తించారు. అయితే మద్యం ప్రియులకు పోలీసులు ఈసారి బ్రేక్ వేశారు.


జడ్చర్ల పట్టణం పద్మావతి కాలనీలో న్యూఇయర్ కేక్ కట్ చేస్తున్న యువకులు







జిల్లా కేంద్రంలో కేక్‌ల కొనుగోలు కోసం బేకరీల వద్ద కిక్కిరిసిన ప్రజలు

ఫొటోలు : బందిగె గోపి, ఫొటోగ్రాఫర్, మహబూబ్‌నగర్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

నూతన సంవత్సర శుభాకాంక్షలు

LAND FOR SALE
హైదరాబాద్ నుండి నాగ్‌పూర్ హైవేకు 40 నుండి 60 KMల దూరంలో 5, 10, 15, 20, 25, 60 ఎకరాలు. వ్యవసాయం, ఫామ్‌హౌజ్, ఇండస్ట్రియల్ వెంచర్స్‌కు అనుకూలమైన భూములు అమ్మకమునకు కలవు.
నూతన సంవత్సర శుభాకాంక్షలు
సంప్రదించండి: చెలుకుపల్లి అశోక్ రెడ్డి
Ph: 9652535757 9618012936

BHASHYAM DEVELOPERS PVT.LTD.
కొల్లూరు Open ప్లాట్స్ & VILLAS
• Ozone County L.P.No.34, HMDA Approved

• ఎంట్రిసిటీ, ప్లైవేస్, ఆల్ ఓ.ఆర్.ఆర్.
• 24x7 సెక్యూరిటీ, 4 కి.మీ. దూరంలో
MMTS రైల్వే స్టేషన్
9849588299

అంబర్‌పేట్, నారెగూడెం, బాచుపల్లి, మేడ్చల్, శామీర్‌పేట్, ఘట్‌కేసర్ ప్రాంతాలలో ప్లాట్లు, భూములు, ఇళ్ళు విల్లాలు కలవు.
WANTED DEVELOPMENT SITES

అపార్ట్‌మెంట్లు, ఇండ్లు కన్‌స్ట్రక్షన్ చేయబడును.
SLN REALTORS AND DEVELOPERS
Proprietor: CHANDU
Ph: 90147 46056,79816 16367

PLOT FOR SALE
"నేటి పెట్టుబడి రేపటి బంగారు భవిష్యత్తుకి నిధి"
గజం 3000 EMI కలదు
శ్రీశైలం హైవే ఆమనగల్ దగ్గర పిల్లాయిపల్లి హైవే ఫేసింగ్‌కు అనుకొని DTCP అప్రూవ్డ్ & యాదగిరిగుట్ట పాత లక్ష్మీనరసింహ గుడికి దగ్గరలో లేఅవుట్‌లో ప్లాట్స్ కలవు. ప్లాట్‌తో పాటు మలబార్ మొక్కలు ఉచితంగా ఇవ్వబడును.
Cont: 8885731233 9948033142

HAPPY NEW YEAR 2018
ప్రపంచస్థాయి దివ్యక్షేత్రముగా అభివృద్ధి చెందుతున్న యాదగిరిగుట్ట మరియు పర్యాటక కేంద్రముగా రూపుదిద్దుకుంటున్న భువనగిరి ఖిల్లా దగ్గర HMDA & DTCP & YTDA Approved ప్లాట్లు BANK LOAN సౌకర్యంతో కలవు.
Subhakara PROPERTIES INDIA PVT. LTD.
MEENESH GOUD డైరెక్టర్
9010708466

APPROVED LAYOUT
L.P.No.: 01/LO/PLG/HMDA/2017
@ ADIBATLA - 6999/- Per Sq.yard
2 KM From ORR
and
DTCP Approved Layout
L.P.No. 5/2008/H
Near Green Industrial Zone
Regional Ring Road
100 Ft. Facing Road.
VIJAYAWADA HIGHWAY
80% Loan Facility Available
9100245785 7702313557

★స్పాట్ జాయినింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. పార్ట్ టైం & ఫుల్ టైం అద్భుతమైన అవకాశం ఉపయోగించుకోండి. M/F Age: 20years + Ph: 8333862650/ 7013754623 NT: 192200

★అంజని వాటర్ ప్రూఫింగ్ బాత్ రూమ్స్, సైడ్‌వాల్స్, ట్యాంక్స్, వాటర్ రూఫ్స్, స్లాబ్స్, సంప్స్ ఎలాంటి బిల్డింగ్ లీకేజైనా కెమికల్స్‌తో 10 సం|| గ్యారంటీతో చేయబడును. Ph: 8074400114. NT: 192199

★1) కుణాయిలలో నీరు తక్కువగా వచ్చుట 2) ఓవర్ హెడ్ ట్యాంక్‌లో నీరు నిండుగా ఉన్నా కుణాయిలో నీరు తక్కువగా వచ్చుట AMIT's Pipe Cleaner వాడి చూడండి. అన్ని శానిటరీ మరియు హార్డ్‌వేర్ షాపులలో లభించును. ఇన్‌స్పెక్షన్ ఫ్రీ. Ph: 9440677972 NT: 195319

★యాదాద్రిలో 699 రూ||కే చ||గ|| (ఫిక్స్) 300/500 గ|| ప్యాంల్యాండ్స్ (ఫ్రీ రిజి|| + 10సం|| ఫ్రీ ప్లాంటేషన్) మోత్కూర్ రోడ్, WGL హైవే, క్లి|| టై||. Ph: 9000744158/ 9000202540 NT: 195319

★Home Q. in Best Property Site. Our Client Plots. Yadagirigutta & Shamshabad EMI 4500/- our Another Site Ads Q. in Buy/Sale anywhere, Happy new year. Ph: 7989849154 NT: 195319

★యాదగిరిగుట్ట సైదాపురం YTDA Layout "V.B.Gardens" తక్కువ ధరలో స్థలాలు R.P. ఎస్టేట్స్ Ph: 8179910567/ 9000181116 NT: 195319

★తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట దగ్గర్లో Hyd-Wgl హైవే ఫేసింగ్‌లో కమర్షియల్ & రెసిడెన్షియల్ అప్రూవ్డ్ ప్లాట్స్ కలవు. స్వా|| రి|| లిమిటెడ్ ప్లాట్స్. Cont: 7995593196, 9949388681 NT: 195319

★SGV గ్రూప్ ఆఫ్ కం||ల్లో పర్మినెంట్/టెంపరరీగా పనిచేయుటకు A|| సూ|| వై||, హెల్పర్స్, కం|| ఆపరేటర్స్, టెలికాలర్స్ (M/F) కావలెను. జీ|| 13-17K, రూం+మీల్స్ ఫ్రీ. Q: 7th- డిగ్రీ వ: 18-40 సం||. Ph: 7386391353 NT: 195319

★తాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా, మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా 15 రో|| మాన్పించవచ్చు. సైడ్‌ఎఫెక్ట్ ఉండవు etc కేంద్రీయ ఆయుర్వేద స్టోర్స్ & క్లినిక్. Ph: 9121331666. NT: 195319

★ఇబ్రహీంపట్నం "HMDA అప్రూవ్డ్ PLOTS" ORR రిజిస్ట్రార్ ఆఫీస్ దగ్గరలో "Dream City-2" అతి తక్కువ ధరకే "EMI"లో కలవు. 70%లోన్ సౌకర్యం. Ph: 8522011414/ 8328344329. NT: 194285

★జనగాం సిటీలో 1000 చ||గ||ల ప్లాటు 15 లక్షలకే అమ్మకం. చుట్టూ ఫెన్సింగ్‌వేసి ఇవ్వబడును మరియు మా సంస్థలో స్లీపింగ్ పార్టనర్‌గా పెట్టుబడులు పెట్టి అధికలాభం పొందవచ్చును. సంప్ర||. Ph: 9133391545/ 7729022999. NT: 194285

★Wanted Marketing Executives for General Insurance Broking Company in Telangana All Districts. Send your Resume to Voloinsurance@gmail.com or Cont: 9391612333/9440280660. NT: 195155

★న్యూ సిటీ మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు న్యూ సిటీ షాద్‌నగర్ యందు ప్లాట్లు కొనండి. గ|| 2000/- లకు మాత్రమే, పర్ఫెక్ట్ వాస్తు అన్ని సౌకర్యములతో లేఅవుట్లు కలవు. Ph: 9963028612 NT: 195121

★నూతన సంవత్సర శుభాకాంక్షలతో... Dr.BRV రాజేంద్రన్ బొప్పాన్, సీనియర్ ఫిజియోథెరపిస్ట్, JEG ఫిజియో హోం సర్వీస్, DSNR, Hyd. Since 2001. Ph: 9848569337 NT: 195121

★మీ ఇంట్లోనే డిజిటల్ క్లాస్ రూమ్, CBSE, ICSE, STATE సిలబస్ LKG to 10th క్లాస్ & ఇంటర్మీడియట్, కేవలం రూ. 1000/- మాత్రమే హోం ట్యూషన్. DSNR, Hyd. Ph: 9848569337 NT: 195121

★మీన్స్ ఛారిటబుల్ ఓల్డేజ్ హోమ్స్, నూతన సంవత్సర శుభాకాంక్షలు. Ph: 9346029991 NT: 189824

★బంగారం విడిపించబడును. బ్యాంకుల్లో, మార్వాడి షాపుల్లో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి కొనబడును. Ph: 9618741767 NT: 189824

★స్టార్ హోటల్స్‌లో క్యాటరింగ్ బాయ్స్ P/F 250-500, కంపెనీల్లో హెల్పర్స్, సె||గార్డ్స్ M/F కావలెను. Ph: 8639619035/ 7659892230 NT: 189824

★బ్యాంకులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును. Ph: 7675065399 NT: 189824

★మీ జిల్లాలో మాకు ఉన్న కంపెనీలలో పనిచేయుటకు సూ||వైజర్స్, హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్, టీం లీడర్స్, Q: 5th to 10th, ITI, ఇంటర్, S: 18K TO 24K, రూం+భో|| ఫ్రీ. అనుభవం అవసరంలేదు. Ph: 9502428163/ 7793973822 NT: 189824

★నాగోల్ మెట్రోస్టేషన్, బండ్లగూడ దగ్గరలో 4 లైన్స్ మెయిన్‌రోడ్, గేటెడ్ కమ్యూనిటీ, డీలక్స్, INDP హౌసెస్ 85% బ్యాంక్ లోన్. సంప్ర: Ph: 7672010980/ 9502364183 NT: 194981

JB'S SERENE CITY hmda
540 Acres@Ibrahimpatnam
Near Adibatla, on Sagar Highway
LP. NO. 000045/LO/PLG/HMDA/2017
Lp. No. 000071/LO/PLG/HMDA/2017
Beside gurunanak Institutions
Approved Open Plots
WITH BANK LOANS
9392748241

★నూతన సంవత్సర శుభాకాంక్షలు: PVR సెక్యూరిటీ సర్వీసెస్ స్త్రీ/పు.లు జీ: 10 to 20 వేలు, హౌ|| కీపింగ్ -11వేలు. 8గం||లు - 12వేలు, Qly 0 to డిగ్రీ. Ph: 9989537007 NT: 194981

★హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్ మెట్, బాటసింగారం, జనచైతన్య, శ్రీ మిత్ర, గ్రీన్‌సిటీలో ప్లాట్లు కొనబడును. (నో Brokers). Ph: 7989080956/ 9666912111 NT: 194981

మార్కెటింగ్ సిబ్బంది కావలెను
★Hyd కేంద్రంగా ప్రారంభమైన డైరెక్ట్ మార్కెటింగ్ కంపెనీ కొరకు (FMCG, Textiles, Home Appliances & లక్షకు పైగా ప్రొడక్ట్స్) Team Leaders కావలెను. House Wives, LIC, ఇన్సూరెన్స్ ఏజెంట్స్, రియల్ ఎస్టేట్ Agents, జీవితంలో ఒక్కసారే వచ్చే అవకాశం, స్వయంగా సంప్రదించండి. Ph : 9182642250. www.dipalisuperstores.com. NT-194063

★BB Nagar HMDA Open Plots, Opp: Side of NIMS Hospital, Bank Loans available, 1 Km from Rly Station, Cont: 9492909249/ 7893176622. NT-194065

★కలెంనగర్-హైదరాబాద్ రాజీవ్ రహదారిలో వేశేశ్వర్ కాలేజ్ దగ్గర్లో 605 గ|| స్థలం కేవలం 8 లక్షలు మాత్రమే. Ph: 9908315760/ 7702510312. NT-194064

★మధ్య తరగతి వారికి శుభవార్త: 36 నెలల సులభ వాయిదాల్లో ప్లాట్లు & ఇళ్ళు యాదాద్రి మున్సిపాలిటీకి, టెంపుల్, Govt. Projectsకి అతి దగ్గరలో ఉన్న మా టౌన్‌షిప్‌లో ప్లాటు కొనండి, ప్లాటుతో పాటు లక్షలు విలువ చేసే ఎర్ర చందనం చెట్లను ఫ్రీగా పొందండి, సంక్రాంతి ఆఫర్ ప్రతి బుకింగ్‌పై 2 గ్రా|| బంగారం ఫ్రీ & డ్రాలో Activa, Bike, 10గ్రా, బంగారం పొందండి, ప్రతిరోజు ఫ్రీ విజిట్ & అనుభవం కలిగిన మార్కెటింగ్ మిత్రులు కావలెను. Ph: 9848948919. NT-194063

YADADRI PLOTS
Surendrapuri -1KM
Yadadri Temple -2KM
Yadadri MMTS -1KM
WGL-H/W -0.5KM
Per Sq.Yd
Rs.3999/-
99499 73873

★జై దుర్గా భవాని మ్యారేజ్ బ్యూరో. గంగపుత్ర, బెస్త, గూండ్ల, అగ్నికుల, క్షత్రియ మరియు 1వ, 2వ మరియు లేట్ మ్యారేజ్ వారికి దేశ, విదేశీ MBBS డాక్టర్స్ సంబంధాలు 10 రోజులలో కుదుర్చబడును. Ph: 9441274685, 9963706985. NT-195084

★489/-కే గజం అతివేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీశైలం హైవేలో ఫార్మాసిటీ & రీజనల్ రింగ్ రోడ్డుకి దగ్గరలో 100 ఎ||, అన్ని డె||తో ఫామ్ ప్లాట్స్ కలవు. Ph: -7799864445, 8328435107. NT-195084

★SC మాల, మాదిగ వివాహ సంబంధాలకై 4x6 సైజ్ ఫోటో & వివరాలను 7981782162 నెంబర్‌కు వాట్సాప్ చేయండి. వివరాలకు సంప్ర|| NT-195084

★త్రాగేవారికి తెలియకుండా మందు మాన్పించబడును. నత్తి, డిప్రెషన్, సెక్స్, ప్రేమ సమస్యలకు అద్భుత పరిష్కారం, చైల్డ్ సైకాలజీ కూడా. Ph: 9246377553. NT-195084

★మీ ప్లాట్లపై రెంటు హైదరాబాద్ దగ్గరలో చౌటుప్పల్ చిట్యాల, భువనగిరి దగ్గరలో ప్లాటు కొని 10 సం|| రెంటు పొందండి. బుల్స్ ఫామింగ్ Pvt.Ltd. Ph: 9000919675. NT-195445

★ప్లాటు ఫ్రీ KCR Jana Chit Fund Pvt. Ltd. కంపెనీలో రూ. 25000 చిట్టి నుండి 10 లక్షల చిట్టి వేసి 121 చ.గ. నుండి ఎకరా వరకు ఫ్రీగా పొందండి. రిజి|| డెవలప్‌మెంట్ చార్జెస్ అదనం, ఏజెంట్లు కావలెను. Ph: 9000919675. NT-195445

★ఆదిబట్ల ORR, Nr. కలెక్టరేట్ Fully Developed HMDA Plot @ 4999/- & శ్రీశైలం హైవే ఫేసింగ్ ఆమనగల్, DTCP Plots@2999/-, Ph: 9849597939. NT-195445

★ప్రపంచంలో అతిపెద్ద ముచ్చర్ల ఫార్మా సిటీ శ్రీశైలం హైవే కడ్తల్ దగ్గర ఇల్లు కట్టుకోవడానికి 150 గ|| 4,80,000/-కే DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో ప్లాట్లు కలవు. లోన్ : Ph: 8340806578. NT-195445

★సెక్స్ సమస్యా? వివిధ రకమైన మందులు వాడి ఫలితం లేక నిరాశ పడుతున్నారా! అయితే మా ఆయుర్వేద మందులు వాడి చక్కని ఫలితాన్ని పొందగలరు. డయాబెటిక్ పేషెంట్స్‌కు ప్రత్యేక చికిత్స కలదు. Ph: 8977589988. NT-195445

★స్వయం ఉపాధి శిక్షణ : మన ఊరు, మన వస్తువులు, అన్ని రకాల చేతి పనులు నేర్పబడును. మీ ఇంటి వద్దకే పని ఇవ్వబడును. సంప్ర-Hyd-8074094100. NT-195153

★ఏజెంట్స్ కావలెను: తీర్థ యాత్రలకు వెళ్లడానికి ప్రయాణికులను సమకూర్చే ఏజెంట్లు/బ్రోకర్స్ కావలెను. సంప్ర- 7702108471/ 9440734701. NT-195153

★పేపర్ ప్లేట్ మెషిన్స్ కొత్తవి అమ్మకమునకు కలవు. నెలకు 15 వేల నుండి 20 వేలు సంపాదించుకోవచ్చు. సంప్ర-9299457279/ 9849222839. NT-195153

★Chartered Valuer : Jitender Associates wishes Happy New Year & Pongal to Our Customers, Friends & Well Wishers. We are panel Valuers-For Banks & H.F.L's. Cont: 9849297759. NT-195153

★శ్రీశైలం హైవే ముచ్చర్ల ఫార్మా సిటీకి దగ్గర్లో గేటెడ్ కమ్యూనిటీలో 70% Bank Loanతో Plots కలవు. న్యూ ఇయర్ Offer 10% Discount కలదు. Ph: 9948446922. NT-186362

★అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. వ్యాపారం, విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్లి, భార్యా భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. Cell : 9959148144. NT-186362

★శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కోయ పూజారి అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. కుటుంబం, లక్ష్మీ నిలకడ, భార్య భర్త మధ్య అనుమానాలు, ప్రేమ, పెళ్లి, సంతానం, విద్య, ఉద్యోగం, ఆరోగ్యం, అన్ని సమస్యలకు క్షుద్ర పూజలు చేయబడును. సెల్: 9949243621. NT-186362

★అన్ని విషయాలు ఫోన్‌లో స్వయంగా చెప్పబడును. లక్ష్మీ నెంబర్ వ్యాపారం, విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్లి, భార్య భర్తల గొడవలు, కుటుంబం లక్ష్మీ నిలకడ, ఆరోగ్యం, రాజకీయం, అన్ని సమస్యలకు పూజ చేసి యంత్రాలు ఇవ్వబడును. Cell : 9959896622. NT-186362

★శివ మ్యారేజ్ బ్యూరో అన్నికులాల వారికి పెళ్ళి సంబంధం కుదుర్చబడును. సెల్ నెం. Ph: 7799440079. NT: 186362

★1) కుణాయిలలో నీరు తక్కువగా వచ్చుట, 2) ఓవర్ హెడ్ ట్యాంక్‌లో నీరు నిండుగా ఉన్నా, కుణాయిలో నీరు తక్కువగా వచ్చుట AMIT's PIPE CLEANER వాడి చూడండి. అన్ని శానిటరీ మరియు హార్డ్‌వేర్ షాపులలో లభించును, ఇన్‌స్పెక్షన్ ఫ్రీ. Ph: 9440677972. NT-186362

★శ్రీ లక్ష్మీ బోర్ వెల్స్ $6^{1/2}$-2000 fts, 5''- 900 fts, $4^{1/2}$-600fts, న్యూ లేటెస్ట్ హైప్రెషరింగ్ డ్రిల్లింగ్, రిబోర్ ఫ్లషింగ్. ఫోన్: 7997830006/7997830007. NT-186362

★మేడ్చల్ హైవే ఫేసింగ్ HMDA అప్రూవ్డ్ గేటెడ్ కమ్యూనిటీలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో Open Plots కలవు. సం|| 9959875653/ 8885444432. NT-186362

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

తండ్రి మరణంతో..

అనాథలుగా చిన్నారులు



బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల

అనాథలుగా మిగిలిన చిన్నారులు, తల్లి

మూసాపేట: మీరు చూస్తున్న ఈ చిన్నారులను విధి వెంటాడుతుంది. మూడేళ్ల క్రితం తల్లి మృతి చెందింది. అప్పటి నుంచి తండ్రి జింకలి రాములు అన్ని తానై పిల్లలను పోషిస్తున్నాడు. కానీ ఆ పసి పిల్లలపై పరమాత్ముడు పగబట్టాడు. రోడ్డు ప్రమాద రూపంలో తండ్రిని కూడా పిల్లల నుంచి దూరం చేయడంతో పిల్లలు అనాథలుగా మిగిలారు. అందరి కుటుంబాల్లో కొత్త సంవత్సరం సంతోషాన్ని నింపితే ఆ చిన్నారుల జీవితంలో చీకట్లు కమ్మేసింది. వివరాల్లోకి వెళ్తే.. మూసాపేట గ్రామానికి చెందిన జింకలి ఈశ్వరమ్మ, జింకలి రాములు భార్య భర్తలు. వారికి గణేష్, గౌతమ్ ఇద్దరు కూమారులు ఉన్నారు. భార్య ఈశ్వరమ్మ గత రెండేళ్ల క్రితం అనుకోని సంఘటనలో మృతి చెందింది. అప్పటి నుంచి పిల్లలను రాములు పోషిస్తున్నాడు. అయితే రాములు కూలీ పని కోసం వెళ్లి తిరిగి వస్తుండగా శనివారం రాత్రి మూసాపేట వద్ద ఆటోను లారీ ఢీ కొట్టిన ఘటనలో జింకలి రాములు (42) గాయపడి జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం విధితమే. రాములు మృతి చెందడంతో ఇద్దరు పిల్లలతో పాటు, అతనిపై ఆధారపడి జీవిస్తున్న 72 ఏళ్ల తల్లి రాములమ్మ అనాథలుగా మిగిలారు. వారికి పిల్లలు, చేతకాని తల్లి మాత్రమే ఉండడంతో గ్రామ సర్పంచ్ భాస్కర్‌గౌడ్, ఎంపీటీసీ శెట్టి శేఖర్‌తో పాటు గ్రామస్తులు జిల్లా ఆసుపత్రి వద్దకు వెళ్లి శవ పరీక్షలు చేయించారు. అనతంరం మృతదేహాన్ని స్వగ్రామం మూసాపేటకు తీసుకొచ్చి బంధువులతో పాటు కలిసి అంత్యక్రియలు చేయించారు.

నివాళులు అర్పించిన ఎమ్మెల్యే

రాములు మృతదేహం ఇంటికి తీసుకొచ్చిన విషయం సర్పంచ్ భాస్కర్‌గౌడ్, పార్టీ గ్రామాధ్యక్షుడు గడ్డం మహేందర్‌లు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డికి సమాచారం ఇచ్చారు. దీంతో ఎమ్మెల్యే మూసాపేటకు వచ్చి మృతుడు రాములుకు పూల మాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం ప్రకటించారు. బాధిత కుటుంబ సభ్యులను పరమార్శించి రోడ్డు ప్రమాదం ఏవిధంగా జరిగిందని ఆరాతీశారు. ఈ సందర్భంగా స్థానికులు జాతీయ రహదారిపై అంతర్గత రహదారి లేకపోవడంతోనే ప్రమాదం జరుగుతుందని, వాటి రోడ్డు మధ్యలో ఉన్న బోర్డులు, బ్యాంకు ఎదుట ఉన్న చెట్ల కారణంతోనే హైదరాబాద్ నుంచి వచ్చే వాహనాలు కనిపించక పోవడంతోనే తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే ఆల దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం రాములు అంత్యక్రియల కోసం రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా అంతకు ముందు కాంగ్రెస్ పార్టీ దేవరకద్ర నియోజకవర్గ ఇంచార్జీ డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి, హైకోర్టు న్యాయవాధి జి మధుసుధన్‌రెడ్డిలు వేరు వేరుగా రాములు మృత దేహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించడంతో పాటు, పవన్‌కుమార్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డిలు చెరో రూ.5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చిన్నచింతకుంట: మండల పరిధిలోని లాల్ కోట గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరంలో పార్టీ నాయకులు కార్యకర్తల మధ్య ఎలాంటి విబేధాలు ఉన్న వీడీ, కొత్త సంవత్సరంలో అందరం కలిసికట్టుగా పార్టీకోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అరవింద్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బాలనర్సింహులు, వెంకటేశ్, గ్రామసర్పంచ్ శ్రీనివాసులు, బాలరాజు, తాజ్, అశ్విక్, మోదీన్, వడ్ల బాబాచారీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అనిరుధ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

రాజాపూర్: ప్రముఖ పారిశ్రామిక వేత్త జానంపల్లి అనిరుధ్‌రెడ్డి జన్మదిన వేడుకలను అభిమానుల మధ్య ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఆయన జన్మదినం పురస్కరించుకుని రంగారెడ్డిగూడలో లక్ష్మీనారాయణ స్వామి దేవాస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల పరిధిలోని సింగమ్మగూడతాండలో నూతన బోరుమోటర్‌ను ప్రారభించారు. అనిరుధ్ యువసేన నాయకులు, అభిమానుల మధ్యలో కేక్ కట్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఎవరికి కష్టం వచ్చిన అనిరుధ్ యువసేన ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్‌రెడ్డి, రవికుమార్‌గుప్త, ప్రేమ్, రమణ, రాములుగౌడ్, లక్ష్మీనారాయణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప పడి పూజ

మిడ్జిల్: మండల కేంద్రంలో గురుస్వామి సుధాబాల్‌రెడ్డి ఇంట్లో అంగరంగ వైభవంగా మహా పడిపూజ నిర్వహించారు. ఆదివారం అయ్యప్ప స్వాములు మహాపడి పూజ మేళ తాళాలతో దూపదీప నైవేద్యాలతో అంగరంగా వైభంగా జరుపుకున్నారు.

కాంగ్రెస్ పార్టీలో మొదలైన వర్గ పోరు..!

- **ఒకరు కట్టిన బ్యానర్లను మరో వర్గం చించివేత**
- **పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు**

మూసాపేట: దేవరకద్ర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు మొదలైంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టికెట్ ఆశించిన ఆశవాహుల హడావుడి రోజు రోజుకు పెరుగుతుంది. ఎవరికి వారు పార్టీలో ఉన్న వారితో పాటు ఏ పార్టీలో చేరని వారు కూడా కాంగ్రెస్ పార్టీ బీ ఫాం నాకే వస్తుందనే ధీమాతో నియోజకవర్గంలో సొంత క్యాడర్‌ను ఏర్పాటు చేసుకుంటున్నారు. నియోజకవర్గంలో ఒక వైపు మాజీ మంత్రి అనుచర వర్గం ఇన్నాళ్లుగా ఆధిపత్యం కొనసాగించారు. కానీ ఇప్పుడు మాజీ కేంద్ర మంత్రి వర్గం దేవరకద్రపై పట్టు సాధించడం కోసం ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నారు. అందులో భాగంగానే పీపీసీ సంయుక్త కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్ కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే చిన్నారెడ్డిల ఫొటోలతో నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ బ్యానర్లను దేవరకద్రతో పాటు, మూసాపేట, భూత్పూర్, అడ్డాకుల తదితర మండలాల్లో కట్టారు. అయితే ఆ బ్యానర్లలో తమ నాయకుడి ఫొటో లేదని అదే పార్టీకి చెందిన వారు వాటిని చించి తొలగించారు. ప్రదీప్‌కుమార్‌గౌడ్ వర్గం సభ్యులు మూసాపేట, భూత్పూర్, దేవరకద్ర, అడ్డాకులలో బ్యానర్లను తొలగించారని ఆయా పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు ఆ పార్టీకి చెందిన మరో వర్గం బ్యానర్ల తొలగింపు, పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదులు చేయడంతో వర్గ పోరు మొదలైందని, ఈ విషయం ఆదివారం నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో హట్ టాపింగ్ మారింది.

పోలీసు సిబ్బందికి సేవా పతకాలు

మహబూబ్‌నగర్ క్రైం: జిల్లాలో పనిచేస్తున్న ఐదుగురి పోలీసు సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం సేవా పథకాలను ప్రకటిస్తూ ఉన్నతాధికారులు ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్రంలోని పోలీసు శాఖను దేశంలోనే నం.1గా నిలిచిందని, శాంతి భద్రతల పరిరక్షణలో విశిష్ట సేవలు అందించినందుకు రాష్ట్రవ్యాప్తంగా పోలీసులకు సేవా పురస్కారాలను అందజేస్తున్నట్లు తెలిపారు. పోలీసు వ్యవస్థను సీఎం కేసీఆర్ ప్రభుత్వం బలోపేతం చేస్తుండడంతో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందని కొనియాడారు. పతకాలు పొందిన వారిలో బాలసుబ్రమణ్యం ఏఎస్సై బీసీఆర్‌బీ, జి.గోవర్దన్ హెడ్‌కానిస్టేబుల్ 924 మ హబూబ్‌నగర్, ఎ.ఆర్, ఎస్. రాజేశ్వర్‌రెడ్డి, పీసీ 1839 ట్రాఫిక్ పీఎస్ మహబూబ్‌నగర్, ఎస్.శంకర్‌రెడ్డి ఏఆర్‌పీసీ 174 ఎస్పీ కార్యాలయం మహబూబ్‌నగ □ర్, షబ్బీర్ అలీ పీసీ 503 ఏఆర్ మహబూబ్‌నగర్ ఉన్నారు. త్వరలో వీరికి సేవా పథకాలను పోలీసు ఉన్నతాధికారులు అందజేయనున్నారు. ఎంపికైన వీ రిని పోలీసు ఉ న్నతాధికారు లు, తోటి సి బ్బంది అభినందించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

దేవరకద్ర, నమస్తే తెలంగాణ: అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్ఐ అశోక్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెంకటయ్యపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ గ్రామా సమీపంలోని వాగు నుంచి ఇసుకను అనుమతి లేకుండా తరలిస్తుండగా ఆదివారం ఉదయం పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.




గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ


మేషం : ఈ రోజు ఉత్సాహంగా ఉంటారు. మంచి ఆహారం, మిత్రులతో కలిసి విహారయాత్రకు వెళ్తారు. ఆరోగ్యం బాగుంటుంది. అయితే గర్వానికి, అహంకారానికి తావివ్వకండి. అత్యుత్సాహానికి పోయి చేసే పనుల వల్ల ఇబ్బందిపడే అవకాశముంటుంది. వదంతులను, చెప్పుడు మాటలను పట్టించుకోకండి.



వృషభం : ఈ రోజు కొత్త పనులు ప్రారంభించడానికి, వాయిదా పడుతున్న పనులు పూర్తి చేయడానికి అనుకూలంగా ఉంటుంది. చేపట్టిన పనులు పూర్తి చేయగలుగుతారు. ఉద్యోగ విషయంలో పదోన్నతికి సంబంధించిన ప్రయత్నం ఒక కొలిక్కి వస్తుంది. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది.



మిథునం : ఈ రోజు ఆర్థిక వ్యవహారాల్లో, గృహ మరియు భూ సంబంధ లావాదేవీల్లో కొంత జాగ్రత్త అవసరం. తొందరపడి పెట్టే పెట్టుబడుల కారణంగా డబ్బు నష్టపోయే అవకాశముంటుంది. అలాగే మీ శత్రువుల విషయంలో కూడా కొంత జాగ్రత్త అవసరం. మిత్రులను లేదా బంధువులను కలుస్తారు.



కర్కాటకం : ఈ రోజు ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త అవసరం. చేతులు, చెవులు మరియు తలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలతో బాధపడే అవకాశముంటుంది. చేపట్టిన ప్రయాణాలు మధ్యలో ఆపవలసి రావడం, ఏదైనా అడ్డంకి ఎదురవడం కానీ జరగవచ్చు. ఇతరులతో వ్యవహరించేప్పుడు కొంత జాగ్రత్త అవసరం. అనవసర వివాదాలు ఏర్పడవచ్చు.



సింహం : ఈ రోజు మానసికంగా ఉల్లాసంగా ఉంటారు. ఆందోళనలు తగ్గుతాయి. మీ పిల్లలతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. మీ జీవితభాగస్వామి కోసం లేదా కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు. పెట్టుబడులకు సామాన్య దినం. చర్చలకు, కమ్యునికేషన్‌కు అనుకూల దినం.



కన్య : ఈ రోజు ఉల్లాసంగా గడుపుతారు. ఆరోగ్యం కుదుట పడుతుంది. గృహసంబంధ వ్యవహారాలలో బిజీగా గడుపుతారు. మీ తల్లిగారి తరపు బంధువులను కలుసుకోవడం జరుగుతుంది. మీ గృహానికి సంబంధించి కొనుగోలు వ్యవహారాలు లేదా ఇతర లావాదేవీలు ఒక కొలిక్కి వస్తాయి.



తుల : ఈ రోజు ఆరోగ్య విషయంలో కొంత జాగ్రత్త అవసరం. మానసికంగా కొంత ఆందోళనగా ఉంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. దూర ప్రయాణం, ఉద్యోగంలో మార్పుకానీ ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనుకూల దినం కాదు.




వృశ్చికం : ఈ రోజు పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది. ఇంటికి సంబంధించిన విషయాలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. వాహన కొనుగోలు లేదా భూ సంబంధ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థికంగా కొంత సామాన్యంగా ఉంటుంది. మానసిక ఆందోళనకు, ఆవేశానికి గురికాకండి.




ధనుస్సు : ఈ రోజు అనుకూలంగా ఉంటుంది. ముఖ్యంగా మీ వృత్తిపరంగా మంచి గుర్తింపును పొందుతారు. ఉద్యోగంలో ప్రమోషన్ లేదా బదిలీ కోసంఎదురుచూస్తున్నవారికి ఈ రోజు ముఖ్యసమాచారం అందుతుంది. మిత్రులను లేదా బంధువులను కలుస్తారు. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు.



మకరం : ఈ రోజు మానసికంగా కొంత అశాంతిగా ఉంటారు. పని చేయడానికి బద్ధకిస్తారు. అలాగే ముఖ్యమైన పనులు వాయిదా వేసే అవకాశముంటుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవసరం. అలాగే బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముంటుంది. పెట్టుబడులకు అనుకూల దినం కాదు.



కుంభం : ఆర్థికంగా ఈ రోజు అనుకూలిస్తుంది. మొండి బకాయిలువసూలవుతాయి. ఆర్థికాభివృద్ధిలో మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి చెసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు.



మీనం : ఈ రోజు కొంత బద్ధకంగా ఉంటుంది. ఏ పని అయినా వాయిదా వేయడం చేస్తారు. మీ సహోద్యోగుల కారణంగా కొంత అసూయకు, ఆవేశానికి లోనవుతారు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది. ఖర్చుల విషయంలో ఆచి, తూచి అడుగేయండి. గొప్పలకు వెళ్లి డబ్బులు ఎక్కువగా ఖర్చు చేసుకోకండి. అలాగే ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.



సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి



ఖిల్లాపై ఫిరంగులను పరిశీలిస్తున్న క్లబ్ బృందం

ఖిల్లా కట్టడాలు అద్భుతం

- చారిత్రక కట్టడాలను కాపాడుకోవాలి
- పర్యాటకంగా అభివృద్ధి చేయాలి
- ఖిల్లాను సందర్శించిన ట్రెక్కింగ్ క్లబ్ సభ్యులు

కోయిలకొండ : జిల్లా కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోయిలకొండ ఖిల్లా చారిత్రక కట్టడాలు అద్భుతమని మహబూబ్‌నగర్ ట్రెక్కింగ్ క్లబ్ సభ్యులు వెల్లడించారు. దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే 187వ జయంతిని పురస్కరించుకొని పట్టణ ట్రెక్కింగ్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ మధుసూదన్, అధ్యక్షుడుడాక్టర్ ప్రేమ్‌రాజ్, చైర్మన్ బెక్కం జనార్దన్, ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, ప్రచార కార్యదర్శి బెక్కరి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఖిల్లా కోటను సందర్శించారు. ఈ సందర్భంగా కాకతీయులు రాజుల పాలన కాలంలో ఖిల్లాలోని కట్టడాలు, తోపులు, రాజుల సమావేశవు గదులను పరిశీలించారు. కోట చుట్టూ నిర్మించిన ప్రహరీ అద్భుతమని కొనియాడారు. ఇక్కడి కోట అద్భుత కట్టడాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. ప్రతి నెల ఆఖరి ఆదివారం ట్రెక్కింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రాచీన కట్టడాలను సందర్శించడం జరుగుతుందన్నారు. బాలికల రక్షణ కోసం క్లబ్ కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

నూతన ఉత్సాహంతో..
అభివృద్ధిని సాధిద్దాం


మంత్రిని సన్మానిస్తున్న గిరిజన సంఘం నాయకులు

- పెద్దరేవల్లిలో తిరుమల స్వామికి ప్రత్యేక పూజలు
- చిన్నరేవల్లిలో శకరోత్సవం ప్రారంభించిన మంత్రి లక్ష్మారెడ్డి
- నియోజకవర్గ ప్రజలకు నూతనసంవత్సర శుభాకాంక్షలు..
- మంత్రికి రుణపడి ఉంటాం..: గిరిజనులు

రాజాపూర్ : నూతన సంవత్సరంలో నూతనోత్తేజంతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేద్దామని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం బాలానగర్ మండల పరిధిలోని పెద్దరేవల్లి గ్రామంలో శ్రీతిరుమలనాథ స్వామి కల్యాణ మహోత్సవం, జాతరకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. కొండపై ఉన్న కోనేరును పరిశీలించారు. భక్తుల సౌకర్యం కోసం ని ర్మిస్తున్న వాటర్‌ట్యాంక్ నిర్మాణాని పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కొండ పైకి సీసీ రోడు మార్గం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం చిన్నరేవల్లి గ్రామంలో పార్వతీ పరమేశ్వరుల బ్రహ్మోత్సవాలలో శ్రీమల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే శకరోత్సవాలను ప్రారంభించి జడ్చర్ల నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గడిచిన 2017లో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు, విద్యా, వైద్య రంగాలలో ఎన్నో సంస్కరణలు చేసి ప్రజల అభివృద్ధికి సంక్షేమ పథకాలను అందించామన్నారు. నూతన సంవత్సరంలో రెట్టింపు ఉత్సాహంతో రాష్ట్రాన్ని, నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుంచుదామన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిషలు శ్రమిస్తున్నారని అన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం..

గత సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన కేసీఆర్ కిట్ సూపర్ హిట్ అయ్యిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవలు పెరిగాయన్నారు. కేసీఆర్ కిట్‌లో పేద ప్రజల పిల్లలకు మంచి విలువైన వస్తువుల అందించి వారి ఆరోగ్యానికి రక్షణ కల్పించిందని గుర్తు చేశారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జడ్చర్లలో 100 పడకల దవాఖాన, బాలానగర్‌లో 30 పడకల దవాఖాన నిర్మిస్తామని పేర్కొన్నారు.

గిరిజన తండాల్లో అభివృద్ధి

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి చొరవతో గతంలో ఎన్నాడూ లేని అభివృద్ధి తండాల్లో జరిగిందని జిల్లా గిరిజన సంఘం నాయకుడు లక్ష్మన్‌నాయక్ అన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చాకే గిరిజనులకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, గిరిజనులు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ప్రతి తండాకు బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, తాగు నీటి సమస్యలకు బోర్ల ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. మంత్రి లక్ష్మారెడ్డికి గిరిజనులు ఎప్పటికీ రుణపడి ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా మంత్రిని రాజాపూర్, బాలానగర్ మండలాల గిరిజన నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భాగ్యమ్మ, టీఆర్‌ఎస్ రాష్ట్ర సమితి సహాయ కార్యదర్శి వాల్యానాయక్, వైస్‌ఎంపీపీ లింగ్యానాయక్, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, గిరిజన నాయకుడు లక్ష్మన్‌నాయక్, మార్కెట్ డైరెక్టర్ వెంకట్‌నాయక్, టీఆర్‌ఎస్ నాయకులు సాదు వెంకట్‌రెడ్డి, వెంకటాచారి, శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, వెంకట్రాములు గౌడ్, ఆనంద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ఆలయం పక్కనున్న గుట్టను పరిశీలిస్తున్న మంత్రి